PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 218 | విజయవాడ, శనివారం 11 మార్చి 2023 | 8 + 8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Saturday 11 March 2023 | Rs

పిళ్లై వాంగ్మూలం ఉపసంహరణ

- దీని ఆధారంగానే కవితకు నోటీసులు
- నేడు ఇరువురిని ఒకేసారి విచారించనున్న ఇడి

● లోపలి పేజీలో.. ●

'నిమిషం ఆలస్యమైనా టెన్త్ పరీక్షలకు అనుమతించం'

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు 45 నిమిషాల ముందే చేరుకోవాలని, ఉదయం 9.30 గంటల తరువాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ స్పష్టం చేశారు. ఏప్రిల్ 3 నుంచి 18 వరకు టెన్త్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు, ఎంఇఒలకు, ఇన్విజిలేటర్లకు సూచనలతో శుక్రవారం విడివిడిగా ఉత్తర్వులు విడుదల చేశారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. అభ్యర్థులు 8.45కే హాల్‌టిక్కెట్లతో పరీక్ష కేంద్రాలకు చేరుకుని, కేటాయించిన సీట్లలో కూర్చోవాలని సూచించారు. హాల్‌టిక్కెట్లు పొందిన తరువాత పేరు, పుట్టినరోజు, ఫొటో వంటి వాటిలో పొరపాట్లుంటే ప్రధానోపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలనూ తీసుకెళ్లకూడదని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలను ఎంఇఒలు ముందుగానే తనిఖీ చేయాలన్నారు, ప్రశ్నాపత్రాలను సీరియల్ నెంబర్లతో ముద్రిస్తామని, ఈ ప్రకారమే విద్యార్థులకు అందిస్తామని పేర్కొన్నారు.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

పెట్టుబడిదారులకు రుణాలివ్వండి

- బ్యాంకర్ల సమావేశంలో సిఎం
- కౌలుదారుల రుణ లక్ష్యంలో ఇచ్చింది 28 శాతమే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు రుణాలివ్వాలని, దీనికి అధికారులిచ్చే సమాచారాన్ని ప్రాతిపదికగా తీసుకోవాలని బ్యాంకర్లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సూచించారు. క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ 222వ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో సిఎం మాట్లాడుతూ విశాఖలో ఈనెల 3, 4 తేదీల్లో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023 కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని చెప్పారు. అక్కడ కుదిరిన ఎంఒయులు ఆచరణలోకి రావాలంటే రుణాల లభ్యత అనేది అత్యంత కీలకమైన అంశమని చెప్పారు. అనుబంధయూనిట్లకు అవసరమైన మద్దతును కూడా బ్యాంకింగ్ రంగం అందించాలని చెప్పారు. అదే సమయంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో కౌలురైతులకు నామమాత్రంగానే రుణాలు అందడం గమనార్హం. కౌలుదారులకు 4 వేల కోట్ల రూపాయల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించుకుంటేచ 9 నెలల కాలానికి 1126 కోట్లరూపాయలు మాత్రమే ఇచ్చారు. సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించిన ముఖ్యమంత్రి కౌలురైతులకు బ్యాంకర్లు బాసటగా నిలవాలని సూచించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి 9నెలల్లోనే వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను మించి సాధించామని తెలిపారు. అయితే, విద్య, గృహనిర్మాణ రంగాలకు సంబంధించి నిర్దేశించుకున్న లక్ష్యాలస్థాయి కన్నా ఇచ్చిన రుణాలు తక్కువని చెప్పారు. విద్యారంగానికి కేవలం 42.91శాతం, గృహనిర్మాణ రంగానికి 33.58శాతం మాత్రమే రుణాలు ఇచ్చారని చెప్పారు. సామాజిక, ఆర్థిక ప్రగతిలో ఈ రెండు రంగాలు అత్యంత కీలకమైనవని ఈ విషయమై బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా 30.75లక్షల ఇళ్ల నిర్మాణం జరగబోతోందని, ఒక్కో ఇంటి మార్కెట్ విలువ రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు ఉండబోతోందని, ఈనేపథ్యంలో గృహ నిర్మాణ రంగంలో బ్యాంకులుమరింత ఊతమివ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో సాగు చేసే ప్రతి ఎకరా భూమిని ఇ- క్రాపింగ్ చేస్తున్నాయని, సాగు చేసే రైతు పేరు, వేసే విస్తీర్ణం, సాగు చేసిన పంట వివరాలన్నీ కూడా డిజిటలైజేషన్ చేస్తున్నామని సిఎం తెలిపారు. డిజిటల్ లైబ్రరీలు నిర్మాణంపైనా నాబార్డు, బ్యాంకులు సానుకూలంగా స్పందించాలని సిఎం కోరారు. ఎంఎస్‌ఎంఇలలను ప్రోత్సహించేందుకు మరిన్ని చర్యలు తీసుకోవాలన్నారు. 21-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం 11.43శాతం జిఎస్‌డిపి వృద్ధి రేటు సాధించిందని సిఎం వెల్లడించారు.

చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ తిరిగి ఎన్నిక

- వరుసగా ఇది మూడోసారి
- పలు దేశాధినేతల అభినందన

బీజింగ్: చైనా పీపుల్స్ రిపబ్లిక్ అధ్యక్షుడిగా సీ జిన్‌పింగ్ ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికయ్యారు. 69 ఏళ్ల ఈ చైనా కమ్యూనిస్టు పార్టీ నేత మిలిటరీ కమిషన్ చైర్మన్‌గా కూడా వ్యవహరించనున్నారు. అధ్యక్షుడిగా ఆయన ఎన్నిక కావడం వరుసగా ఇది మూడవసారి. ఈ సందర్భంగా జిన్‌పింగ్‌ను పలు దేశాల నేతలు అభినందించారు. బీజింగ్‌లోని గ్రేట్‌హాల్ ఆఫ్ పీపుల్స్‌లో జరుగుతున్న పద్నాల్గవ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (జాతీయ పార్లమెంటు) సమావేశం శుక్రవారం ఈ ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసింది. చైనా కొత్త ఉపాధ్యక్షుడిగా సిపిసి మాజీ పొలిట్‌బ్యూరో సభ్యులు 68 ఏళ్ల హాన్ జెంగ్‌ను ఎన్‌పిసి ఎన్నుకుంది. ఇంతకుముందు ఈ బాధ్యతలను వాంగ్‌కి షాన్ నిర్వహించారు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, మిలిటరీ కమిషన్ చైర్మన్ ఎన్నికతోబాటు పీపుల్స్ కాంగ్రెస్ కొత్త చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్, వివిధ స్టాండింగ్ కమిటీల ఎన్నిక కూడా జరిగింది. గత అక్టోబరులో జరిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ(సిపిసి) మహాసభలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా జిన్‌పింగ్ తిరిగి ఎన్నికైన సంగతి తెలిసిందే.కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం జిన్‌పింగ్ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్‌లో ప్రతిజ్ఞ చేస్తూ, రాజ్యాంగానికి బద్ధుడనై ఉంటానని చెప్పారు. జిన్‌పింగ్ నాయకత్వంలో చైనా అనేక గడ్డు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంది.కోవిడ్ మహమ్మారిని అరికట్టేందుకు గట్టి చర్యలు చేపట్టి, ప్రపంచానికే ఆదర్శంగా నిలిచింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీతో సహా పలు సంపన్న దేశాలు ఆర్థిక మాంద్యంలో చిక్కుకుని సతమతమవుతుండడంతో దాని ప్రభావం చైనా మీద కూడా కొంత పడినప్పటికీ, వాటిని

మిగతా 7లో

తక్షణమే మహిళా బిల్లు

కవిత దీక్షను ప్రారంభిస్తూ సీతారాం ఏచూరి డిమాండ్

10 పార్టీలు, 29 రాష్ట్రాల మహిళా సంఘాల సంఘీభావం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే లోక్‌సభలో ప్రవేశపెట్టి, ఆమోదించాలని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి డిమాండ్ చేశారు. బిఆర్‌ఎస్ నేత, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కుమార్తె, ఎంఎల్‌సి కె. కవిత మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం జంతర్‌మంతర్ వద్ద శుక్రవారం చేపట్టిన ఒక్కరోజు దీక్షను ఆయన ప్రారంభించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే ఆమోదం పొందే వరకు తాము వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. ఎన్నో అడ్డంకుల తరువాత మహిళా రిజర్వేషన్ బిల్లు తాను ఎంపిగా ఉన్న సమయంలోనే రాజ్యసభలో ఆమోదం పొందిందని, కానీ లోక్‌సభ ఆమోదముద్ర మాత్రం పడలేదన్నారు. సోమవారం నుంచి జరిగే రెండో విడత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, ఆమోదించాలని పట్టుబడతామని చెప్పారు. 'మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లు పెండింగ్‌లో ఉంది. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో మహిళలకు సరియైన ప్రాతినిధ్యం లభించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకోసం మహిళా బిల్లు అవసరం' అని పేర్కొన్నారు. గతంలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోడీ కూడా మద్దతు తెలిపారని గుర్తు చేశారు. 2014, 2019 ఎన్నికల్లో ప్రధాని ఈ బిల్లు తెస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆయన ప్రధానమంత్రి అయి తొమ్మిదేళ్లు పూర్తయినా ఇప్పటివరకు లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టలేదని విమర్శించారు. ప్రస్తుతం లోక్‌సభలో 14 శాతం, రాజ్యసభలో 11 శాతం మాత్రమే మహిళలు సభ్యులుగా ఉన్నారని చెప్పారు. రిజర్వేషన్ బిల్లు ఆవశ్యకతను ఈ సంఖ్యలే తెలియచేస్తున్నాయన్నారు.

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం చేస్తున్న ధర్నాలో మాట్లాడుతున్న సీతారాం ఏచూరి, చిత్రంలో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత

ఇది ఆరంభం మాత్రమే : కవిత

మహిళా రిజర్వేషన్ల కోసం చేపట్టిన దీక్ష ఆరంభం మాత్రమేనని, రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెడితే, బిల్లు ఆమోదం పొందేలా అందరిని ఏకం చేస్తామన్నారు. మహిళలకు రాజకీయాల్లో భాగస్వామ్యం కావాలంటే 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో పూర్తిస్థాయి మెజార్టీలో ఉన్న బిజెపి సర్కార్ మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టంగా తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరాహార దీక్షకు వచ్చిన మహిళల సంతకాలను సేకరించామని, సంతకాలతో కూడిన లేఖను ప్రధానమంత్రికి, రాష్ట్రపతికి పంపిస్తామని తెలిపారు. ఉదయం 10:30 లకు జాతీయ గీతంతో ప్రారంభమైన ఈ దీక్ష, సాయంత్రం 4 గంటలకు ముగిసింది. సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, బిఆర్‌ఎస్ ఎంపి కె. కేశవరావు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ 'ధరణిలో సగం, ఆకాశంలో సగం, అవకాశంలో సగం' అనేదే తమ నినాదమని అన్నారు. ఈ నినాదంతో మహిళా రిజర్వేషన్లు సాధించే వరకు ముందుకెళ్తామన్నారు.. నిరాహార దీక్షకు దేశంలోని పది రాజకీయ పార్టీలు, 29 రాష్ట్రాలకు చెందిన మహిళా హక్కుల పోరాట సంఘాలు, ఎన్జీఓలు, జెఎన్ యు, జామియా విద్యార్థులు, మహిళా ప్రతినిధులు మద్దతు తెలిపారు.

జిఓ 1 రద్దు కోరుతూ.. 20న చలో అసెంబ్లీ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణితో ప్రజలకు ప్రశ్నించే అవకాశం ఇవ్వకుండా, రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా విడుదల చేసిన జిఓ నెంబరు 1ను రద్దు చేయాలని జిఓ నెంబరు 1 రద్దు పోరాట ఐక్య వేదిక డిమాండ్ చేసింది. జిఓ రద్దు కోసం ఈ నెల 20న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు పేర్కొంది. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పోరాట ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్లు సుంకర రాజేంద్రప్రసాద్, ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ 1 అప్రజాస్వామిక చర్య అని అన్నారు.

టీచర్లు ధర్నా చేస్తే కేసులు పెడుతున్నారని, ప్రతిపక్షాల సభలకు అడుగడుగునా అంతరాయం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ నియంతృత్వ జిఓ రద్దు కోసం రాష్ట్రంలోని ప్రజాస్వామ్యవాదులు,రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ముందుకు రావాలని కోరారు. ఈ నెల 15, 16 తేదీల్లో ప్రతి జిల్లాలో జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ నెల 20న జరిగే చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని కోరారు.

విపక్షాలపై కేంద్రం కక్షసాధింపు

- ఫెడరలిజం స్ఫూర్తికి తూట్లు : రాఘవులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సిబిఐ, ఇడి, ఇతర నిఘా సంస్థలతో కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల నాయకులపై కక్షసాధింపు చర్యలకు దిగుతోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. విజయవాడలోని బాలోత్సవ భవన్లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫెడరలిజం స్ఫూర్తికి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడుస్తోందన్నారు. న్యాయవ్యవస్థను కూడా గుప్పిట్లో పెట్టుకోవాలని చూస్తున్నారని చెప్పారు. ప్రతిపక్షపార్టీలపై కేంద్రం దర్యాప్తు సంస్థలతో చేస్తున్న బెదిరింపులను ప్రజా స్వామ్యవాదులంతా ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల్లోనే నేరస్తులు ఉన్నట్లు బిజెపి వ్యవహరిస్తోందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనూ పెద్దఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. వాటిపైనా విచారణ జరిపించాలన్నారు. ఇటువంటి అప్రజాస్వామిక విధానాలపై, ప్రజాస్వామ్యానికి కలుగుతున్న విఘాతంపై ప్రతిపక్షపార్టీలు ప్రధాని మోడీకి లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయినా కేంద్ర ప్రభుత్వ వైఖరిలో ఎటువంటి మార్పులేదని ఏదోఒక రూపంలో ఒత్తిడి చేసి లొంగదీసుకునే పని

చేస్తున్నారన్నారు. భారతదేశంలో ఫెడరల్ వ్యవస్థ కీలకమని, దాన్ని క్రమంగా దెబ్బతీస్తూ ఆర్‌ఎస్‌ఎస్ భావజాలమైన ఏకీకృత వ్యవస్థను తీసుకురావాలనే ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. గవర్నర్ల ద్వారా రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన బిల్లులను కూడా గవర్నర్లు ఆమోదించకుండా తొక్కిపెడుతున్నారని, తమిళనాడులో ఆన్‌లైన్ గేమింగ్ వ్యవస్థను రద్దు చేయాలని అక్కడి ప్రభుత్వం బిల్లు పాస్‌చేస్తే దానిని కూడా ఆమోదించకపోవడం ఈ తరహా వ్యవహారాలకు పరాకాష్ట అని చెప్పారు. ప్రతిపక్ష ప్రభుత్వాలకు పరిపాలన విషయంలో తీవ్ర అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. ఇటీవల ఉపరాష్ట్రపతి ధన్కర్ కూడా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల్లో తన కార్యాలయ అధికారులను పెట్టాలని సిఫార్సు చేశారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై నిఘా లాంటిదేనని తెలిపారు. ఆయన తన పరిధికి మించి వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని పూర్తిగా మర్చిపోయిందని, దళితులు, గిరిజనులు, మైనార్టీలపై దాడులు తీవ్రం చేసిందని తెలిపారు. గోవులను రవాణా చేస్తున్నారని అపవాదుమోపి యువకులను సజీవదహనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఈ తరహా దాడులు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను అదానీ వ్యవహారం అతలాకుతలం చేసిందని తెలిపారు. దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేయాలని కోరుతున్నామన్నారు. మోడీ ప్రధాని హోదాలో ఉండి క్రోనీ క్యాపిటలిజానికి పాల్పడుతున్నారని, అదానీ వ్యవహారమే దీనికి ఉదాహరణ అని చెప్పారు. రాష్ట్రంలో కృష్ణపట్నం, గంగవరం పోర్టులను అదానీకి అప్పగించిన తీరును ఆయన ప్రస్తావించారు. అనంతపురం, రాయలసీమ జిల్లాల్లో భూములను సోలార్ విద్యుత్ ప్రాజెక్టుల పేరుతో కబ్జా చేస్తున్నారని, విశాఖలో కొండలనూ అప్పగించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

అవినీతి ఎవరు చేసినా సమర్థించోమని, కానీ కేంద్రం ప్రతిపక్షంలో ఉన్నవారిపైనే వేధింపులకు దిగడం బెదిరించడం, విమర్శించిన వారిని టార్గెట్ చేయడం వంటి చర్యలకు దిగుతుందని దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

టిడిపి, పిడిఎఫ్ మధ్య ఓట్ల బదిలీ

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించాలి
- టిడిపి అధినేత చంద్రబాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను చిత్తుగా ఓడించాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. టిడిపి, పిడిఎఫ్ అభ్యర్థుల మధ్య రెండో ప్రాధాన్య ఓటు పరస్పరం బదిలీ కావాలని తెలిపారు. సిబిఎన్ కనెక్ట్ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగులు, న్యాయవాదులు, టీచర్లు, వైద్యులతో వర్చువల్ విధానంలో చంద్రబాబు శుక్రవారం ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసుకున్న తరువాత రెండో ప్రాధాన్యత ఓటు పిడిఎఫ్ అభ్యర్థులకు వేయాలని తెలిపారు. పిడిఎఫ్‌కు ఓటు వేసిన వారు తమ రెండో ప్రాధాన్యత ఓటు టిడిపికి వేయాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకావొద్దని ఓటర్లను కోరారు. పట్టభద్రుల ఎన్నికల్లో 30 శాతం బోగస్ ఓట్లు చేర్చారని విమర్శించారు. తిరుపతిలో వైసిపి కార్యాలయ చిరునామాతో 36 ఓట్లు చేర్చారని, డిగ్రీ లేని వారిని ఓటర్లుగా చేర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ సారా కేసులో ఉన్న వ్యక్తిని వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టారని విమర్శించారు. బోగస్ ఓట్లను ఎదిరించకపోతే ఎలా? ఈ సమయంలో పట్టభద్రులు, టీచర్లు ఆలోచన చేయాలని కోరారు. దొంగ ఓట్లు వేసే వారి భరతం పట్టాలని చెప్పారు. ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పకపోతే అడ్డూఅదుపు ఉండదని తెలిపారు. వైసిపికి ఎవరూ ఓటు వేయొద్దన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులను, ఉపాధ్యాయులను ప్రభుత్వం ప్రలోభాలకు గురిచేస్తోందని విమర్శించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన డిఎలు, ఇతర నిధులు ఇవ్వకుండా అక్రమ సంపాదనతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. టీచర్లు చాలా చైతన్యంతో ఉండాలని, పొరపాటున వైసిపిని గెలిపిస్తే మరింత తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. ప్రైవేట్ టీచర్ల కోసం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. సుప్రీం కోర్టు డైరెక్షన్‌ను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రభుత్వం వస్తుందని అనుకుంటే తాను అప్పట్లో లా చేసేవాడినని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. మళ్లీ అధికారంలోకి వస్తే పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు.

13 వరకు అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దు



- సిబిఐకి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడు, కడప ఎంపి అవినాష్‌రెడ్డిని సోమవారం వరకు అరెస్టు చేయవద్దని తెలంగాణ హైకోర్టు సిబిఐను ఆదేశించింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన పూర్తి వివరాలు సోమవారం సమర్పించాలని సిబిఐని నిర్దేశించింది. తనపై తీవ్రమైన చర్యలు తీసుకోకుండా సిబిఐని ఆదేశించాలని కోరుతూ అవినాష్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సిజె ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ అంటున్న తీవ్రమైన చర్యలంటే ఏంటని న్యాయస్థానం ప్రశ్నించింది. అరెస్టు చేయకుండా ఆదేశాలివ్వాలని అడుగుతున్నారా? అని వ్యాఖ్యానించింది. దీనిపై అవినాష్ తరుఫు న్యాయవాది వాదనలు వినిపించారు. వాంగ్మూలం నమోదులో సిబిఐ తీరుపై తమకు నమ్మకం లేదని కోర్టుకు తెలిపారు. దీనిపై సిబిఐ తరుఫు న్యాయవాది స్పందిస్తూ, విచారణను వీడియో రికార్డింగ్ చేస్తున్నామని వెల్లడించారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం వీడియో రికార్డింగ్ ఏ దశలో ఉందో తెలపాలని సిబిఐని ఆదేశించింది. కేసు విచారణలో భాగంగా ఆడియో, వీడియో రికార్డుల హార్డ్ డిస్క్‌ను సిబిఐ ఎస్‌పి రామ్‌సింగ్ హైకోర్టుకు తీసుకొచ్చారని, హార్డ్ డిస్క్, కేసు ఫైల్ ఇప్పుడే ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సిబిఐ తరుఫు న్యాయవాది న్యాయస్థానానికి తెలిపారు. వివరాలన్నీ సీల్డ్ కవర్‌లో సోమవారం సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అప్పటివరకు అరెస్టు చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని అవినాష్ తరుఫు న్యాయవాది అభ్యర్థనపై ధర్మాసనం స్పందిస్తూ, అవినాష్‌రెడ్డి సాక్షా? లేక నిందితుడా? అని సిబిఐని ప్రశ్నించింది. అవినాష్‌రెడ్డికి సిఆర్‌పిసి కింద 160 నోటీసు ఇచ్చామని, అవసరమైతే అవినాష్‌ను, ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డిని అదుపులోకి తీసుకొంటామని సిబిఐ తరుఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో, సోమవారం వరకు అవినాష్‌ను అరెస్టు

మిగతా 2లో

14 నుంచి జరగాల్సిన పోలీస్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పోలీస్ కానిస్టేబుల్స్ 6,100 పోస్టుల నియామకాలకు సంబంధించి ఈ నెల 14 నుంచి జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షలు వాయిదా పడ్డాయి. ఈ నెల 13 నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలతోపాటు శాసనమండలి ఎన్నికల ప్రక్రియ ఉన్నందున వాయిదా వేస్తున్నట్లు పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ మనీష్‌కుమార్ సిన్హా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్, ఎపిఎస్‌పి విభాగం కలిపి మొత్తం 4,59,182 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, అందులో 95,208 మంది క్వాలిఫై అయ్యారు. వీరికి ఈ నెల 14 నుంచి జరగాల్సిన దేహదారుఢ్య పరీక్షల షెడ్యూల్‌ను వాయిదా వేశారు. త్వరలో కొత్త షెడ్యూల్ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. శాసన మండలి ఎన్నికల రోజైన ఈ నెల 13న జరగనున్న ఎస్‌సిటి కానిస్టేబుల్ ఫిజికల్ మెజర్‌మెంట్ టెస్ట్‌లను వాయిదావేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేసిన సంగతి తెలిసిందే. ఆ రోజు జరగాల్సిన టెస్ట్ మినహా మిగతా టెస్ట్‌లను వాయిదావేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం గమనార్హం.

ఎంఎల్‌సి ఎన్నికల్లో వెండి నాణేలు

సిద్దం చేసిన విశాఖ వైసిపి అభ్యర్థి

ఫిర్యాదు చేసినా స్పందించని అధికారులు

ఓటర్ల పంపిణీకి తరలింపు

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి ప్రలోభాల పర్వం ఆగడం లేదు. తాజాగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గంలో ఏకంగా వెండి నాణేల పంపిణీకి తెగబడింది. ఆర్‌కె బీచ్ వద్ద ఉన్న వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కార్యాలయంలో వేల సంఖ్యలో వెండి నాణేలను సిద్ధం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పిడిఎఫ్ నాయకులు జిల్లా ఎన్నికల అధికారులకు శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు చేశారు. రాత్రి ఏడు గంటల వరకు కూడా అధికారుల్లో స్పందన కనిపించకపోవడంతో పిడిఎఫ్, సిపిఎం, టిడిపి, ప్రజా సంఘాల నేతల అక్కడకు చేరుకున్నారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కల్పించవద్దంటూ వారిని అక్కడి నుండి పంపేశారు. మరోవైపు వైసిపి నాయకులు వెండినాణేలను రెండు కార్లలో అక్కడి నుండి తరలించారు. వైసిసి నిర్వహించిన ఆత్మీయ సమావేశాల వద్దకు వాటిని తరలించినట్లు సమాచారం. ఈ ఘటనపై కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు వైసిపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. బ్లాక్ 'ఎ', రూమ్ నెంబర్ 101లో కొంతమంది విద్యార్థులతో ఈ వెండి నాణేల ప్యాకింగ్ కార్యక్రమం జరుగుతోందని. 15 గ్రాముల బరువు ఉన్న వెండి నాణేలను వేల సంఖ్యలో సిద్ధం చేశారని చెప్పారు. ఈ విషయాన్ని సకాలంలో తాము ఫిర్యాదు చేసినా జిల్లా కలెక్టర్‌గానీ, ఎన్నికల కమిషన్‌గానీ, స్థానిక అధికారులుగానీ చర్యలు

మిగతా 2లో



పంపిణీకి సిద్ధంగా ఉంచిన వెండి నాణేలు

హెచ్3ఎన్2 వైరస్‌తో ఇద్దరు మృతి

న్యూఢిల్లీ : హెచ్3ఎన్2 వైరస్ కారణంగా వచ్చిన ఇన్‌ఫ్లూయంజాతో ఇద్దరు మరణించారని కేంద్ర ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. కర్ణాటకలోని హసన్‌కి చెందిన 82 ఏళ్ల వ్యక్తి దేశంలోనే మొదటిసారిగా ఈ వైరస్‌తో మరణించినట్లు భావిస్తున్నారు. ఈ వైరస్‌తోపాటు సుగర్, బిపితో బాధపడుతున్న వ్యక్తి ఫిబ్రవరి 24న ఆసుపత్రిలో చేరారని, ఈ నెల 1న మరణించారని అధికారులు తెలిపారు. హర్యానాకి చెందిన 56ఏళ్ల వ్యక్తిని ఊపిరితిత్తుల కేన్సర్‌తో బాధపడుతున్న రోగిగా గుర్తించారు. జనవరిలో ఆయనకు హెచ్3ఎన్2 పాజిటివ్‌గా తేలింది. జింద్‌లోని ఆయన నివాసంలో బుధవారం మరణించినట్లు వార్తలందాయి. దేశంలో హెచ్3ఎన్2 కేసులు 90, హెచ్1ఎన్1 కేసులు 8 గుర్తించారు. ఈ నెలాఖరు నాటికి కేసుల సంఖ్య తగ్గుతుందని భావిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలో గత కొద్ది నెలలుగా విస్తరిస్తున్న హెచ్3ఎన్2 వైరస్‌ను హాంగ్‌కాంగ్ ఫ్లూగా పిలుస్తున్నారు. చిన్న పిల్లలు, ఇతర వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులు ఎక్కువగా ఈ సీజనల్ ఇన్‌ఫ్లూయంజాకు గురయ్యే అవకాశం ఉంది.

14న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

- కమిషనరు నివాస్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఒకటి నుంచి 19 ఏళ్ల మధ్యనున్న వారి రక్తహీనతను నివారించి, వారి ఆరోగ్య పరిస్థితిని, పౌషకాహార లభ్యతను, పెరుగుదలను, జీవన ప్రమాణాలను పెంపొందించే లక్ష్యంతో ఈ నెల 14న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు వైద్యారోగ్యశాఖ కమిషనరు, జాతీయ ఆరోగ్యమిషన్ రాష్ట్ర డైరెక్టరు జె నివాస్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ, మానవ వనరుల అభివృద్ధిశాఖ, మహిళా శిశుఅభివృద్ధి మంత్రిత్వశాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని శాఖల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సాంకేతిక విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1-19 ఏళ్ల మధ్య వయసున్న వారికి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. నులిపురుగుల వ్యాప్తి ప్రాణాంతకమైన భారంగా మారిన దేశాల్లో మనదేశం కూడా ఉందన్న విషయాన్ని డబ్ల్యుహెచ్ఒ ఇప్పటికే ప్రకటించిందన్నారు. కార్యక్రమం నిర్వహణ కోసం 54,844 మంది టీచర్లు, 55,607 మంది అంగన్‌వాడీ వర్కర్లు, 15,003 మంది ఎఎన్ఎంలు, 41,377 మంది ఆశా వర్కర్లకు పూర్తి శిక్షణ ఇచ్చి, కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు సిద్ధం చేశామని కమిషనరు నివాస్ పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

ఐఎఎస్ శ్రీకాంత్‌పై సిఐడి వేధింపులు తగదు : కన్నా

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో మాజీ ఎండి ఆర్జా శ్రీకాంత్‌ను విచారణ పేరుతో సిఐడి హింసపెడుతోందని టిడిపి నేత కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి ఓ రిటైర్డ్ ఐఎఎస్‌ను ఢిల్లీ నుండి తీసుకువచ్చి కొడతారా? అని ప్రశ్నించారు. గుంటూరులోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీనియర్ ఐఎఎస్ శ్రీకాంత్‌ను ప్రభుత్వం వేధిస్తోందని, పోలీసు వ్యవస్థను దిగజార్చి కొంతమంది అధికారులు ఈ ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తున్నారని దుయ్యబట్టారు. సిఐడిని అడ్డంపెట్టి వేధించే ఇలాంటి సిఎంను తాను ఎప్పుడూ చూడలేదన్నారు. వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ ఏం చెబుతుందో జగన్‌కు వినపడటం లేదా? అని ప్రశ్నించారు. గత టిడిపి ప్రభుత్వంలో రూ.3 లక్షల కోట్లు అక్రమాలు జరిగాయని ఆరోపించిన జగన్ ఒక్కటైనా నిరూపించారా? అని ప్రశ్నించారు. శ్రీకాంత్ సుదీర్ఘ కాలం వివిధ శాఖల్లో పని చేశారని, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ఆయన మంచి అధికారని ఈ ప్రభుత్వమే ప్రశంసించిందన్నారు. సిమెన్స్ కంపెనీ మంచి ఉద్దేశంతో విద్యార్థులకు శిక్షణిచ్చేందుకు ముందుకొచ్చిందన్నారు. తనను వ్యతిరేకించిన వారందరిని జైలుకు పంపాలన్న శాడిజం జగన్‌లో కనిపిస్తోందని, దేశంలోనే అత్యంత ధనవంతుడు కావాలని జగన్ లక్ష్యంగా పెట్టుకుని అడ్డువచ్చిన అందరినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

పవన్ పర్యటన షెడ్యూల్ ఖరారు

- 13న గవర్నరుతో భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో ఆ పార్టీ అధ్యక్షులు పవన్‌కల్యాణ్ నాలుగు రోజుల ఉమ్మడి కృష్ణా జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు జనసేన అధ్యక్షుడి రాజకీయ కార్యదర్శి పి హరిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 11 నుంచి 14 వరకు మంగళగిరి పార్టీ కార్యాలయంలో పార్టీ నేతలతో ముఖ్య సమావేశాలు, సమీక్షలు చేయనున్నారు. ఈ నెల 11న మధ్యాహ్నం 2 గంటలకు మంగళగిరి పార్టీ కార్యాలయంలో బిసి సంక్షేమంపై రౌండ్‌టేబుల్ సమావేశం, 12న ఉదయం 11 గంటలకు పార్టీ రాష్ట్ర నాయకులతో సమీక్ష, పార్టీలో చేరికలుంటాయని, అదేరోజు మధ్యాహ్నం 2 గంటలకు చేగొండి హరిరామయ్య నేతృత్వంలో కాపు సంక్షేమ సేన ప్రతినిధులతో భేటీ ఉంటుందని తెలిపారు.

13న ఉదయం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష, అదేరోజు సాయంత్రం 5 గంటలకు గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్‌తో మర్యాదపూర్వక భేటీ ఉంటుందన్నారు. 14న సాయంత్రం 5 గంటలకు మచిలీపట్నంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు హాజరవుతారని, పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి సభ వరకూ ర్యాలీగా వస్తారని తెలిపారు.

తిరుమలలోనూ బోగస్ ఓట్లు

ప్రభుత్వ ఉపాధ్యాయులకు వైసిపి బెదిరింపులు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలు) పట్టభద్రుల నియోజకవర్గంలో అడ్డదారుల్లో గెలిచేందుకు అధికార వైసిపి పాల్పడిన అక్రమాలు ఒక్కొక్కటీ బయటపడుతున్నాయి. ఇప్పటికే తిరుపతిలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లు బయటపడ్డాయి. ఇప్పుడు తిరుమలలోనూ దొంగ ఓట్లు బయటపడడం చర్చనీయాంశంగా మారింది. ఐదో తరగతి కూడా చదవని రౌడీషీట్ల పేర్లు, అసలు చదువుకోని వారి పేర్లు, ఇంటర్ కూడా పూర్తి కాని భార్యాభర్తల పేర్లు, వారి కుమారుడి పేరు ఓటర్ల జాబితాలో ఉన్నాయి. సిఐటియు పరిశీలనలో వీటితోపాటు పలు విషయాలు బయటపడ్డాయి. వైసిపి వారే ఇటువంటి అక్రమాలకు పాల్పడ్డారని సిఐటియు నాయకులు విమర్శిస్తున్నారు. దొంగ ఓట్ల విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతిలోని 230 బూత్‌లో (తిరుమల, తిరుపతికి సంబంధించి) గ్రాడ్యుయేట్ ఓటర్ల జాబితాలో 515 పేర్లు ఉన్నాయి. అర్చకులు, వ్యాపారులు మాత్రమే నివసించే తిరుమల బాలాజీ నగర్‌కు చెందినవారి 150 మంది ఇందులో ఉన్నట్లు పేర్కొన్నారు. వీటిలో 32 ఓట్లు బోగస్‌వని తేలింది. రౌడీ షీటర్లయిన బెల్లం రమేష్‌బాబు ఐదో తరగతి, సోమశేఖర్ పదో తరగతి చదివారు. వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయి. టిటిడిలో గత 27 ఏళ్లుగా ఆఫీసు సబార్డినేట్ (అటెండర్)గా పనిచేస్తోన్న రమేష్ డిగ్రీ పాస్ కాలేదు. అయినా, ఆయన పేరు ఓటరు జాబితాలో ఉంది. రమేష్ డిగ్రీ పాసై ఉంటే ఈ పాటికి సూపరింటెండెంట్ కేడర్‌లో ఉండేవారు. ఆయన భార్య కళావతి ఐదో తరగతి కూడా చదవలేదు. ఆయన కొడుకు ఇంటర్ ఫెయిలయ్యాడు. వీరిద్దరి పేర్లూ ఓటర్ జాబితాలో ఉన్నాయి. వీటిని తొలగించాలని సిపిఎం, సిపిఐ, టిడిపి, ఉద్యోగ సంఘాలు కలెక్టర్‌ను విన్నవించాయి.

డబ్బు తీసుకోకపోతే అంతు తేలుస్తాం!
- ప్రభుత్వ టీచర్లకు అధికార పార్టీ బెదిరింపులు

తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు వైసిపి అక్రమాలకు పాల్పడుతోంది. వలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుంటూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తోంది. చంద్రగిరి, పుంగనూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లో అధికార పార్టీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు స్వయంగా రంగంలోకి దిగి కొన్ని ఉపాధ్యా సంఘాల నాయకులను, కొందరి ఉపాధ్యాలను బెదిరిస్తున్నారు. 'మేం చెప్పినట్టు ఓటు వేయకపోతే మండలాల్లో పనిచేయలేరు. బదిలీలు ఉంటాయి' అని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా చిన్నగొట్టిగల్లు, రొంపిచెర్ల, యర్రావారిపాలెం, చంద్రగిరి, పాకాల మండలాల్లో ఇటువంటి బెదిరింపులకు పాల్పడుతున్నారు. అధికార పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్సీ చిత్తూరు గిరింపేట మున్సిపల్ టీచర్లకు ఒక్కో ఓటుకు ఐదు వేల రూపాయలు ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆమెకు ఒక ఉపాధ్యాయ సంఘం పూర్తి సహాయసహకారాలు అందిస్తోంది. తిరుపతి బైరాగిపట్టెడలోని ఆర్‌ఆర్ ప్రయివేట్ విద్యాసంస్థలో విందులు, వినోదాలు ఏర్పాటు చేసి ప్రయివేట్ టీచర్లకు ఓటుకు రూ.మూడు నుంచి రూ.ఐదు వేల వరకు పంచినట్లు ప్రచారం జరుగుతోంది. తిరుపతి రూరల్‌లో చిగురువాడ, మల్లంగుంట, సి.మల్లవరం, తిరుచానూరు, పెరుమాళ్లపల్లి, గొల్లపల్లి పంచాయతీల్లో వలంటీర్లే స్లిప్పులతోపాటు ప్రయివేట్, ప్రభుత్వ ఉపాధ్యాయులకు రూ.ఐదు వేల చొప్పున పంపిణీకి సిద్ధమైనట్లు సమాచారం. పుంగనూరు నియోజకవర్గంలో పుంగనూరు, చౌడేపల్లి, రామసముద్రం మండలాల్లో కూడా ఇటువంటి ప్రయత్నాలే జరుగుతున్నాయి. చౌడేపల్లిలో ప్రభుత్వ టీచర్లు 'మేం గురువులం.. ఓటుకు అమ్ముడుబోం.. స్వతంత్రులుగా ఉంటాం. మీ డబ్బు మాకొద్దు' అంటూ కరాఖండిగా చెప్పడంతో వైసిపి నాయకులు తిరుగుముఖం పట్టారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు, రేణిగుంటలలో ఒక ఎమ్మెల్యే ఆధ్వర్యంలోనూ, వెంకటగిరి నియోజకవర్గంలో ఒక స్కూలు సిబ్బంది ద్వారా పంపిణీలు జరుగుతోందని సమాచారం. చిన్నపాటి ప్రయివేట్ స్కూళ్లకు రూ.ఐదు లక్షలు, కార్పొరేట్ స్కూళ్లకు రూ.పది లక్షలపైన నజరానా ప్రకటించినట్లు తెలుస్తోంది. శని, ఆదివారాల్లో మందు, విందు ప్రవాహం ఊపందుకోనున్నట్లు సమాచారం.

చదువులేని రౌడీషీటర్లకూ గ్రాడ్యుయేట్ ఓటు

- సిఇఒకు సిపిఎం ఫిర్యాదు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తిరుమలలో పదో తరగతి కూడా పూర్తిచేయని రౌడీషీటర్లకు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని, దీనిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల అధికారిని సిపిఎం కోరింది. ఈ మేరకు శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సిఇఒకు లేఖ రాశారు. కొన్ని రోజులుగా తిరుపతి సిఐటియు నాయకుల పరిశీలనలో గుర్తించిన బోగస్ ఓట్లను అధికారులు, ఎన్నికల సంఘం దృష్టికి తీసుకొస్తున్నామని తెలిపారు. తాజాగా తిరుమల కొండపై దీర్ఘకాలికంగా రౌడీషీటర్లుగా ఉన్న బెల్లం రమేష్, సోమశేఖర్‌కు పట్టభద్రుల ఓటు నమోదై ఉండడాన్ని గుర్తించినట్లు పేర్కొన్నారు. పోలింగ్ బూత్ నెం.230లో వరుస నెంబరు 408, 490లో వీరి పేర్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. సిఐటియు నాయకుల పరిశీలనలో వీరిరువురూ డిగ్రీ చదవలేదని తేలిందని వివరించారు. ఒకరు 5వ తరగతి, మరొకరు 10వ తరగతి కూడా పూర్తి చేయలేదని పేర్కొన్నారు. వీరికి డిగ్రీ పూర్తి చేసినట్టుగా ఓటు నమోదు కావడమే కాకుండా, ఓటర్ లిస్టులో వారి ఫొటోలతో సహా ప్రచురించారని పేర్కొన్నారు. ఈ వివరాలను రిటర్నింగ్ అధికారికి ఆధారాలతో సహా ఇచ్చారని తెలిపారు. పోలింగ్ దగ్గర పడిన నేపథ్యంలో దీనిపై వెంటనే స్పందించి బోగస్ ఓట్లను తొలగించేందుకు తగు చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు కోరారు.

దొంగ ఓట్లు వేస్తే కఠిన చర్యలు : తిరుపతి కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పవని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి హెచ్చరించారు. ఫిర్యాదులు అందిన వారి పేర్లను పిఒల వద్ద అందుబాటులో ఉంచి పరిశీలిస్తామని తెలిపారు.

తిరుపతిలోని కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఓటర్లను కంప్యూటర్‌లో నమోదు చేసే సమయంలో పొరబాట్లు జరిగాయన్నారు. ఇందుకు కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పిడిఎఫ్ అభ్యర్థులకే మా మద్దతు : జైభీమ్ ఆర్మీ

తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ (పట్టభద్రులు, ఉపాధ్యాయులు) ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులకే తమ సంపూర్ణ మద్దతని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ స్పష్టం చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలోని సిఐటియు కార్యాలయంలో శుక్రవారం ఆయన వామపక్ష పార్టీలు, వాటి అనుబంధ సంఘాల నాయకులను కలిసి పిడిఎఫ్ అభ్యర్థులకు తన మద్దతును ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాసన మండలిలో ప్రజల గొంతును వినిపించేందుకు పిడిఎఫ్ అభ్యర్థులను మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలని జై భీమ్ ఆర్మీ కార్యకర్తలకు కోరారు. సిఐటియు నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య పాల్గొన్నారు.

హత్య కేసు నుంచి తప్పించుకోలేరు

- టిడిపి నేత వర్ల రామయ్య

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిఎం వైఎస్ జగన్, ఎంపి అవినాష్‌రెడ్డి ఎన్ని కుప్పిగంతులు వేసినా, ఎన్ని అబద్ధాలు, అసత్యాలు వల్లెవేసినా వివేకా హత్య కేసు నుంచి తప్పించుకోలేరని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య అన్నారు. వివేకా హత్యోదంతంలో ముఖ్యమంత్రి దంపతుల్ని విచారిస్తే కేసు విచారణ పరిపూర్ణమైనట్లేనని తెలిపారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వివేకా హత్య మొదలు ఇప్పటి వరకు అన్ని వేళ్లూ ముఖ్యమంత్రి వైపే చూపిస్తున్నా.. వాటికి జగన్ ఎందుకు సమాధానం చెప్పడం లేదని ప్రశ్నించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానమైన గూగుల్ టేకౌట్‌ను టిడిపికి ఆపాదించడం అవినాష్‌రెడ్డి అజ్ఞానానికి నిదర్శనమని విమర్శించారు. విచారణ తీవ్రతరమయ్యే కొద్దీ అవినాష్‌రెడ్డి, జగన్‌లో భయం మొదలైందని అన్నారు.

భాస్కర్ ప్రసాద్‌ను రిమాండ్‌కు పంపాల్సిందే

- కింది కోర్టు ఉత్తర్వులపై హైకోర్టుకు సిఐడి

ప్రజాశక్తి-అమరావతి

గత ప్రభుత్వంలో సీమెన్స్ ఇండస్ట్రీ సాఫ్ట్‌వేర్ ఇండియా లిమిటెడ్ పేరుతో పెద్ద ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదించింది. ప్రాజెక్టు వ్యయాన్ని రూ.3,356 కోట్లకు కృత్రిమంగా పెంపుదల చేయడంతో సీమెన్స్ నాటి ఉద్యోగి జివిఎస్ భాస్కర్ ప్రసాద్ ప్రముఖ పాత్ర పోషించారని చెప్పింది. భాస్కర్‌ను అరెస్టు చేస్తే 41ఎ నోటీసు ఇవ్వలేదని చెప్పి కింది కోర్టు రిమాండ్ తరలింపునకు నిరాకరించడాన్ని హైకోర్టులో సవాల్ చేసింది.

యుపి ఐఎఎస్ అధికారిగా పనిచేస్తున్న భాస్కర్ ప్రసాద్ భార్య ఊర్మిళను ఇంటర్ కేడర్ డిప్యూటేషన్‌పై ఎపికి తీసుకొచ్చి స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డిప్యూటీ సిఇఒగా నియమించారని తెలిపింది. ఇటువంటి కేసులో మేజిస్ట్రేట్ యాంత్రికంగా భాస్కర్ ప్రసాద్ రిమాండ్‌ను తిరస్కరించారని తప్పుపట్టింది. దీనిపై హైకోర్టు దృష్టి పెట్టాలని సిఐడి తరపున అదనపు ఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోరారు. కింది కోర్టు రిమాండ్‌కు పంపకపోవడాన్ని సవాల్ చేసి పిటిషన్‌ను శుక్రవారం జస్టిస్ బిఎస్ భానుమతి విచారణ చేపట్టారు. ఈ స్కాంలో పెద్దల బండారం బట్టబయలు కావాలంటే భాస్కర్‌ను కస్టడీకి తీసుకుని విచారణ చేయాల్సి ఉందని పొన్నవోలు చెప్పారు. భాస్కర్ ప్రసాద్‌ను ఈ నెల 7న నోయిడాలో సిఐడి అధికారులు అరెస్టు చేశారు. కింది కోర్టులో హాజరుపరిస్తే స్పెషల్ జడ్జి సెక్షన్ 409 వర్తించదని తేల్చారు. సెక్షన్ 41-ఎ కింద నోటీసులు ఇవ్వలేదని తప్పుపట్టారు. దీనిని సవాల్ చేస్తూ సిఐడి డిఎస్‌పి హైకోర్టులో అత్యవసరంగా లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. సిఐడి వాదనలు పూర్తయ్యాయి. భాస్కర్ ప్రసాద్ వాదనల కోసం విచారణను ఈ నెల 14కు హైకోర్టు వాయిదా వేసింది.

ఎన్‌పిడిఆర్ఆర్ సమావేశానికి హాజరైన వనిత

తీర ప్రాంత రాష్ట్రాలకు ఆర్థిక సాయం చేయండి

- రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

విపత్తుల నుంచి రక్షించుకోవడానికి తీర ప్రాంత రాష్ట్రాలకు ఆర్థిక సాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత విజ్ఞప్తి చేశారు. అవసరమైన అన్ని జిల్లాల్లోనూ మల్టీ పర్పస్ సైక్లోన్ షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. విపత్తులు వచ్చినపుడు శిక్షణ పొందిన వలంటీర్లు తగిన సేవలు అందిస్తున్నారని తెలిపారు. విజ్ఞాన్ భవన్‌లో నిర్వహించిన నేషనల్ ప్లాట్‌ఫామ్ ఫర్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ (ఎన్‌పిడిఆర్ఆర్) సమావేశానికి హాజరైన వనిత శుక్రవారం ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ భౌగోళిక పరిస్థితులు అందిరికీ తెలిసిందే. ఏటా ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ విపత్తులు ఎదుర్కొంటోంది. ఏటా తీర ప్రాంతాలను తుపానులు అతలాకుతలం చేస్తున్నాయి. ప్రజలు సర్వస్వం కోల్పోతున్నారు. వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టం కూడా భారీగానే ఉంటోంది. 2020 నవంబరులో నివర్ తుపాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌పై తీవ్ర ప్రభావం చూపింది. ప్రపంచ బ్యాంకు నిధులతో నేషనల్ సైక్లోన్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్టు (ఎన్‌సిఆర్ఎంపి) సహాయంతో పెద్ద సంఖ్యలో మల్టీ పర్పస్ సైక్లోన్ షెల్టర్ల ఏర్పాటు చేశాం. తొమ్మిది తీర ప్రాంత జిల్లాల్లో 219 మల్టీ పర్పస్ సైక్లోన్ షెల్టర్లను ఏర్పాటు చేశాం. మరికొన్ని జిల్లాలు అటువంటి షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నాయి. ఈ విజ్ఞప్తిని పరిశీలించాలని కేంద్రాన్ని కోరాం. తీర ప్రాంతాల్లో మడ తోటలు, షెల్టర్ బెల్ట్ ప్లాంటేషన్, నిర్మాణాత్మక చర్యలు ఎంతో అవసరం. ఎన్‌సిఆర్ఎంపి మౌలిక సదుపాయాల కింద వంతెనల ఏర్పాటు, తుపాను షెల్టర్లకు అనుసంధానించే రహదారులు నిర్మాణం వంటివి చేపట్టాలి. బీచ్‌ల రక్షణ, తీరప్రాంతాల నిర్వహణకు ఓ కార్యక్రమం చేపట్టాల్సిన అవసరం ఉంది. సముద్ర కోతల కారణంగా తీర ప్రాంత భూములు కోల్పోతున్నాం. సాంకేతిక ఆర్థిక సాయం చేయాలని కోరుతున్నాం. ఈ సమస్యలన్నీ తీరప్రాంతమున్న అన్ని రాష్ట్రాలకూ సహజంగానే ఉంటాయి. వారంతా ఈ అంశంపై స్పందించాలని కోరుతున్నా' అని హోంమంత్రి వనిత అన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో వెండి నాణేలు

(మొదటి పేజి తరువాయి)

తీసుకోలేదన్నారు. తాము ఫిర్యాదు చేసిన రెండు గంటల తరువాత తహశీల్దారు, స్థానిక పోలీసులు వచ్చారని, ఫిర్యాదు చేసిన తమను అక్కడి నుంచి బయటకు పంపించేశారని తెలిపారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభను ఓడించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక అక్రమ పద్ధతులకు, అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. అక్రమాలను ప్రశ్నిస్తుంటే దీన్ని ఎన్నికల కోడ్ ఉల్లంఘనని అధికారులు అంటున్నారని చెప్పారు. కార పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఎయు విసి ప్రయివేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో సమావేశం పెట్టి దొరికిపోయినా ఆయనపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదన్నారు. ఇప్పుడు ఏకంగా వెండి, డబ్బులు పంపిణీకి సిద్ధమయ్యారని విమర్శించారు. పట్టభద్రులందరూ వైసిపి అక్రమ తాయిలాలను, డబ్బు పంపిణీని తిరస్కరించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు.

ఇక సచివాలయాలపై పర్యవేక్షణ

- ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటుకు సన్నాహాలు
- ఎక్కడ పనిచేస్తున్న వారు అక్కడే నివాసం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

గ్రామ, వార్డు సచివాలయాలపై ఇక నిరంతర పర్యవేక్షణకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటుచేసేందుకు ప్రయత్నిస్తోంది. దీనిపై ఇప్పటికే పలు శాఖల అధికారులకు సూచనలు కూడా వెళ్లినట్లు తెలిసింది. సచివాలయాల్లో పనిచేసే వారు అనుసరించాల్సిన విధానాలపైనా స్పష్టతనిచ్చింది. త్వరలోనే మరికొన్ని అదనపు బాధ్యతలు కార్యదర్శులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సచివాలయాలపై మరింతగా దృష్టి సారించాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే ఎంపిడిఒలకు బాధ్యతలు అప్పగించింది. ఇప్పుడు వారి పైస్థాయిలో కూడా మరింత బలోపేతమైన వ్యవస్థపై కసరత్తు ప్రారంభించింది. ఇందులో కొంతమంది ఐఎఎస్ అధికారులను కూడా పాత్రధారులను చేసేలా ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ఖాళీగా ఉన్న 25 డివిజన్ స్థాయి అధికారుల పోస్టులను భర్తీ చేసే అంశాన్ని పరిశీలించాలని నిర్ణయించింది. వారితోపాటు, ఎంపిడిఒలు, పంచాయతీ కార్యదర్శులకు అధికారాలను కట్టబెట్టే ప్రక్రియను కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. అదనపు బాధ్యతలపై కూడా ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే సుస్థిరాభివృద్ధి సూచికల అమలుపై కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం తాజాగా డ్రాపౌట్స్‌ను గుర్తించే కార్యక్రమాన్ని కూడా వారికి అప్పగించాలని నిర్ణయించింది. ఐటిఐ, పాలిటెక్నిక్, వ్యవసాయ విశ్వవిద్యాలయం, నర్సింగ్ కళాశాలల విద్యార్థుల హాజరు, పైస్థాయి విద్యకు వెళ్తున్న విధానాలపై వివరాలు సేకరించి వాటిని గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోలో నమోదు చేయాలని నిర్ణయించింది. ఈ బాధ్యతలను కార్యదర్శులకు అప్పగించాలని భావిస్తుంది. ప్రతి 15 రోజులకోసారి వార్డు, గ్రామ సచివాలయాలను సందర్శించే అధికారుల అధ్యయన వివరాలను నమోదుచేసేందుకు యాప్‌ను అప్‌డేట్ చేయాలని అధికారులు నిర్ణయించారు. కార్యదర్శులు, శాఖాధిపతులు 15 వేల వార్డు, గ్రామ సచివాలయాల పర్యటనలను డిసెంబరు 31లోగా పూర్తి చేయాలని నిర్దేశించారు.

నెలాఖరు నాటికి హెచ్3ఎన్2 వైరస్ కేసులు తగ్గుముఖం : కేంద్రం

న్యూఢిల్లీ : దేశంలోని ఇతర రకాల కన్నా ఈ వైరస్ కారణంగా ఎక్కువమంది ఆస్పత్రుల్లో చేరాల్సి వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తలెత్తుతున్న ఈ ఇన్‌ఫ్లూయంజా వైరస్ కారణంగా తీవ్రమైన ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ వస్తోంది, రాబోయే కొన్ని నెలల్లో ఇవి పెరిగే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. భారత్‌లో ప్రతి ఏటా రెండు సీజన్లలో ఫ్లూ చాలా ఎక్కువగా వుంటుంది. ఒకటి జనవరి నుండి మార్చి వరకు, రెండోది వర్షాకాలం తర్వాత. సీజన్ కారణంగా వచ్చే ఫ్లూ కేసులు మార్చి చివరి నుండి తగ్గడం ప్రారంభమవుతాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటివరకు హెచ్3ఎన్2, హెచ్1ఎన్1 ఇన్‌ఫెక్షన్లను గుర్తించారు. ఈ లక్షణాలన్నీ కూడా కోవిడ్‌తో పోలి వున్నాయి.కాగా, రెండేళ్ళు కోవిడ్‌తో బాధపడిన తర్వాత ఇప్పుడు ఫ్లూ కేసులు బాగా పెరుగుతుండడం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. దగ్గు, జ్వరం, చలి, ఊపిరి ఆడకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. తల తిరగడం, గొంతు నొప్పి, ఒళ్ళు నొప్పులు, వాంతులు, విరోచనాలతో కూడా రోగులు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు వారం రోజుల పాటు ఈ లక్షణాలు వుంటున్నాయి. ఈ వైరస్ చాలా త్వరగా ఇతరులకు సంక్రమిస్తుందని, దగ్గు ద్వారా, ఇన్‌ఫెక్షన్ వచ్చిన వ్యక్తితో సన్నిహితంగా మెలగడం ద్వారా ఇది సంక్రమించే అవకాశాలు వున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.

దీక్షల్లో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ కార్మికులు

స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించే వారికే మద్దతు

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

విశాఖ ఉక్కు కర్మాగారాన్ని పరిరక్షించే వారికే స్టీల్ కార్మికులు, ఉద్యోగుల మద్దతు ఉంటుందని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభ అందుకు సమర్థురాలని తాము విశ్వసిస్తున్నట్లు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెం కూడలిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 757 రోజుకు చేరాయి. దీక్షల్లో స్టీల్ కన్‌స్ట్రక్షన్, ట్రాఫిక్, ఆర్ఎండి విభాగాల కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు రామకృష్ణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించగలగే కోరెడ్ల రమాప్రభకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఓట్ల కోసం తియ్యని మాటలు చెప్పే వివిధ పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని, కార్మికులంతా విజ్ఞతతో మెలగాలని కోరారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయబోమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రకటించే వరకూ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

- ఎపి కౌలు రైతు సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యం మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు చెల్లించాలని ఎపి కౌలురైతు సంఘం డిమాండ్ చేసింది. ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకుండా నిరక్ష్యంగా వ్యవహరించడం తగదని పేర్కొంది. ఈ మేరకు ఎపి కౌలు రైతుసంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. ధాన్యం కొనుగోలుకు అనేక నిబంధనలు పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికే ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా మిల్లులకు తోలిన వారికి చెల్లింపులు ఆలస్యం చేస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. టార్గెట్లు అయిపోయాయని, మళ్లీ టార్గెట్లు వస్తే అప్పుడు ఆన్‌లైన్ చేయొచ్చని అనధికారికంగా ఆన్‌లైన్ చేయకుండా రైతులను వేధిస్తున్నారని తెలిపారు. ఆన్‌లైన్ చేయకుండా రైతుల ధాన్యాన్ని వివిధ మిల్లులకు తోలుకోవడానికి అనుమతించడం సరైంది కాదన్నారు. రైతులు అభ్యంతరాలు చెబితే మళ్లీ ధాన్యం కొనడానికి ఆర్‌బికెలకు అనుమతించారని అన్నారు. అనధికారికంగా ఇప్పటికే ఆర్‌బికె సలహా మేరకు మిల్లులకు తోలిన ధాన్యంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, సకాలంలో డబ్బులు చెల్లించేటట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్లాంట్‌ను అమ్మేస్తుంటే జగన్ ఎందుకు అడ్డుకోలేదు : అయ్యన్న పాత్రుడు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ప్రభుత్వ రంగంలోని వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను మోడీ ప్రభుత్వం అమ్మేందుకు సిద్ధపడుతుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు అడ్డుకోవడంలేదని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సిహెచ్ అయ్యన్నపాత్రుడు ప్రశ్నించారు. విశాఖ టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖకు మెట్రో రైలు ప్రాజెక్టును సాధించడంలో జగన్ విఫలమయ్యారన్నారు. ఇఎస్ఐ ఆస్పత్రి ఎందుకు ఏర్పాటు కాలేదని ప్రశ్నించారు. విశాఖ రైల్వే జోన్ అంశంపై వైసిపి ఎంపిలు పార్లమెంటులో ఎందుకు నోరుమెదపడం లేదని ప్రశ్నించారు. గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను అదానీకి సిఎం ఎందుకు అమ్మి వేశారో చెప్పాలని ప్రశ్నించారు. విశాఖలోని ప్రభుత్వ ఆస్తులను రూ.25 వేల కోట్లకు తాకట్టు పెట్టారని విమర్శించారు. ఉత్తరాంధ్రలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను వైసిపి నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. శాసనమండలి మేధావుల సభని, దొంగ ఓట్లతో ఎమ్మెల్సీ స్థానాలను గెలుపొంది అక్కడకు వెళ్లాలని వైసిపి చూస్తోందని ఆరోపించారు. వైసిపి అక్రమాలను, దౌర్జన్యాలను బిజెపి ఎమ్మెల్సీ మాధవ్ ఎప్పుడైనా ప్రశ్నించారా? అని నిలదీశారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్‌డి నజీర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై కక్షసాధింపులు

- చిత్తూరు డిఇఒ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ వైఖరిని నిరసిస్తూ శుక్రవారం చిత్తూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఫ్యాప్టో నేతృత్వంలో ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేస్తూ కక్షసాధింపులకు పాల్పడం దుర్మార్గమన్నారు. ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం వంటి చర్యలు మానుకోవాలన్నారు. ప్రభుత్వ వేధింపుల కారణంగా ఆరుగురు ఉపాధ్యాయులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోధనేతర పనులు, యాప్‌ల పేరుతో బోధనపై ఉపాధ్యాయులు సమయం కేటాయించలేకపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఉపాధ్యాయ సంఘాలు ఐక్యంగా ఎదుర్కోవాలని కోరారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి తన వైఖరిని మార్చుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఫ్యాప్టో నేతృత్వంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఫ్యాప్టో నాయకులు జివి రమణ, గుణశేఖర్‌రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

13 వరకు అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దు

(మొదటి పేజి తరువాయి)

చేయవద్దని న్యాయస్థానం సిబిఐని ఆదేశించింది. ఈ కేసులో అరెస్టై చంచల్‌గూడ జైలులో జ్యుడీషియల్ ఖైదీలుగా ఉన్న సునీల్‌యాదవ్, ఉమాశంకర్ రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్ రెడ్డితోపాటు గంగిరెడ్డి, దస్తగిరి శుక్రవారం సిబిఐ కోర్టుకు హాజరయ్యారు.

మూడోసారి సిబిఐ విచారణకు హాజరైన అవినాష్ రెడ్డి

సిబిఐ విచారణకు వైఎస్ అవినాష్ రెడ్డి మూడోసారి హాజరయ్యారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి వచ్చిన ఆయనను సిబిఐ అధికారులు మూడు గంటలసేపు ప్రశ్నించారు. అనంతరం మీడియాతో అవినాష్ రెడ్డి మాట్లాడారు. కేసు విచారణ వెనక రాజకీయ కుట్రలున్నాయని ఆరోపించారు. చనిపోయే ముందు రోజు కూడా తన తరుపున వివేకానందరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని, మైదుకూరు నియోజకవర్గం చాపాడు మండలంలో ఇంటింటా ప్రచారం చేశారని గుర్తు చేశారు.

హత్యకు సంబంధించిన నిజాలను వెలికి తీయాలనే ఆలోచనే సిబిఐకి లేదని, కట్టుకథను అడ్డం పెట్టుకొని ఒక వ్యక్తిని టార్గెట్ చేసుకొని విచారణను ముందుకు తీసుకెళ్తోందని ఆరోపించారు. వివేకా కుటుంబంలోనే అంతర్గతంగా విభేదాలు ఉన్నాయన్నారు. వివేకానందరెడ్డికి 2006 నుంచి ఒకరితో సంబంధం ఉందని, 2011లో ముస్లిం మహిళను పెళ్లి కూడా చేసుకున్నారని తెలిపారు. ఆ వివాహం చేసుకోవడానికి ఇస్లాం లా ప్రకారం వివేకా తన పేరును షేక్ మహమ్మద్ అక్బర్‌గా మార్చుకున్నారని, వారికి షేక్ షెహన్‌షా అనే అబ్బాయి కూడా ఉన్నాడని చెప్పారు. 'హత్య జరిగిన తర్వాత పోలీసులు స్వాధీనం చేసుకున్న కొన్ని సీల్డ్ డాక్యుమెంట్లు ఆయన రాసిన వీలునామా అని అనుకుంటున్నా. ఆయన రెండో భార్య, లేదా వారి అబ్బాయికి ఆయన ఆస్తులు ఇవ్వాలని అనుకోవడం జరిగి ఉండొచ్చు. ఈ ప్రక్రియను ఎవరు అడ్డుకోవాలనుకున్నారో? ఈ విషయంలో ఎవరికి ఆసక్తి ఉందో? అనేది తెలియాలి. ఈ కారణంతోనే వివేకానందరెడ్డిని హత్య చేసి ఉంటారని బలంగా విశ్వసిస్తున్నా' అని చెప్పారు. ఇంతకాలం తాను మాట్లాడకపోవడానికి ఇవే కారణాలు తప్ప, మరొకటి కాదని తెలిపారు.

అగ్నిప్రమాద బాధితులకు నిత్యావసరాలు అందిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి

పాత పెన్షన్‌ను పునరుద్ధరించండి

- సకాలంలో జీతాలు చెల్లించాల్సిందే
- రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజూ కొనసాగిన నిరసనలు
- ఉద్యోగులు, ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు విడనాడాలి : వి శ్రీనివాసరావు

నెల్లూరులో స్వతంత్ర పార్క్ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీనివాసరావు, ఇతర నాయకులు

ప్రజాశక్తి- యంత్రాంగం

సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సకాలంలో జీతాలు చెల్లించాలని, వారిపై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను విడనాడాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రెండో రోజు శుక్రవారం కూడా నిరసనలు కొనసాగాయి. నెల్లూరులో స్వతంత్ర పార్కు నుంచి సండే మార్కెట్ మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేస్తామని వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఉద్యోగులను, ఉపాధ్యాయులను నట్టేట ముంచారని విమర్శించారు. పైగా, జిపిఎస్ అమలు చేస్తామంటూ ప్రభుత్వం కొత్త ప్రతిపాదనలను తీసుకొచ్చిందన్నారు. పిఆర్‌సి ప్రకటించిన సమయంలో తమకు అన్యాయం జరిగిందంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడితే 27 శాతం ఫిట్మెంట్ ఇస్తామని చెప్పి, చివరకు 18 శాతమే ఇచ్చిందని తెలిపారు. దీనివల్ల ఒక్కొక్క ఉద్యోగి తన సర్వీసులో సుమారు రూ.25 లక్షల వరకు నష్టపోతారని వివరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పోరాటానికి సిపిఎం, సిపిఐ సంఘీభావం మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. కక్షసాధింపు చర్యలు విడనాడాలని, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి చర్చలకు ఆహ్వానించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచేందుకు అధికార పార్టీ అక్రమాలకు పాల్పడుతోందని విమర్శించారు. వీటిని పట్టభద్రులు, ఉపాధ్యాయులు తిప్పికొట్టాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొన్నారు. కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లాల్లోని ధర్నా చౌక్ వద్ద ఆందోళనలు జరిగాయి. సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు రవీంద్ర మాట్లాడారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధులకు ప్రతి నెలా వేతనాలు చెల్లిస్తున్న ప్రభుత్వం చిరుద్యోగులు, ఉపాధ్యాయులకు సకాలంలో ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. విజయనగరం కలెక్టట్ వద్ద ధర్నా జరిగింది. ఎస్.కోటలో ఆర్‌టిసి కాంప్లెక్సు నుంచి దేవిబొమ్మ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం, కొమరాడ, సాలూరులో నిరసనలు జరిగాయి. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద, అనకాపల్లి జిల్లా కేంద్రంలోని నెహ్రూ చౌక్ జంక్షన్‌లో నిరసన తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాడేరు, అరకులోయ నాలుగు రోడ్ల కూడలి వద్ద నిరసనలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర పాల్గొన్నారు. ఏలూరు పాతబస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్ష నాయకులు చేతికి సంకెళ్లు వేసుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు విడనాడాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని హెచ్చరించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో ఆందోళన నిర్వహించారు. శ్రీకాకుళంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, కె.లోకనాథం పాల్గొన్నారు. మందసలో అంబేద్కర్ విగ్రహం వద్ద, వజ్రపుకొత్తూరు బస్టాండ్ వద్ద, కడపలో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతపురంలో టవర్ క్లాక్ గాంధీ విగ్రహం వద్ద, గుంటూరులోని శంకర్ విలాస సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాగా, శుక్రవారం కూడా ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు.

అగ్నిప్రమాద బాధితులకు సిపిఎం అండ

- బియ్యం, నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - కుక్కునూరు, వేలేరుపాడు (ఏలూరు జిల్లా)

అగ్నిప్రమాదం వల్ల సర్వం కోల్పోయి నిరాశ్రయులై కట్టుబట్టలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి సిపిఎం అండగా నిలిచింది. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలోని గిరిజన గ్రామమైన కన్నాయిగుట్టలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు సిపిఎం నాయకులు శుక్రవారం సాయం అందించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి నాలుగు క్వింటాళ్ల బియ్యం, 12 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అన్నివేళలా సిపిఎం అండగా ఉంటుందన్నారు. మరో రెండు రోజుల్లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలకు సాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కుక్కునూరు, వేలేరుపాడు మండలాల కార్యదర్శులు యర్రంశెట్టి నాగేంద్రరావు, ధర్ముల రమేష్, నాయకులు మడివి దుర్గారావు, వై.సాయికిరణ్, మహబూబ్‌పాషా, రమేష్, లక్ష్మయ్య, వలీపాషా పాల్గొన్నారు.

ఆస్తులు కొంటే చెప్పాల్సిందే..

- సివిల్ సర్వెంట్స్‌కు ప్రభుత్వం స్పష్టీకరణ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

అధికారులు, ఉద్యోగులు కొనుగోలు చేసే స్థిర, చరాస్తులపై వివరాలు ముందుగానే సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. అనేక శాఖల్లో అధికారులు ఇప్పటికీ తమ వివరాలు అందించడం లేదని అభిప్రాయపడింది. దీనికి సంబంధించి 1988లోనే సివిల్ సర్వీసెస్ కాండక్ట్ నిబంధనలను సవరించిన విషయాన్ని గుర్తు చేస్తూ.. వాటిని తప్పక పాటించాలని పునరుద్ఘాటించింది. ప్రతియేటా వార్షిక ఆస్తుల ప్రకటన చేయాల్సిన అవసరాన్ని తాజా సర్క్యులర్‌లో తేల్చిచెప్పింది. ఆస్తులు కొనుగోలు చేయడానికి ముందుగానే వివరాలు సమర్పించాలని నిర్దేశించింది. దీనికోసం ఉన్న నిర్దిష్ట ప్రొఫార్మాలోనే వివరాలు అందించాలని పేర్కొంది. ఇటువంటి వివరాలను రికార్డు చేసేందుకు అనేక శాఖల్లో సరైన విధానాలను అవలంభించడం లేదని వ్యాఖ్యానించింది. అందుకే ఇకపై శాఖల్లో కూడా రికార్డులను నిర్వహించాలని పేర్కొంది. అన్ని శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లు కూడా ఇకపై వార్షిక ఆస్తుల ప్రకటన చేయాలని తేల్చిచెప్పింది.

క్రషర్ ప్లాంట్‌ను తగలబెట్టిన మావోయిస్టులు

ప్రజాశక్తి - చింతూరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో రోడ్డు నిర్మాణానికి ఏర్పాటు చేసిన క్రషర్ ప్లాంట్‌ను గురువారం అర్ధరాత్రి మావోయిస్టులు తగులబెట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. దండకారణ్యంలోని మారుమూల గిరిజన ప్రాంతాలైన ఆవుపల్లి, బాసగూడ గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణానికి ముద్దెండ అటవీ ప్రాంతంలో క్రషర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. మావోయిస్టులు ఈ ప్లాంట్‌కు నిప్పంటించారు. ఇకపై ఇక్కడ పని చేసేందుకు రావొద్దని సిబ్బందికి హెచ్చరికలు జారీ చేశారు.

ఇదే ప్లాంటులో 2021లో రోడ్డు నిర్మాణానికి వచ్చిన జెసిబిని, రోడ్డు రోలర్‌ను, మరికొన్ని వాహనాలను కూడా మావోయిస్టులు తగలబెట్టినట్టు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆవుపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు.

స్కీం వెనుక స్కాం

- జాబ్‌లు నిల్.. గంజాయి ఫుల్
- యువగళం పాదయాత్రలో లోకేష్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

వైసిపి ప్రభుత్వం కొత్త పథకం తీసుకువస్తే దాని వెనుక ఓ స్కామ్ ఉంటుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. టిడిపి హయంలో సన్‌రైజ్ స్టేట్‌గా ఉన్న ఎపి ప్రస్తుతం ఫినిష్ ఎపిగా మారిందని దుయ్యబట్టారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాదయాత్ర శుక్రవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని స్థానిక దేవతానగర్ నుంచి ప్రారంభమైంది. అమ్మిచెరువు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ..జగన్ హయాంలో జాబ్‌లు నిల్..గంజాయి ఫుల్ అని విమర్శించారు. చంద్రబాబు ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. చంద్రబాబు పాలనలో కియా వస్తే.. జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర వచ్చిందని విమర్శించారు. జగన్‌కు ఇచ్చిన ఒక్క అవకాశంతో మీ జీవితాలు మారాయా.? అని ప్రశ్నించారు. ప్రజావేదికతో మొదలైన కూల్చివేతలు ప్రజల ఇళ్ల వద్దకు వచ్చాయన్నారు. వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన ఎంపిని దారుణంగా కొట్టి, ఇబ్బంది పెట్టారని తెలిపారు. ఓ మాజీ మంత్రికి వ్యతిరేకంగా ఒంగోలుకు చెందిన సుబ్బారావు గుప్తా అనే వ్యక్తి మాట్లాడితే గంజాయి కేసు పెట్టి జైలుకు పంపారన్నారు. స్థానిక ఎమ్మెల్యే, తంబళ్లపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి అనుచరులు 557 ఎకరాలు ఉన్న సిటిఎం చెరువును 30 ఎకరాలు కాజేశారని ఆరోపించారు. స్వాతంత్ర్యం కోసం గాంధీ మదనపల్లి వచ్చినప్పుడు పెద్ద ఎత్తున విరాళాలు వచ్చాయని, తన పాదయాత్ర 500 కిలోమీటర్ల మైలురాయిని దాటింది ఈ మదనపల్లెలోనేనని, అది నా అదృష్టంగా భావిస్తానని తెలిపారు. మదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. లోకేష్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. యాత్ర శనివారం తంబళపల్లి నియోజకవర్గంలోని నందిరెడ్డిపల్లె గ్రామం నుంచి ప్రారంభకానుంది.

మత్స్యకారులు ఇచ్చిన వల, చేప, టోపీతో నారా లోకేష్

జర్నలిస్టుల ఆరోగ్య బీమా కొనసాగించాలి

- సమాచారశాఖ కమిషనర్‌కు ఎపిడబ్ల్యుజెఎఫ్ వినతి
- సానుకూలంగా స్పందించిన విజయకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సమాచారశాఖ రాష్ట్ర కమిషనరు టి విజయకుమార్‌రెడ్డికి వినతిపత్రం సమర్పిస్తున్న ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు తదితరులు

జర్నలిస్టుల ఆరోగ్యబీమా పథకాన్ని వచ్చే ఏడాది మార్చి 31 వరకూ కొనసాగించాలని, జర్నలిస్టుల సమగ్ర బీమా పథకాన్ని అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగు జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) కోరింది. ఈ మేరకు విజయవాడలో సమాచారశాఖ రాష్ట్ర కార్యాలయంలో కమిషనరు టి విజయకుమార్‌రెడ్డికి నాయకులు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు మాట్లాడుతూ.. జర్నలిస్టుల ఆరోగ్యబీమా పథకాన్ని గతంలో ఏప్రిల్ 1 నుంచి మరుసటి ఏడాది మార్చి 31 వరకూ కొనసాగించేవారని తెలిపారు.

ఈ ఏడాది మార్చి వచ్చిన నేపథ్యంలో జర్నలిస్టులందరూ వారి కార్డులను పునరుద్ధరించుకునే అవకాశం కల్పించాలని కోరారు. గతేడాది డిసెంబర్లో డబ్బులు జమచేశారని, వాటిని ఈ ఏడాది డిసెంబరు వరకూ కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమగ్ర బీమా అమలుకు వీలుగా ఉత్తర్వులు జారీచేయాలని కోరారు. ఈ పథకంలో చేరే జర్నలిస్టులు ప్రమాదంలో గాయపడితే కోలుకునే వరకూ వైద్య సదుపాయం పొందే అవకాశం ఉంటుందని, వేతనానికి బదులుగా పరిహారం పొందొచ్చని తెలిపారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే జర్నలిస్టుకు రూ.10 లక్షల పరిహారం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యబీమా పథకం అమలు నిరంతరాయంగా కొనసాగేందుకు వీలుగా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి శాశ్వత ఉత్తర్వులు జారీకి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సీనియర్ నాయకులు వి సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి గోరంట్లప్ప, షేక్ ఖాజావలి, సీనియర్ జర్నలిస్టు డి గోపి, నగర ప్రధాన కార్యదర్శి ఎంబి నాథన్, బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు ఫెడరేషన్ నాయకులు శ్రీనివాసరావు, అబ్దుల్ అలీమ్, విజయ్‌కృష్ణ, టివి రమణ పాల్గొన్నారు.

స్పందించిన కమిషనరు

కమిషనరు టి విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికే ఆరోగ్యశ్రీ సిఇఒకు లేఖ రాశామని, త్వరలో అనుకూలమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ప్రమాదబీమా అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని, త్వరలోనే నిర్ణయం వెల్లడిస్తామని ప్రకటించారు.

రూ.1.6 లక్షల కోట్లు ఆవిరి

- సెన్సెక్స్ 671 పాయింట్ల పతనం
- ఒత్తిడిలో పలు అదాని షేర్లు

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ నష్టాలు చవి చూశాయి. గురువారం సెషన్‌లో పలు అంతర్జాతీయ ప్రతికూల సంకేతాలకు తోడు దేశీయంగా రిలయన్స్, అదాని, హెచ్‌డిఎఫ్‌సి షేర్ల పతనంతో మార్కెట్లపై ఒత్తిడి పెరిగింది. ఉదయం నుంచే నష్టాల బాటలో ప్రారంభమైన బిఎస్‌ఇ సెన్సెక్స్ తుదకు 671 పాయింట్లు లేదా 1.12 శాతం పతనమై 59,135కు పడిపోయింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 177 పాయింట్లు కోల్పోయి 17,413 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 58,885, నిఫ్టీ 17,324 కనిష్ట స్థాయిల వద్ద నమోదయ్యాయి. బిఎస్‌ఇలోని లిస్టెడ్ స్టాక్స్ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.262.7 లక్షల కోట్లకు పడిపోయింది. దీంతో ఇన్వెస్టర్లు ఒక్క పూటలోనే రూ.1.6 లక్షల కోట్లు నష్టపోయినట్లయ్యింది. బిఎస్‌ఇలో మిడ్ క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్క శాతం చొప్పున పడిపోయాయి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అధికంగా 2.6 శాతం నష్టపోగా.. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్‌అండ్‌టి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఆసియన్ పెయింట్స్ 1.5 శాతం వరకు నష్టపోయి.. సూచీలను మరింత ఒత్తిడికి గురి చేశాయి. బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్ రంగాల సూచీలు అధికంగా అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

ప్రధాన కారణాలు..

అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు వర్ధమాన దేశాల మార్కెట్లపై పడింది. అమెరికా ఫ్యూచర్ మార్కెట్లు నష్టాలను చవి చూశాయి. అమెరికా కేంద్రంగా పని చేస్తున్న ఎస్‌విబి ఫైనాన్షియల్ గ్రూప్ సంక్షోభం అంచుకు చేరుకుందన్న వార్తలు అమెరికా బ్యాంకింగ్ స్టాక్స్‌ను తీవ్ర కలవరానికి గురి చేశాయి. ఆ బ్యాంక్ మార్కెట్ కాపిటలైజేషన్ 80 బిలియన్ డాలర్లు తుడుచుకుపెట్టుకుపోయింది. ఇది భారత బ్యాంకింగ్ స్టాక్స్‌పై ప్రభావం చూపింది. అదాని గ్రూపు కంపెనీల షేర్లు మిశ్రమంగా నమోదయ్యాయి. ప్రధానమైన అదాని ఎంటర్‌ప్రైజెస్ షేర్ 2.9 శాతం పతనమై 1,896.45కు దిగజారింది. అదాని విల్మర్ సూచీ 4.5 శాతం, ఎన్‌డిటివి 5 శాతం చొప్పున నష్టపోయాయి.

హవాలా డబ్బు దోపిడీ

- రూ.1.89 కోట్లు నగదు స్వాధీనం
- లోతుగా విచారణ : అనంతపురం ఎస్‌పి

ప్రజాశక్తి - అనంతపురం ప్రతినిధి

నిందితుల వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌పి

హవాలా డబ్బును తరలించే ముఠాలపై మాటువేసి దారి దోపిడీలకు పాల్పడే ఓ ముఠాను అనంతపురం జిల్లా పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. రూ.1.89 కోట్ల నగదును వారి నుంచి స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాకు సంబంధించిన వివరాలను ఎస్‌పి కె.ఫక్కీరప్ప అనంతపురం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. ఆయన వివరాల మేరకు.. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్రల్లో హవాలా డబ్బును ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించే సమయంలో దారిదోపిడీలకు పాల్పడే మోస్టువాంటెడ్ ముఠాగా కేరళకు చెందిన మురళీధరన్ ముఠా ఉంది. ఈ ముఠా అనంతపురం నుంచి బెంగళూరుకు వెళ్లే జాతీయ రహదారి 44పై రూ.38 లక్షలు దోపిడీకి పాల్పడినట్టు ఫిబ్రవరి 24న రాప్తాడు పోలీసు స్టేషన్‌లో కొంత మంది వ్యక్తులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై పోలీసులు దృష్టి సారించారు. గుత్తి టోల్‌గేట్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న శ్రీధర్ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. కేరళ రాష్ట్రం ఎర్నాకులం జిల్లా ఆలువవెస్ట గ్రామానికి చెందిన కొలంపురంబిల్ అబు నిసాద్, కొట్టాయం జిల్లా చెంగానమర్రికి చెందిన జాక్సన్ పిలిప్, అలప్పుజా జిల్లా వేలంకులంగర గ్రామానికి చెందిన కన్నన్, కాలికట్ జిల్లా ఓతావాత్ షమీంగా గుర్తించారు. వారిని విచారించగా ముఠా గుట్టురట్టు అయ్యింది. వారి నుంచి రూ.1.89 కోట్ల నగదు, రెండు కార్లు, ఐదు మొబైల్ ఫోన్లు, 13 నంబరు ప్లేట్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ ముఠాలో కీలకమైన శ్రీధరన్ ఆచూకీ లేదు. ఈ ముఠా గుట్టు తెలిశాక మరింత లోతుగా దర్యాప్తు చేపట్టేందుకు 25 బృందాలను ఏర్పాటు చేసినట్టు ఎస్‌పి తెలిపారు. పట్టుబడిన డబ్బులను ఆదాయపు పన్ను శాఖకు అప్పగిస్తున్నట్టు చెప్పారు.

పులి కూనలు రెండేళ్లపాటు తిరుపతి జూలోనే..!

ప్రజాశక్తి-తిరుపతి సిటి

నంద్యాల జిల్లాలో ఇటీవల లభ్యమైన నాలుగు పులి కూనలు రెండేళ్లపాటు తిరుపతి జూలోనే ఉంటాయని, తరువాత నంద్యాల ఫారెస్టులో వదులుతామని జూ పార్కు క్యూరేటర్ సెల్వ తెలిపారు. నంద్యాల జిల్లా గుమ్మడకుంట్ల-బి రిజర్వు ఫారెస్టు ప్రాంతంలోని ఎన్‌ఎస్‌ఆర్‌టిఆర్ గుమ్మడి పురం గ్రామం సమీపంలో 50 రోజుల వయస్సుగల నాలుగు పులిపిల్లలను ఫారెస్టు అధికారులు స్వాధీనం చేసుకొని జూకు తరలించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో స్థానిక జూపార్కు వద్ద శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాలుగు రోజులైనా తల్లిపులి జాడ తెలియకపోవడంతో పులిపిల్లలను సంరక్షించాల్సిందిగా సంబంధిత అధికారులు ఎస్‌వి జూకు అప్పగించారన్నారు. జూ వెటర్నరీ వైద్యుల పరివేక్షణలో వాటిని సంరక్షించి రెండు సంవత్సరాల తర్వాత తిరిగి వాటిని నంద్యాల ఫారెస్టులో వదిలిపెట్టనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆ పులి పిల్లలు ఆరోగ్యంగానే ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ హయత్, సుబాష్, డాక్టరు వెసలీ, డాక్టరు జుబేద పాల్గొన్నారు.

ఈ నెల 22, సెప్టెంబరు 18న బ్యాంకులకు సెలవు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉగాది సందర్భంగా ఈ నెల 22న, వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు 18న బ్యాంకులకు సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం-1881 ప్రకారం సెలవులను నోటిఫై చేస్తూ ఉత్తర్వులను సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిఒ 489ని ప్రభుత్వం విడుదల చేసింది.

18 ఏళ్ల తర్వాత ఐపిఒకు టాటా కంపెనీ

ముంబయి : టాటా గ్రూపు నుంచి 18 ఏళ్ళ తర్వాత ఓ కంపెనీ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు వస్తోంది. ఐపిఒ కోసం సెబీకి టాటా టెక్నలాజీస్ ప్రతిపాదన పత్రాలను సమర్పించింది. ఇందులోని టాటా మోటార్స్ సహా మరో ఇద్దరు ఇన్వెస్టర్లు 23.60 శాతం వాటాను విక్రయించనున్నారు. దీనికి సమానమయ్యే 95,708,984 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నారు. ఈ ఆఫర్‌లో భాగంగా టాటా మోటర్స్ లిమిటెడ్ 81,133,706 ఈక్విటీ షేర్లను, అల్ఫా టిసి హోల్డింగ్స్ పిటిఇ లిమిటెడ్ 9,716,853 ఈక్విటీ షేర్లను, టాటా క్యాపిటల్ గ్రోత్ ఫండ్ సంస్థ 4,858,425 ఈక్విటీ షేర్లను విక్రయించనున్నాయి. ఈ కంపెనీలకు టాటా టెక్నాలజీస్ పెయిడ్ అప్ షేర్ క్యాపిటల్‌లో వరుసగా 20 శాతం, 2.40శాతం, 1.20 శాతం చొప్పున వాటాలను అమ్మనున్నాయి. టాటా గ్రూపు చివరి సారిగా 2004లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌ను ఐపిఒకు తెచ్చింది. ఆ తర్వాత ఇప్పుడు టాటా టెక్నలాజీస్ ఇష్యూకు సిద్ధం అయ్యింది.

HDFC BANK
we understand your world

రిజిస్టర్డ్ ఆఫీస్: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబాయి-400013 మరియు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, 1వ అంతస్తు, I-తింక్ టెక్నో క్యాంపస్, కంజూర్ మార్గ్ (తూర్పు), ముంబాయి-400042 వద్ద ఉన్న రిటైల్ పోర్ట్ పోలీయో నిర్వహణగా దాని కార్యాలయం ఒకటి

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌కి తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించిన విక్రయ సమాచారం మరియు పబ్లిక్ నోటీసు.

హెచ్‌డిఎఫ్‌సి (బ్యాంకు) యొక్క దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకుకు తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విక్రయానికి సంబంధించి, రుణం/ఓవర్‌డ్రాఫ్ట్ స్వభావంలో క్రెడిట్ సౌకర్యాలను పొందడం కోసం దీని ద్వారా తెలియజేయబడుతుంది.
అంగీకరించిన లోన్ నిబంధనల ప్రకారం బకాయిలను తిరిగి చెల్లించడంలో రుణగ్రహీతల నిరంతర డీఫాల్ట్ కారణంగా, దిగువ రుణ ఖాతాలు అపరాధ స్థితిలో ఉన్నాయని బ్యాంకు ఈ రుణగ్రహీతలకు అనేక నోటీసులు జారీ చేసింది, దిగువ పేర్కొన్న తేదీలో తుది విక్రయ నోటీసుతో సహా, బ్యాంక్ ప్లెడ్జ్‌ను చేయించిన మరియు దిగువ ఖాతాలలో మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడానికి రుణగ్రహీతకు 7 రోజుల సమయం ఇచ్చింది. విఫలమైతే బ్యాంక్ ఈ విషయంలో తదుపరి నోటీసు జారీ చేయకుండా తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడానికి స్వేచ్ఛ ఉంటుంది. రుణగ్రహీతలు నిర్లక్ష్యానికి గురయ్యారు మరియు సరియైన చెల్లింపులు చేయడంలో విఫలమయ్యారు, కాబట్టి రుణ బప్పందం ప్రకారం బ్యాంకు తన హక్కులను వినియోగించుకోవడంలో ప్లెడ్జీగా రుణగ్రహీతల నుండి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలను రికవరీ చేయడానికి 18 మార్చి, 2023న లేదా ఆ తర్వాత సెక్యూరిటీలను విక్రయించడాని/పారవేయాలని నిర్ణయించింది. రుణగ్రహీతలు మార్జిన్ అవసరంలో మరింత లోపాన్ని సృష్టించడానికి స్టాక్ మార్కెట్‌లో అస్థిరత కారణంగా ఎప్పుడైనా తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మరింత పడిపోతే, ఈ విషయంలో తదుపరి నోటీసు లేకుండా బ్యాంకు తన అభీష్టానుసారం తాకట్టు పెట్టిన సెక్యూరిటీని క్యాలెండర్ రోజు ఒకటి (1) లోపు విక్రయిస్తుంది. రుణగ్రహీతలు ఏదైనా మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలను విక్రయించడం ద్వారా వచ్చిన మొత్తాన్ని సర్దుబాటు చేసిన తర్వాత బ్యాంకుకు బాధ్యత వహిస్తారు.

క్ర. సం	లోన్ ఎకౌంట్ నెం	రుణగ్రహీతల పేర్లు	అసాధారణ మొత్తం 12 జులై 2022 నాటికి	విక్రయ నోటీసు యొక్క తేదీ
1	XXXX1138	ఎ.దుర్గా ప్రసాద్	415,516.46	09-Mar-23
2	XXXX9640	భృగుమళ్ల పూర్ణచంద్రరావు	102,934.15	09-Mar-23
3	XXXX9570	ఎమ్.దేవకృప కనికరమ్మ	276,136.64	09-Mar-23

తేదీ: 11.03.2023,
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్.
సం/-
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and up to two days before the date of poll

Format C-1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) no.536 of 2011 (Public Interest Foundations & ORS. Vs. Union of India &Anr.)

Name and address of Candidate:**BOMMI ISRAEL**

Name of Political Party:**YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**
(Independent candidates should write "Independent" here)

Name of Election:**MEMBER OF LEGISLATIVE COUNCIL**

*Name of Constituency: **AMALAPURAM ASSEMBLY CONSTITUTENCYNo.44**

I **BOMMI ISRAEL** (Name of Candidate), a candidate for the above mentioned election; declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl.No	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JFCM COURT, AMALAPURAM	CRIME No.265/2016	Pending	U/s.341, 188, r/w. 143 IPC - Wrongful confinement
2	JFCM COURT, AMALAPURAM	CRIME No.134/2016	Pending	Sec. 7 of Criminal Law Amendment Act – Confinement and intimidation
3	JFCM COURT, AMALAPURAM	CRIME No. 158/2016 numbered as CC 759/2017	Pending	U/s. 354, 354(A), 354(B) 324 r/w.34 IPC – Outraging modesty of women and causing hurt

(B) Details about cases of conviction for criminal offences

S.No.	Name of Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLA's, mention the election concerned in place of name of constituency. **BOMMI ISRAEL**

విక్రయ నోటీసు
మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లోయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో)
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ సోమేశ్వర నిలయం, 1వ అంతస్తు, హౌ.నం.6-3-841/46(ఎస్ఆర్‌టి-45), సిఐబి కాలనీ, అమీర్‌పేట, హైదరాబాద్, తెలంగాణ-500016, ఇండియా.

ఇ-వేలం నోటీసు
దివాలా మరియు దివాలా కోడ్ 2016 కింద

వైడ్ ఆర్డర్ తేది 30 నవంబర్, 2018న గౌరవనీయులైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యూనల్, హైదరాబాద్ బెంచ్ నియమించిన లిక్విడేటర్ రంగారవు దొరడ్ల ద్వారా ఇ-వేలం ప్రక్రియ ద్వారా మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లోయ్స్ లిమిటెడ్ (లిక్విడేషన్ లో) ఆస్తుల విక్రయం కోసం నోటీసు
ఆసక్తిగల బిడ్డరు వేలం వివరాలను లో ఇ-వేలం వెబ్‌సైట్ **www.bankauctions.in** లో అప్‌లోడ్ చేసిన కంప్లీట్ ఇ-వేలం ప్రక్రియ డాక్యుమెంట్‌లో చూడవచ్చు. ఇ-వేలం ప్లాట్ ఫారం ద్వారా విక్రయం జరుగుతుంది (ప్రతి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో): **www.bankauctions.in**

వివరణ	విక్రయ పద్ధతి	తనిఖీ తేది	వేలం యొక్క తేది మరియు సమయం	రిజర్వు ధర (ఐఎన్ఆర్)	ఇఎమ్‌డి మొత్తం మరియు పత్రాల సమర్పణ గడువు	బిడ్ ఇంక్రిమెంటల్ విలువ
కంపెనీ మొత్తం	ప్రభావితం చేయు	05 ఏప్రిల్, 2023 కి లేదా ముందు	12th April, 2023 11.00 AM to 1.00 PM	Rs. 14.25 Crs	10 ఏప్రిల్, 2023 కి లేదా ముందు ఇఎమ్‌డి మొత్తం రూ.1.425 కోట్లు మరియు 25 మార్చి, 2023 కి లేదా ముందు పత్రాల సమర్పణ	Rs. 10 Lakhs

1. ఇఎమ్‌డి ని ఖాతాలోకి చెల్లింపు ద్వారా లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా డిపాజిట్ చేయవచ్చు.
2. ఇ-వేలం "ఎక్కడ ఉంది" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "ఏదైనా ఆధారం ఉంది" ద్వారా మాత్రమే.
3. ఆసక్తిగల దరఖాస్తుదారులు లో అందుబాటులో ఉన్న పూర్తి ఇ-వేలం ప్రక్రియ పత్రాన్ని సూచించవచ్చు లేదా లిక్విడేటర్‌కు ఇ మెయిల్ చేయవచ్చు.
4. లిక్విడేటర్ ఏ సమయంలోనైనా ఇ-వేలం యొక్క ఏదైనా నిబంధనలు మరియు షరతులను ఆమోదించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా సవరించడానికి హక్కు కలిగి ఉంటాడు. ఎటువంటి కారణాలు చూపకుండా బిడ్‌లలో దేనినైనా తిరస్కరించే హక్కు అతనికి ఉంది.
ఇ-వేలం వివరాల కొరకు, శ్రీ. సుబ్బారావు, ఫోన్ నం.8142000061, ఇ మెయిల్: **subbarao@bankauctions.in** లేదా లిక్విడేటర్ సంప్రదించవచ్చు.
ఆసక్తిగల బిడ్డర్లు పైన పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించి బిడ్‌ను సమర్పించవలసిందిగా అభ్యర్థించారు.

సం/- సిఏ రంగారావు దొరడ్ల,
లిక్విడేటర్,
మెసెర్స్. శ్రీ రామకృష్ణ అల్లోయ్స్ లిమిటెడ్ (లిక్విడేటర్‌లో)
ఐబిబిఐ రిజిస్ట్రేషన్ నం.: **IBBI/IPA-001/IP-P00363/2017-18/10621**
ఇ మెయిల్ ఐడి : **liquidator.srkal@gmail.com,** సంప్రదించాల్సిన నం.: **+91 9848025125**

తేది: 10.03.2023
ప్రదేశం: హైదరాబాద్

సంపాదకీయం

విపక్షాలపైనే..!

దేశవ్యాప్తంగా ఇప్పుడు ఒకటే చర్చ. చిన్నచిన్న అవినీతి, ఆర్థిక నేరాల కూపీ లాగుతున్నట్టు కనిపిస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), ఆదాయపన్ను విభాగం (ఐటి) సంస్థలకు ప్రపంచాన్నే విస్మయానికి గురిచేసిన అదానీ గ్రూప్ కుంభకోణాలు ఎందుకు కానరావడం లేదన్నది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆత్మీయ సన్నిహితుడైన గౌతమ్ అదానీ అక్రమాల కారణంగా దాదాపు రూ.13 లక్షల కోట్ల మదుపర్ల సొమ్ము ఆవిరైపోతే కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఎందుకు కానరావడం లేదు? చిన్నపాటి అవినీతినైనా తాము సహించబోమని పదేపదే వల్లించే మోడీ.. అదానీ బాగోతంపై ప్రపంచమంతా నిలదీస్తున్నా ఉలకడు..పలకడు! ఇప్పుడు ఢిల్లీ మద్యం కేసులో శరవేగంగా దర్యాప్తు సాగిస్తున్న సిబిఐ, ఇడి గతంలో అదానీకే చెందిన గుజరాత్ ముంద్రా పోర్టులో రూ.21 కోట్ల విలువైన హెరాయిన్ పట్టుబడితే ఒక్క కేసు కూడా నమోదు చేసింది లేదు. అటు చూసింది లేదు. నిన్నటికి నిన్న కర్ణాటకలో బిజెపి ఎమ్మెల్యే విరూపాక్షప్ప కుమారుడు రూ.40 లక్షల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయి..విజిలెన్స్ సోదాల్లో లెక్కాపత్రం లేని రూ.ఆరు కోట్ల నగదు పట్టుబడితే ఇడి పట్టించుకోవడం లేదు. ఈ కేసులో ఎ1 గా ఉన్న సదరు ఎమ్మెల్యే పరారరవ్వడం, అత్యంత వేగంగా ముందస్తు బెయిల్ మంజూరు కావడం, బాజాభజంత్రలతో బిజెపి ఘనస్వాగతం ఏర్పాటు చేయడం దేనికి సంకేతం? ధైర్యం చేసి కేసు కట్టిన విజిలెన్స్ అధికారులపై ముఖ్యమంత్రి ఎస్‌ఆర్ బొమ్మై ఆఘమేఘాల మీద బదిలీ వేటు వేసి కక్ష తీర్చుకున్నారు. బిజెపికి రాజకీయంగా ప్రత్యర్థులుగా ఉన్న ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదన్నట్టుగా దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పి వేధింపులకు గురిచేస్తూనేవుంది. బిజెపిలో చేరిపోతే సత్తిపూసలు..లేకపోతే సంకెళ్లు.. ఇది ఇప్పుడు దేశంలో నడుస్తున్న దర్యాప్తుల తీరు.

కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 124 సిబిఐ కేసుల్లో 118 మంది ప్రతిపక్షాల నాయకుల మీదనే నమోదయ్యాయి. 121 ఇడి కేసుల్లో 115 మంది ప్రతిపక్ష నేతలే నిందితులు. అంటే 95 శాతం మంది బిజెపి రాజకీయ ప్రత్యర్థులే. మనీల్యాండరింగ్ పేరిట ఎంపీలపై 51 కేసులు, ఎమ్మెల్యేలపై 71 కేసులు పెట్టారు. ఇవన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. కోర్టుల్లో ఇడి కేసులు నిలబడవు. కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), ఆదాయపన్ను విభాగం (ఐటి) కేంద్ర ప్రభుత్వ పంజరంలోని చిలకలన్నది పాత మాట. ఇప్పుడు అంతకు మించి..అని ఈ పరిణామాలు చెబుతున్నాయి.

కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉండాల్సిన ఈ సంస్థలు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ ఆడించే కీలుబొమ్మలుగా, తోలుబొమ్మలుగా మారిపోయాయి. పరిశ్రమించేతత్వం, నిష్పక్షపాతం, నిజాయితీ-నిబద్ధతతో కూడిన సమగ్రత తన లక్షణాలుగా సిబిఐ రాజముద్రలోనే ప్రకటించుకుంది. పౌర హక్కులు, మానవత్వం, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం లక్ష్యాలుగా చెప్పుకుంది. ఇడి అయితే మరింత మెరుగైన లక్షణాలతో.. సమగ్రత, జవాబుదారీతనం, అంకితభావం, నైపుణ్యం, నిష్పక్షపాతం అనే పంచసూత్రాలను మూల సూత్రాలుగా పేర్కొంటోంది. రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ ఆదర్శాలన్నీ ఇప్పుడు బిజెపి ఒత్తిళ్లకు బలైపోతున్నాయి. ఉదాత్తమైన ఈ లక్షణాలు వదిలేసి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ అధినేతలకు బంట్లుగా, ఏజెంట్లుగా దర్యాప్తు సంస్థలు గులాం గిరీ చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేయడమే.

ప్రఖ్యాత వినీత్ నారయణ్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుననుసరించి సిబిఐ, ఇడి అధినేతల పదవీకాలం రెండేళ్లు మాత్రమే ఉండేది. అయితే 2021 నవంబరులో దాన్ని ఐదేళ్లకు పొడిగిస్తూ మోడీ సర్కార్ ఆర్డినెన్స్ జారీ చేసింది. తరువాత షరా మాములుగా చట్టమైపోయింది. సుప్రీంకోర్టు చెప్పినా చట్టాన్ని తన చుట్టంగా మార్చుకుని మోడీ సర్కారు పాలన సాగిస్తోంది. ప్రజాస్వామ్య పరిరక్షణకు కేంద్ర దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా వ్యవహరించడం ఎంతో అవసరం. మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్యతతో ప్రజా ఉద్యమాలు సాగించాలి. అప్పుడే సర్కారు మెడలు వంచడం సాధ్యం.

మహనీయుల మాట



ఒక విషయాన్ని ఇతరులకు సులభంగా అర్థం అయ్యేలా వివరించలేకపోవడమంటే... నీకే ఆ విషయం పూర్తిగా అర్థం కానట్లు లెక్క.

- ఆల్బర్ట్ ఐన్‌స్టీన్

Albert Einstein

విద్యుత్ భారాలు-కేంద్ర ప్రభుత్వ విధానాలు

విశ్లేషణ

ఎం. వేణుగోపాలరావు

విద్యుత్ రంగంలో 1990 దశకంలో ప్రారంభించిన సంస్కరణలు అనేక మార్పులు, చేర్పులకు గురౌతూ వస్తున్నాయి. ఆ సంస్కరణలకు ప్రేరేపించినవారు వాటికి మద్దతు ఇస్తున్నారు. ప్రజలపై విద్యుత్ చార్జీల భారాలు వివిధ రూపాలలో పెరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలు ముఖ్యంగా విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) నష్టాలపాలవుతున్నాయి. విద్యుత్ రంగంలోకి ప్రైవేటు పెట్టుబడిదారులు పెద్దఎత్తున చొరబడటానికి, క్రమేణా విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు ఈ విధానాలు దారితీస్తున్నాయి. ఇందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ప్రధాన కారణం. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థల నిర్వహణలో లోపాలు, లోటుపాట్లు కొంతవరకు కారణమౌతున్నాయి. విద్యుత్ రంగ వ్యవహారాలను నియంత్రించేందుకు ఉద్దేశించిన నియంత్రణ కమిషన్లు, ట్రిబ్యునళ్లు వాటికి ఉన్న పరిమితులు, బలహీనతల రీత్యా ప్రభుత్వాల విధానాల పరిధికి లోబడి నియంత్రణ ప్రక్రియను చేపడుతున్న రీత్యా వినియోగదారుల విశాల ప్రయోజనాలను పరిరక్షించటంలో వాటి పాత్ర అతి పరిమితంగా ఉంది. చాలావరకు వాటి పాత్ర ప్రభుత్వాల నిర్ణయాలకనుగుణంగా తీసుకుంటున్న చర్యల క్రమబద్ధీకరణగా మారింది. రాజ్యంలోని అధికార అంగాలన్నీ పాలక వర్గాల ప్రయోజనాల కోసమే పనిచేస్తాయన్న లెనిన్ ఉద్ఘాటన లోని అనుభవసారం, వాస్తవికత ప్రతినిత్యం విద్యుత్ రంగంతో సహా వివిధ రంగాలలో ప్రస్ఫుటమౌతున్నది. అధికారంలోఉన్న వారికితోడు నయా-ఉదారవాద విధానాలకు, కార్పొరేట్ రంగ ప్రయోజనాలకు మద్దతుదార్లుగా వ్యవహరిస్తున్న మేధావులు, నిపుణులు, పాలకవర్గ మీడియా నిజాయితీ లేకుండా విశాల ప్రజాప్రయోజనాన్ని పట్టించుకోకుండా చేస్తున్న ఏకపక్ష ప్రచారం ప్రజలను మభ్యపెట్టడానికి దారితీస్తున్నది. విద్యుత్ చార్జీలను పెంచక తప్పదని, సామాన్య ప్రజానీకానికి ఇస్తున్న కొద్దిపాటి సబ్సిడీలను వ్యతిరేకిస్తూ అవే సమస్యలకు కారణమన్న రీతిలో ఊదరగొట్టుడు ప్రచారం చేసేవారు అలాంటి పరిస్థితికి దారితీస్తున్న ప్రభుత్వాల విధానాలను, చట్టాలను, నిర్ణయాలను, ఆచరణను ప్రశ్నించరు. వాటికి ప్రజానుకూల ప్రత్యామ్నాయాలను సూచించే ప్రయత్నం చేయరు.

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న, రాష్ట్రాలపై రుద్దుతున్న విధానాల సారాంశం కాకులను కొట్టి గద్దలకు వేయటమే. ప్రజలపై విపరీత భారాలను మోపుతూ, కార్పొరేట్ సంస్థల పబ్బం గడపటం తమ పబ్బం గడుపుకోవటం పాలకవర్గ నేతలకు నిత్యకృత్యంగా మారింది. ఫెడరల్ వ్యవస్థ స్ఫూర్తిని హరిస్తూ, రాష్ట్రాల హక్కులను, అధికారాలను కబళిస్తూ, మోడీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ విద్యుత్ విధానాలు, చట్టాలు, ఆదేశాల ప్రకారం ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్టులకు అనుమతులనిచ్చి, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పిపిఎ) చేసుకొంటున్న తీరు, అధిక పెట్టుబడి వ్యయం మోసాలు, లోపభూయిష్ట నిబంధనలు వినియోగదారులపై నివారించదగిన వేల కోట్ల రూపాయల భారాలను దీర్ఘకాలికంగా మోపటానికి దారితీస్తాయి. దేశంలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తరువాత ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను ఈ చేదు అనుభవాల పరంపర కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వాలు మారుతున్నా ఈ నష్టదాయక విధానాలు కొనసాగుతూనే ఉన్నాయి. నియంత్రణ కమిషన్ల రెగ్యులేషన్లు, ఉత్తర్వులు కూడా అనేక సందర్భాలలో అందుకు వీలు కల్పించేవిగా ఉన్నాయి. పార్టీలు వేరైనా, కొనసాగుతున్న ఈ ధోరణి పాలక వర్గాల వర్గస్వభావం కొంత హెచ్చుతగ్గులతో ఒకటేనని నిర్ధారిస్తున్నది. ఆ పార్టీలు పరస్పరం తీవ్ర విమర్శలు, నిందారోపణలు చేసుకుంటున్నా, ప్రజానుకూల ప్రత్యామ్నాయాలు సూచించవు.

డిస్కంలు వినియోగదారులకు విద్యుత్ సరఫరా చేసేందుకు అయ్యే మొత్తం ఖర్చులో దాదాపు 75 నుంచి 80 శాతం వరకు విద్యుత్ కొనుగోలు వ్యయమే. ఈ వ్యయం పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రధానంగా కారణమౌతున్నాయి. విద్యుత్ ఉత్పత్తికి వినియోగించే ఇంధనాలకయ్యే వ్యయం



కేంద్ర ప్రభుత్వ విద్యుత్ విధానాలు, చట్టాలు, ఆదేశాల ప్రకారం ప్రైవేటు విద్యుత్ ప్రాజెక్టులకు అనుమతులనిచ్చి, విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను (పిపిఎ) చేసుకొంటున్న తీరు, అధిక పెట్టుబడి వ్యయం మోసాలు, లోపభూయిష్ట నిబంధనలు వినియోగదారులపై నివారించదగిన వేల కోట్ల రూపాయల భారాలను దీర్ఘకాలికంగా మోపటానికి దారితీస్తాయి. దేశంలోను, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఆ తరువాత ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను ఈ చేదు అనుభవాల పరంపర కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వాలు మారుతున్నా ఈ నష్టదాయక విధానాలు కొనసాగుతూనే ఉన్నాయి. నియంత్రణ కమిషన్ల రెగ్యులేషన్లు, ఉత్తర్వులు కూడా అనేక సందర్భాలలో అందుకు వీలు కల్పించేవిగా ఉన్నాయి.

గణనీయంగా ఉంటుంది. ఈ వ్యయం పెరుగుదలని బట్టి అస్థిర చార్జీలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి. బొగ్గు, సహజ వాయువు వంటి ఇంధనాల ధరలను వాటి ఉత్పత్తి వ్యయం, న్యాయమైన లాభం ఆధారంగా నిర్ణయించాలి. కానీ, కేంద్ర నిర్హేతుక విధానాల వల్ల వాటి ధరలు చాలా అధికంగా ఉంటున్నాయి. ఈ ఇంధనాలను ఉత్పత్తి చేసి, విక్రయిస్తున్న సంస్థలకు వస్తున్న అధిక లాభాలు, ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్రానికి చెల్లిస్తున్న డివిడెండ్ల భారీ మొత్తాలు దీనిని నిర్ధారిస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పిన నాలుగు గ్యాస్ ఆధారిత ప్రైవేట్ విద్యుత్ ప్రాజెక్టులకు రిలయన్స్ సంస్థ కెజి బేసిన్ నుండి సహజ వాయువు సరఫరా నిలిపివేసింది. దీనితో అవి 2013 మార్చి నుంచి మూతబడ్డాయి. విద్యుత్ ఉత్పత్తి చేయకపోయినా డిస్కంలు ఈ ప్రాజెక్టులకు స్థిర చార్జీలను చెల్లించాలన్న వివాదాలు అనేక సంవత్సరాలుగా కొనసాగుతూ చివరకు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులలో ఉభయ తెలుగు రాష్ట్రాల డిస్కంలకు పిపిఎల ప్రకారం వాటాలున్నాయి. రిలయన్స్ సంస్థ కెజి బేసిన్‌లో సహజవాయువు ఉత్పత్తిని ప్రారంభించినా, కేంద్రం చేసిన కేటాయింపుల మేరకు ఈ ప్రాజెక్టులకు దానిని సరఫరా చేయాలని రిలయన్స్‌ను ఆదేశించకుండా స్వేచ్ఛా మార్కెట్‌లో వేలం ద్వారా విక్రయించుకునేందుకు మోడీ ప్రభుత్వం రిలయన్స్ సంస్థకు వీలు కల్పించింది. అనగా చట్టబద్ధమైన నల్లబజారు వ్యాపారానికి, విపరీత లాభార్జనకు వీలు కల్పించింది. ఆ పద్ధతిలో సహజ వాయువును కొని విద్యుత్ ఉత్పత్తి చేస్తే, విద్యుత్ కొనుగోలుకు విపరీతమైన ధరలను చెల్లించాల్సి వస్తుంది. జివికె నుంచి ఆంధ్రప్రదేశ్ డిస్కంలు కొనుగోలు చేసిన గ్యాస్ ఆధారిత విద్యుత్ యూనిట్ పరిస్థితి కూడా గ్యాస్ ధర విపరీతంగా పెరగడంతో ఉత్పత్తి చేయలేక అలాగే ఉంది. కెజి బేసిన్‌లో ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జిసి గ్యాస్ ఉత్పత్తి పెంచడానికి కేంద్రం అనుమతించడంలేదు. మరోవైపున ఓఎన్‌జిసి బావుల నుండి రిలయన్స్ దాదాపు రూ.30,000 కోట్ల విలువైన గ్యాస్‌ను అక్రమంగా తీసుకున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ (డిజిహెచ్) నిర్ధారించింది.

బొగ్గు ఆధారిత థర్మల్ విద్యుత్ వ్యయం విపరీతంగా పెరగడానికి కేంద్రం విధిస్తున్న రకరకాల పన్నులు మరో కారణం. బొగ్గు మూలధరపై రాయల్టీ 14 శాతం, జిఎస్‌టి 5 శాతం, గ్రీన్ ఎనర్జీ సెస్ టన్నుకు రూ.400, జాతీయ మైనింగ్ ఎక్స్‌ప్లొరేషన్ పన్ను, జిల్లా మినరల్ ఫౌండేషన్ చార్జి, పర్యావరణ్, వికాస్ ఉప్‌కార్ లెవీ...ఇలా ఎన్నో. డివిడెండ్లు, పన్నులు, సుంకాల రూపంలో కేంద్రం విపరీతంగా ఆదాయం పొందుతున్నా వినియోగదారులకు విద్యుత్ చార్జీల భారాలను తగ్గించడానికి ఎటువంటి సబ్సిడీని ఇవ్వటంలేదు.

ఆశ్రిత పెట్టుబడిదారుల, ప్రైవేటు వ్యాపారుల పబ్బం గడిపేందుకు కేంద్రం అనుసరిస్తున్న విధానాలు, విద్యుత్ వినియోగదారులపై అన్యాయంగా విపరీత భారాలను మోపుతున్నాయి. దేశంలో బొగ్గు గనుల సంస్థలకు సమృద్ధిగా నిధులు, యంత్రాలు, కార్మికశక్తి, బొగ్గు నిక్షేపాలు ఉన్నప్పటికి, దేశంలో బొగ్గుకు కృత్రిమంగా కొరత సృష్టిస్తున్నారు. దీనితో థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు కేంద్రం చేసిన కేటాయింపుల మేరకు బొగ్గు సరఫరా జరగక విద్యుత్ ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయి, విద్యుత్ కొరత ఏర్పడుతున్నది. విద్యుత్ ఉత్పత్తికి విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల ప్రైవేటు థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులపై ఒత్తిడి తెస్తూ ఆదేశాలను జారీచేస్తున్నది. ఇక్కడ అదానీ, టాటాల వంటి గుత్తపెట్టుబడిదారీ సంస్థల థర్మల్ ప్రాజెక్టులకు ఈ ఆదేశాలను వర్తింపజేయటం లేదు. మోడీ ప్రభుత్వం కోల్ ఇండియా లిమిటెడ్ ద్వారా ఆస్ట్రేలియాలోని అదానీ బొగ్గు గనుల నుంచి స్వదేశీ బొగ్గు ధరల కన్నా అనేక రెట్లు అధిక ధరలకు దిగుమతి చేయించి థర్మల్ విద్యుత్ కేంద్రాలకు అంటగట్టింది. దీనితో, విదేశీ బొగ్గుతో ఉత్పత్తి చేస్తే ప్రాజెక్టుల విద్యుత్ వ్యయం విపరీతంగా పెరిగింది. మరోపక్క, విద్యుత్ కొరతతో డిస్కంలు డిమాండ్ తీర్చేందుకు విద్యుత్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా చాలా అధిక ధరలకు విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నాయి. ఆ విధంగా ఒకపక్క ఆశ్రిత పెట్టుబడిదారుల, ప్రైవేట్ విద్యుత్ వ్యాపారుల పబ్బం గడుపుతూ, మరోపక్క వినియోగదారులపై విపరీత భారాలు మోపడానికి మోడీ ప్రభుత్వ విధానాలు దారితీస్తున్నాయి. ఉదాహరణకు 2021-22లో బొగ్గు కొరత వల్ల, ఆంధ్రప్రదేశ్ డిస్కంలకు విద్యుత్ సరఫరా చేసే ఎపిజెన్‌కో, కేంద్ర, ఎపిపిడిసిఎల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుల ఉత్పత్తి 10142.60 మిలియన్ యూనిట్ల మేరకు తగ్గిపోయింది. ఈ కారణాల వల్ల ఎపిఈఆర్‌సి అనుమతించిన 1316.80 ఎంయులకు మించి, డిస్కంలు 11773 ఎంయులను విద్యుత్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా అదనపు కొనుగోలు చేసి డిమాండ్ తీర్చాయి. ఇందుకు యూనిట్‌కు రూ.3.21 నుంచి రూ.9.42 వరకు డిస్కంలు చెల్లించాయి. మొత్తం రూ.6255.97 కోట్లు చెల్లించాయి. దీనివల్ల ఎపిఈఆర్‌సి అనుమతించిన దానికన్నా, 2021-22లో విద్యుత్ కొనుగోలు వ్యయం రూ. 3083 కోట్ల మేరకు పెరిగింది. 2021-22 సంవత్సరానికి ఇంధన విద్యుత్ కొనుగోలు ఖర్చు సర్దుబాటు (ఎఫ్‌పిపిసిఎ) కింద మూడు డిస్కంల వినియోగదారుల నుంచి అదనంగా రూ.3082.99 కోట్ల మేరకు వసూలు చేసుకునేందుకు అనుమతిస్తూ ఎపిఈఆర్‌సి ఈ నెల మొదటి తేదీన ఉత్తర్వు ఇచ్చింది.

పోటీ ఉంటుందని, విద్యుత్ చార్జీలు తగ్గుతాయని సంస్కరణల మద్దతుదారులు చేసిన వాదనలు డొల్ల అని కూడా రుజువయ్యింది. విద్యుత్ ఎక్స్ఛేంజ్‌ల ద్వారా వివిధ విద్యుత్ వ్యాపారులు పోటీపడి తక్కువ ధరకు విద్యుత్‌ను విక్రయించే పరిస్థితి లేకుండా పోయింది. విద్యుత్ వ్యాపారులంతా రింగ్‌గా ఏర్పడి కొనుగోలు దారులైన డిస్కంలు ఎంత ఎక్కువ రేటు ఇవ్వడానికి అంగీకరిస్తే వాటికి విద్యుత్ సరాఫరా చేసే విధానం అమలు జరుగుతున్నది. ఆ విధంగా విద్యుత్ ఎక్స్ఛేంజ్‌లు చట్టబద్ధ నల్లబజారు వ్యాపారానికి అడ్డాలుగా మారడానికి, కొరత పరిస్థితుల సాకుతో ధరలను విపరీతంగా పెంచడానికి మోడీ ప్రభుత్వం వీలు కల్పిస్తుంది. మార్కెట్లో ఆ విధంగా యూనిట్ విద్యుత్ ధర రూ.20కి మించి పెరిగాక, కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) యూనిట్‌కు రూ.12కు మించరాదన్న పరిమితి విధిస్తూ ఉత్తర్వు జారీ చేసింది. భారీగా ఎక్స్ఛేంజ్‌ల ద్వారా అధిక ధరలకు విద్యుత్ విక్రయాలు దీర్ఘకాలం పాటు జరిగాక జారీ చేసిన ఈ పరిమితి కూడా చాలా అధికమైనదే.

ఆరు శాతం వరకు విదేశీ బొగ్గును స్వదేశీ బొగ్గుతో కలిపి విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ గత జనవరిలో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. దీనికితోడు, వాటి అవసరాలలో 10 నుంచి 15 శాతం వరకు స్వదేశీ బొగ్గును రైలు-రోడ్డు-రైలు పద్ధతిలో రవాణా చేసుకోవాలని కూడా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్ రాష్ట్రాలను, ఎన్‌టిపిసిని ఆదేశించింది. దీనివల్ల బొగ్గు రవాణా ఖర్చులు, రైల్వే యార్డులు, షిప్‌యార్డులలో బొగ్గును దించటం, మళ్లీ ఎక్కించటం, తదితర అనవసర ఖర్చులు తడిచి మోపెడవుతున్నాయి. థర్మల్ విద్యుత్ చార్జీలు పెరుగుతాయి. ఆయా విద్యుత్ ఉత్పత్తి సంస్థలు వాటి ప్రాజెక్టులకు కేటాయించబడిన బొగ్గును సాధ్యమైన మేరకు త్వరితంగా, తక్కువ ఖర్చుతో రవాణా చేసుకునే మార్గాలను ఎంచుకోకుండా మోడీ ప్రభుత్వం ఈ తుగ్లక్ మార్గాన్ని ఎందుకు నిర్దేశించినట్లు? అదానీ హస్తగతమైన ఓడరేవులకు వ్యాపారం కోసం మోడీ ప్రభుత్వం ఈ తుగ్లక్ నిర్ణయం తీసుకుంది. తమ ఆదేశాన్ని పట్టించుకోకపోతే అవసరమైన రేల్వే వ్యాగన్లను బొగ్గు రవాణాకు కేటాయించబోమని కూడా కేంద్రం బెదిరించింది.

డిస్కంలు వినియోగదారులకు సరఫరా చేసే విద్యుత్‌లో కనీసం ఎంతశాతం మేరకు పునరుత్పత్తి అయ్యే విద్యుత్‌ను (సౌర, పవన ఇతర సంప్రదాయేతర విద్యుత్) కొనుగోలు చేసితీరాలో కేంద్రం నిర్దేశిస్తున్నది. విద్యుత్ నియంత్రణ కమిషన్‌లు ఇందుకు రెన్యువబుల్ పవర్ పర్చేజ్ ఆబ్లిగేషన్ (ఆర్‌పిపిఒ) ఉత్తర్వులను జారీ చేస్తున్నాయి. అధికంగా ఉన్న ఆ కనీస శాతానికి మించి కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్ఇ కొనుగోలుకు డిస్కంలతో దీర్ఘకాలిక పిపిఎలు చేయిస్తున్నాయి. వీటికి కమిషన్లు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేస్తున్నాయి. ఎన్‌టిపిసికి చెందిన వ్యాపార విభాగం ఎన్‌వివిఎల్, సెకీ వంటి సంస్థల ద్వారా ఆశ్రిత పెట్టుబడిదారుల సౌరవిద్యుత్ ప్రాజెక్టుల నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయించి రాష్ట్రాల డిస్కంలకు కేంద్రం అమ్మిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ స్వార్థ ప్రయోజనాలకు ఆ విద్యుత్ కొనుగోలుకు దీర్ఘకాలిక పిపిఎలు చేయించి, కమిషన్ల ఆమోదం పొందుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుమ్మక్కుతో ఇలా అవసరానికి మించి విచక్షణారహితంగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేయిస్తున్నందున వినియోగదారులపై భారాలు పడుతున్నాయి. ఆర్ఇని తప్పని సరిగా కొనుగోలు చేసితీరాలన్న నిబంధన వల్ల, అది అవసరం లేకపోయినా కొనితీరేందుకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గించాలని ఆదేశించి ఆ ప్రాజెక్టులకు ఆ మేరకు స్థిర చార్జీలను డిస్కంలు చెల్లించాల్సి వస్తుంది. ఆ విధంగా అవసరంలేని ఆర్ఇ కొనుగోలుకు అధిక చార్జీలు చెల్లిస్తూ, మరోపక్క థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు ఉత్పత్తి తగ్గించినందుకు స్థిర చార్జీల చెల్లింపు రూపంలో వినియోగదారులపై రెండు విధాలుగా భారాలు మోపుతున్నాయి. ఆర్ఇ పీక్ డిమాండ్‌ను తీర్చలేదు గనుక, ఒక పక్క భారీగా మిగులు విద్యుత్ ఉన్నా డిస్కంలు ఎక్స్ఛేంజ్‌ల ద్వారా అధిక ధరలకు అదనంగా విద్యుత్ కొనుగోలు చేయాల్సి వస్తున్నది. ఆర్ఇ కొనుగోలువల్ల తమకు ఏడాదికి రూ.5000 కోట్లకుపైగా నష్టం వాటిల్లుతున్నదని ఆర్ఇ కొనుగోలు కోసమే తగ్గిస్తున్న ఉత్పత్తిలో 90 నుంచి 95 శాతం మేరకు థర్మల్ విద్యుత్ ఉంటున్నదని ఎ.పి డిస్కంలు పలుమార్లు ఎపిఇఆర్‌సికి నివేదించాయి. 2023-24 సంవత్సరానికి డిస్కంలు ప్రతిపాదించిన విద్యుత్ అవసరంలో ఆర్ఇ లభ్యత 15349.94 ఎంయు 19 శాతం అవుతుంది. అదే సంవత్సరానికి 12,469 ఎంయు మిగులు విద్యుత్ లభ్యతను చూపుతూ ఇంత ఆర్ఇని అనవసరంగా కొనటం వల్ల వినియోగదారులపై నివారించదగిన భారాలు పైన వివరించిన విధంగా పడుతూనే ఉంటాయి. ఇలాంటి భారాలన్నీ విద్యుత్ చార్జీల పెంపు, ఎఫ్‌పిపిసిఎ చార్జీల రూపంలో పడుతున్నాయి. వచ్చే మూడేళ్లలో ప్రతి ఏటా సెప్టెంబరు మాసం నుంచి మొత్తం 17,00 ఎంయు సౌరవిద్యుత్తును రాజస్థాన్ లోని అదానీ ప్రాజెక్టుల నుంచి సెకీ ద్వారా కొనుగోలు చేసే ఒప్పందాలు అమలులోకి వస్తే ఆర్ఇ లభ్యత అవసరానికి మించి విపరీతంగా పెరిగి వినియోగదారులపై ఇంకా భారాలు పెరుగుతాయి.

/వ్యాసకర్త విద్యుత్ రంగ నిపుణులు/

మండలి ఎన్నికలలో ప్రభుత్వ విధానాలను తిప్పికొడదాం

వ్యాఖ్య

షేక్ సాబ్జి

రాష్ట్రంలో ఐదు ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ స్థానాలకు శాసనమండలి ఎన్నికల వేడి తారాస్థాయికి చేరింది. ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఓటర్లుగా ఉన్న స్థానం నుండి ఉన్నత విద్యావంతులు ఓటర్లుగా ఉన్న స్థానాల నుండి మేధావులు శాసనమండలికి ఎన్నికైతే సమాజ ప్రయోజనాల కోసం చట్టాలు చేయడంలో మంచి సలహాలు సూచనలు ఇచ్చే అవకాశం ఉంటుందనేది రాజ్యాంగ నిర్మాతల భావన. సాధారణంగా శాసనమండలి టీచర్, గ్రాడ్యుయేట్ ఎన్నికలు రాజకీయాలకు అతీతంగా జరగాల్సి ఉంది. కొంచెం అటు ఇటుగా ఇప్పటి వరకు అదేవిధంగా జరిగాయి.

2007లో శాసనమండలి సభ్యులుగా ఎన్నికైన ఏడుగురు సభ్యులు చుక్కా రామయ్య చైర్మన్‌గా, డి. రామిరెడ్డి ఫ్లోర్ లీడర్‌గా ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) ఏర్పడి శాసనమండలిలో నిర్మాణాత్మకమైన పాత్ర పోషించారు. అటు అధికారపక్షం వైపునకు గాని, ప్రతిపక్షం వైపునకు కానీ ఒరిగి పోకుండా నికరంగా ప్రజల పక్షాన నిలబడి అనేక ప్రజా సమస్యలను సభలో లేవనెత్తి అధికార ప్రతిపక్ష నాయకుల మన్ననలను కూడా పొందటమే కాకుండా మధ్యతరగతి వర్గంలో పిడిఎఫ్ ఒక విశిష్ట స్థానం పొందింది. సభలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, యువ, విద్యార్థి, మహిళ, చిరుద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, బడుగు బలహీన వర్గాల వాణిని బలంగా వినిపించడంలో పిడిఎఫ్ నిర్మాణాత్మకమైన పాత్ర పోషించింది. బయట ఆయా వర్గాల పోరాటాలకు పిడిఎఫ్ అండగా నిలిచింది. తమకు వచ్చే ఎలవెన్సులను సైతం ప్రజా ఉద్యమాలకు వినియోగించే సంస్కృతి పిడిఎఫ్ శాసనమండలి సభ్యులది. రాష్ట్రం విడిపోయిన తర్వాత విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ఆరుగురు శాసనమండలి సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం శాసన మండలిలో ఐదుగురు పిడిఎఫ్ సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో శాసనమండలి టీచర్, గ్రాడ్యుయేట్ స్థానాలకు జరుగుతున్న ఐదు స్థానాల్లోనూ పిడిఎఫ్ అభ్యర్థులు రంగంలో ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నడూ లేని విధంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులను వైసిపి ప్రభుత్వం తీవ్రమైన వేధింపులకు గురిచేస్తున్నది. జగన్మోహన్‌రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలు అయ్యాయి.

పతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి పోస్టులు భర్తీ చేస్తామని జాబ్ లెస్ క్యాలెండర్‌గా మార్చి నిరుద్యోగులకు నిట్టూర్పే మిగిల్చారు. కాంట్రాక్టర్లకు లక్ష కోట్ల రూపాయలకు పైగా బిల్లుల చెల్లింపులు పెండింగ్‌లో ఉంచారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇంత అస్తవ్యస్త పాలన రాష్ట్రంలో ఎన్నడూ చూసిన చరిత్ర లేదు. పైగా ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండం అని ముఖ్యమంత్రి అనడంతో గ్రాడ్యుయేట్, టీచర్ ఎన్నికలలో ఏ విధంగానైనా గెలవాలని అన్ని అడ్డదారులు తొక్కుతున్నారు. పొరపాటున గెలిస్తే తమ పరిపాలనకు మేధావులు, ఉపాధ్యాయుల ఆమోదం ఉందని గొప్పలు చెప్పుకునే అవకాశం ఉంది. అందుకు అవకాశం ఇవ్వకుండా మేధావులైన ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు తమకు ఉన్న ప్రిఫరెన్షియల్ ఓట్లు అన్నిటిని వినియోగించుకోవడం మంచిది.

అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రికి అవగాహన లేక హామీ ఇచ్చారని చెప్పి గ్యారెంటీ పెన్షన్ స్కీమ్ తెస్తామని అంటున్నారు. 2021 జనవరిలో ఇచ్చిన డిఎ జీవోలు 30 నెలల బకాయిలను మూడు వాయిదాలలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలో చెల్లిస్తామని రెండేళ్లయినా నేటికీ చెల్లింపులు జరగలేదు. పైగా ఇవ్వని డిఎ అరియర్లకు ఇన్‌కమ్ టాక్స్ కూడా చెల్లించారు. ఈ ప్రభుత్వం ఇచ్చిన జీవోలను ఈ ప్రభుత్వమే అమలు చేయని పరిస్థితుల్లో రాబోయే ప్రభుత్వాలు అమలు చేస్తాయని గ్యారెంటీ ఏమీ లేదు. కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేస్తామన్న ప్రభుత్వ హామీ కూడా అమలుకు నోచుకోలేదు. ఇచ్చిన డిఎల బకాయిల చెల్లింపు లేదు. కొత్త డిఎలు సంక్రాంతికి ఇస్తామంటున్నారు కానీ...ఏ సంక్రాంతికో చెప్పడం లేదు. ఉద్యోగులు 11వ పిఆర్‌సి వేతనాల అమలు కోసం నియమించిన ఆశుతోష్ మిశ్రా కమిటీ రిపోర్టును కూడా బయట పెట్టకుండా ఇష్టారాజ్యంగా రివర్స్ పిఆర్‌సి ఏకపక్షంగా అమలు చేశారు. ఉద్యోగులలో ఉన్న అసంతృప్తి 2012 ఫిబ్రవరి 3వ తేదీన ఉవ్వెత్తున ఎగసి విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్డులో లక్షమంది కదం తొక్కితే ఉద్యోగ సంఘ నాయకులను నయానో భయానో దారికి తెచ్చుకుని ఆశించిన ఫలితం రాకుండా చేసింది. చివరికి ఉద్యోగులు దాచుకున్న పిఎఫ్, ఏపీజిఎల్‌ఐ సొమ్మును సైతం కైంకర్యం చేసి రుణాలు, ఫైనల్ పేమెంట్లు చెల్లించకుండా సంవత్సర కాలంగా మూడు వేల కోట్ల రూపాయలు పెండింగ్‌లో పెట్టింది.

డిఎ మరియు సరెండర్ లీవ్ బకాయిలు రూ.ఐదు వేల కోట్ల చెల్లింపులు నిలిపివేసింది. ఇవి చాలవన్నట్లు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆకస్మిక పర్యటనలతో తీవ్ర భయాందోళనలకు గురి చేస్తున్నారు. పైగా ఉపాధ్యాయులను ప్రశాంతంగా పాఠశాలలో పాఠాలు చెప్పనీయకుండా నాడు-నేడు పనుల పర్యవేక్షణ, వివిధ ప్రభుత్వ పథకాల అమలు, బాత్రూమ్‌ల మెయింటెనెన్స్, బియ్యం, కోడిగుడ్లు, చిక్కీలు, బ్యాగులు, బూట్లు, సాక్స్, బెల్టులు పంపిణీ యాప్‌లలో అప్‌లోడ్ చేయటం, డౌన్‌లోడ్ చేయడం, దఫదఫాలుగా వచ్చే పుస్తకాలు, జె.వి.కె కిట్లు మండల కేంద్రాల నుండి తీసుకు రావడం, పంచడం అక్విటెన్సులు తయారు చేయడం వంటి బోధనేతర విధులలో సతమతం అవుతున్నారు. 11వ పిఆర్‌సి అరియర్లు రూ.5000 కోట్లు చెల్లించే విషయం ఊసే ఎత్తటం లేదు. కనీసం ఒకటవ తేదీ జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ ఒత్తిడి నేపథ్యంలో ఉపాధ్యాయులు తీవ్ర అనారోగ్యం బారిన పడుతున్నారు. తరగతి గదిలోనే గుండెపోటుతో మరణిస్తున్న సంఘటనలు చూస్తున్నాం. తూర్పుగోదావరి జిల్లాలో ఒక హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన దురదృష్టకరం.

పాఠశాల విద్యలో సంస్కరణల పేరుతో వేలాది పాఠశాలల మూసివేతకు, 50 వేల ఉపాధ్యాయ పోస్టులకు మంగళం పాడటానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విద్యాశాఖలో 50,677 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నాలుగు లక్షల మంది బిఇడి, డిఇడి చేసి డిఎస్‌సి కోసం ఎదురుచూస్తున్నారు. 2,46,000 పైగా ఉద్యోగ ఖాళీలు ఉన్నాయి. వీటిని భర్తీ చేసే ఉద్దేశమే కనిపించడం లేదు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి పోస్టులు భర్తీ చేస్తామని జాబ్ లెస్ క్యాలెండర్‌గా మార్చి నిరుద్యోగులకు నిట్టూర్పే మిగిల్చారు. కాంట్రాక్టర్లకు లక్ష కోట్ల రూపాయలకు పైగా బిల్లుల చెల్లింపులు పెండింగ్‌లో ఉంచారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. ఇంత అస్తవ్యస్త పాలన రాష్ట్రంలో ఎన్నడూ చూసిన చరిత్ర లేదు. పైగా ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండం అని ముఖ్యమంత్రి అనడంతో గ్రాడ్యుయేట్, టీచర్ ఎన్నికలలో ఏ విధంగానైనా గెలవాలని అన్ని అడ్డదారులు తొక్కుతున్నారు. పొరపాటున గెలిస్తే తమ పరిపాలనకు మేధావులు, ఉపాధ్యాయుల ఆమోదం ఉందని గొప్పలు చెప్పుకునే అవకాశం ఉంది. అందుకు అవకాశం ఇవ్వకుండా మేధావులైన ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్లు తమకు ఉన్న ప్రిఫరెన్షియల్ ఓట్లు అన్నిటిని వినియోగించుకోవడం మంచిది. ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బృహత్తరమైన బాధ్యత మేధావులైన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యావంతులు అందరిపైన ఉన్నది. ప్రభుత్వ విధానాలను ఓడించి ఉద్యమ అభ్యర్థులకు పట్టం కట్టి ఉద్యమాలకు ఊపిరి పోద్దాం.

/ వ్యాసకర్త పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు /

ఎస్‌ఎఫ్‌ఐ ఆందోళనపై
బెంగాల్ పోలీసుల జులుం

- విద్యార్థి నేతలపై లాఠీచార్జి, అరెస్టులు

కొల్‌కతా : నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, విద్యార్థి ఎన్నికలు నిర్వహించాలనే ప్రధాన డిమాండ్లతో బెంగాల్‌లో ఎస్‌ఎఫ్‌ఐ నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంపై టిఎంసి ప్రభుత్వం అణచివేతకు పాల్పడింది. పోలీసులను వినియోగించి లాఠీచార్జి చేసి, అరెస్టులకు దిగింది. శాంతియుతంగా సాగుతున్న పాదయాత్రపై పోలీసులు విరుచుకుపడ్డారు. నాయకులతో పాటు అనేక మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల పాశవిక చర్యను ఎస్‌ఎఫ్‌ఐ తీవ్రంగా ఖండించింది. డ్రాప్ అవుట్లను నిరోధించాలని, బాల్య వివాహాలు, మహిళల అక్రమ రవాణాను అరికట్టాలని, పాఠశాలలు పున:ప్రారంభించాలని, విద్యార్థి సంఘాల ఎన్నికలను పునరుద్ధరించాలని, అవినీతిని అంతం చేయాలనే డిమాండ్లతో ఎస్‌ఎఫ్‌ఐ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమిటీ శుక్రవారం విధాన సభ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా విధానసభకు విద్యార్థులు పాదయాత్రను శాంతియుతంగా నిర్వహించారు. ఎస్‌ఎఫ్‌ఐ ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్, జాయింట్ సెక్రెటరీ దీప్సితా ధర్, రాష్ట్ర కార్యదర్శి సృజన్ భట్టాచార్య, రాష్ట్ర అధ్యక్షులు ప్రతికూర్ రెహమాన్‌ను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు, ఇతర విద్యార్థులను కూడా పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల దాడిని, అరెస్టులను ఎస్‌ఎఫ్‌ఐ తీవ్రంగా ఖండించింది. విద్యార్థుల హక్కుల కోసం ఎస్‌ఎఫ్‌ఐ పోరాడుతూనే ఉంటుందని, అణిచివేత చర్యలకు ఎస్‌ఎఫ్‌ఐ లొంగదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి గుర్తు చేసింది. టిఎంసి ప్రభుత్వం పాల్పడుతున్న అణిచివేత, ప్రజావ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా స్వరం వినిపించాలని ప్రజాస్వామ్యవాదులకు ఎస్‌ఎఫ్‌ఐ పిలుపునిచ్చింది.

విద్యార్థిని బలవంతంగా జీపులోకి లాగుతున్న పోలీసులు

బల్లంకి సచివాలయంలో ఒక్కరే!

ప్రజాశక్తి-వేపాడ (విజయనగరం)

విజయనగరం జిల్లా వేపాడ మండలంలో బల్లంకి గ్రామ సచివాలయంలో 11 మంది ఉద్యోగులకు గాను శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఒక్కరే దర్శనమిచ్చారు. వెల్ఫేర్ అసిస్టెంట్ ఒక్కరే విధులు నిర్వర్తిస్తూ కనిపించారు. మిగతా సిబ్బంది గురించి వెల్ఫేర్ అసిస్టెంట్‌ను ఆరాతీస్తే, పొంతనలేని సమాధానాలు చెప్పడం గమనార్హం. గతం నుంచీ ఇదే పరిస్థితి. సమయపాలన పాటించి విధులకు సక్రమంగా హాజరుకావాలని మండల స్థాయి నుంచి జిల్లా అధికారుల వరకు చెబుతున్నారు. కానీ అవేవీ ఇక్కడి ఉద్యోగులకు పట్టడం లేదు. సచివాలయ సిబ్బంది పనితీరుపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకుని సిబ్బంది కార్యాలయానికి సక్రమంగా హాజరయ్యేలా చూడాలని కోరుతున్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

- సెంచూరియన్ యూనివర్సిటీ విసి జిఎస్ఎన్ రాజు

ప్రజాశక్తి-నెల్లిమర్ల (విజయనగరం)

మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సెంచూరియన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు అన్నారు. శుక్రవారం సెంచూరియన్ యూనివర్సిటీలో అంతర్ విశ్వ విద్యాలయాల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ నెల 13వ తేదీ వరకు వివిధ రకాల క్రీడా పోటీలు ఉంటాయన్నారు. ఎక్కువ బంగారు పతకాలు సాధించిన వారికి అదనంగా తాను రూ.ఐదు వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తానని ప్రకటించారు. అనంతరం 100 మీటర్ల పరుగు పోటీలను ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం
ఇంటిలిజెన్స్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు

ఆర్‌సి.నం.1227/స్టోర్స్/ఎస్2/2023, టెండర్ ఐడి: 599471, తేది: 09.03.2023
ఎండ్యూరెన్స్ ట్రైనింగ్ పరికరాలు మరియు లైఫ్ ఫిట్‌నెస్ యాక్టివేట్ సిరీస్ మరియు ఇతర పరికరాల కొరకు ఇ-ప్లాట్‌ఫారం ద్వారా ఎ.పి., విజయవాడ, ఇంటిలిజెన్స్ శాఖ వద్ద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. ప్రీ-క్వాలిఫికేషన్ బిడ్స్ ప్రారంభ తేది: 15.03.2023న ఉ.11.30 గం. టెండర్లు www.eprocurement.ap.gov.in వెబ్‌సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చును.

సం/- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,
ఇంటిలిజెన్స్ డిపార్ట్‌మెంట్, ఎ.పి., విజయవాడ.
DIPRNo:8048/CL/ADVT/1/1/2021-22

CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)
केंद्रीय पेट्रोरसायन अभियांत्रिकी एवं प्रौद्योगिकी संस्थान (सिपेट)
CENTRE FOR SKILLING AND TECHNICAL SUPPORT (CSTS)
(Department of Chemicals & Petrochemicals)
Ministry of Chemicals & Fertilizers, Govt. of India
Survey No.: 377, Surampalli Village, Gannavaram Mandal,
Vijayawada Krishna Dist. - 521 212
E- Mail: Vijayawada@cipet.gov.in website: www.cipet.gov.in

Advt. No.: CIPET/CSTS/VJA/SOS/2022-23/05
Re-Corrigendum for SALE OF SCRAP at CIPET: CSTS, VIJAYAWADA
Central Institute of Petrochemicals Engineering & Technology (CIPET), Center for Skilling and Technical Support (CSTS), Vijayawada - a premier National Institution invites E-Tender for Sale of Scrap i.e. **MS Scrap, Brass Wire, Woven Sack bags, HDPE Pipes, PVC Pipes & Fittings, Other Plastic Scrap and Paper Scrap.**
Further to the advertisement No.: Advt. No.:CIPET/CSTS/VJA/SOS/2022-23/05, dated:10.02.2023, released by this office, the last date has been extended till 15.03.2023, Up to 05:00P.M.
Any corrigendum/addendum shall be displayed only in the website of CIPET. All the bidders are informed to regularly visit the website for any updations.
For further clarifications, please contact 9840406117.
Joint Director &Head reserves right to accept or reject any/ all tenders without assigning any reasons thereof.
Sd/- Joint Director & Head

మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయము: మహీంద్రా టవర్స్, పి.కే.కుర్నే చౌక్, వర్లి, ముంబాయి-400 018
రీజనల్ కార్యాలయము మరియు బ్రాంచి కార్యాలయము : ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008

స్వాధీనతా ప్రకటన
(స్థిర ఆస్తి కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు - 2002 యొక్క రూలు 8(1) చూడండి

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్టు 2002 (54/2002) పరిధిలో మెసర్స్ మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇప్పటి నుండి "MRHFL"గా సూచితమైనది). సాధన హౌస్, 4వ అంతస్తు, మహీంద్రా టవర్స్, పి.కె. కర్నేచౌక్, వర్లీ, ముంబాయి-400018, మహారాష్ట్ర - ఇండియా వద్ద తమ బ్రాంచి కార్యాలయం మరియు రీజనల్ ఆఫీస్ : ఇంటి నెం.54-1/2డి, 4వ అంతస్తు, శ్రీ సూర్య ప్రీమియర్, వెటర్నరీ కాలనీ, గుణదల, ఎన్‌హెచ్-5 రోడ్డు, విజయవాడ-520008 వద్ద కలిగియున్న సంస్థ అధీకృత అధికారిగా క్రింది సంతకందారు, సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్సు-2002 రూలు 3తో కూడిన 13(12) విభాగం క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు/ **అమృతాల రవికుమార్ (రుణగ్రహీత) (మరణించిన అమృతాల రవికుమార్ యొక్క న్యాయ వారసులు అందరూ) అమృతాల శ్యామల వాణి (సహ-రుణగ్రహీత)/ (హామీదారు)** లను నోటీసులో తెలిపిన **రూ.23,99,353.00 (ఇరవై మూడు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)** సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 దినములలోగా చెల్లించవలసినదిగా డిమాండ్ నోటీసు తేది **28 డిసెంబర్ 2022** జారీ చేసినారు. లోను అగ్రిమెంట్ నెం.**XSEMVJW01114158/1484606.**
పైన తెలిపిన రుణగ్రహీత మరియు న్యాయ వారసులు సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనారు, కనుక పైన తెలిపిన రుణగ్రహీతలు మరియు న్యాయ వారసులు యావన్మంది ప్రజానీకమునకు తెలియచేయునది ఏమనగా సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు యొక్క 8వ రూలుతో కూడిన సదరుచట్టం 13వ విభాగం (4)వ ఉపవిభాగం పరిధిలో సంక్రమించిన అధికారాలతో దిగువ వివరించిన ఆస్తిని క్రింది సంతకందారు **06 మార్చి 2023**న స్వాధీన పరచుకొనినారు.
ప్రత్యేకంగా పైన తెలిపిన రుణగ్రహీతలను మరియు న్యాయ వారసులు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు అట్టి లావాదేవీలు **రూ.23,99,353.00 (ఇరవై మూడు లక్షల తొంభై తొమ్మిది వేల మూడు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే)** మరియు అందుపై వడ్డీ చెల్లింపునకు లోబడి మాత్రమే నిర్వర్తించవలెను.
చట్టంలోని 13వ విభాగం (8)వ ఉపవిభాగం పరిధిలో సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు రుణగ్రహీతకు మరియు న్యాయ వారసులకు తగిన సమయం లభించునని సూచించటమైనది.

స్థిర ఆస్తి వివరణ
చిన అవుటపల్లి గ్రామం & గ్రామ పంచాయతీ, గన్నవరం మండలం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521286. సమీప డోర్ నంబర్ 1/43, R.S.నెం.107 సబ్ డివిజన్ తర్వాత R.S.నెం.107/2, 96.8 చదరపు గజాల విస్తీర్ణం లేదా 80.934 చ.మీ.లు, 1486 చ.అ.ల ఇంటికి సరిహద్దులు: **తూర్పు :** పెండెం కాంతమ్మ గారి స్థలం, **పడమర :** చల్లా కృపావతి గారి స్థలం, **ఉత్తరం:** ఉమ్మడి మార్గం, **దక్షిణం :** ఉమ్మడి మార్గం

ప్రదేశం: విజయవాడ
తేది: 06-03-2023
అధీకృత అధికారి
మహీంద్రా రూరల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
ఎస్.ఎ.ఎఫ్, గొల్లపూడి బ్రాంచి (10571), వన్ సెంటర్, గొల్లపూడి, విజయవాడ, ఎపి - 521 225. ఫోన్ : 0866-2414909

ఈ-వేలం అమ్మకం ప్రకటన
సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జిలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, భౌతికంగా స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది" ప్రాతిపదిన** దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతల నుండి రావలసిన **బకాయి మొత్తము ది. 01-06-2016 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 20,03,068 /- (అక్షరాలా ఇరవై లక్షల మూడు వేల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే)** మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్ఎఎఫ్ గొల్లపూడి (10571) బ్రాంచి వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 28-03-2023**న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. **బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది, రిజర్వు ధర మరియు ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.**

ఋణగ్రహీత వివరములు : 1) శ్రీ బోడ వెంకన్నబాబు, తండ్రి : రాధాకృష్ణమూర్తి, డి.నెం. 8-10-7, ఫ్లాట్ నెం. 7, ఫ్లాట్ నెం. టి-9, 3వ అంతస్తు, హర్షిత మెగా టవర్స్, గొల్లపూడి, విజయవాడ, కృష్ణా జిల్లా-521225. **2) శ్రీమతి సత్యవతి బోడ (కో అప్లికెంట్),** 10-93/ఎ, సారాకొట్టు సెంటర్, భీమయ్య రైస్ మిల్ వీధి, గొల్లపూడి, విజయవాడ రూరల్, కృష్ణా జిల్లా - 521225. **3) కోటా వెంకట సత్యనారాయణ (కో ఆబ్లిగెంట్),** తండ్రి : వీర రాఘవయ్య, డి.నెం. 1-4-208/2ఎ, ఆర్.టి.సి. వర్క్‌షాపు గేటు ఎదురు, భవానీపురం, విజయవాడ, కృష్ణా జిల్లా-521225. **4) బోడ కిషోర్ (కో ఆబ్లిగెంట్),** తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 10-93ఎ, భీమయ్య రైస్ మిల్ , గొల్లపూడి, విజయవాడ, కృష్ణా జిల్లా - 521225

స్థిరాస్తి వివరములు
సెక్యూరిటీ డాక్యుమెంట్ నెం. 5262/2016 తేది : 10-10-2012
శ్రీ బోడా వెంకన్నబాబు గారి పేరిట గొల్లపూడి, స్వాతి విద్యానికేతన్ ప్రక్కన, సర్వే నెం. 540/1 నందు 862.68 చ॥గ॥ల విస్తీర్ణంలోని అవిభక్త వాటా 33.00 చ॥గ॥లలో గల హర్షిత మెగా టవర్స్ నందు ఫ్లాట్ నెం. టి -9. అపార్ట్‌మెంట్‌కి **హద్దులు : ఉత్తరం :** శూన్యాకాశము, **దక్షిణం :** ఫ్లాట్ నెం. టి-8, **పడమర :** కామన్ కారిడార్. **తూర్పు :** శూన్యాకాశము. **ఆస్తికి హద్దులు : ఉత్తరం :** వడ్లమూడి వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **దక్షిణం :** వడ్లమూడి వెంకటేశ్వరరావు గారి ఆస్తి, **పడమర :** వి. రమేష్, రాఘువ, టి. సాంబశివరావు గారి ఆస్తి, **తూర్పు :** పంచాయితీ రోడ్డు.

రిజర్వుధర (రూ.) : 24,00,000/- ధరావత్తు ధర (రూ.) : రూ. 2,40,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in** నందు చూడగలరు. **బ్రాంచి మేనేజర్** శ్రీ అమిత్ కుమార్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం పైన పేర్కొన్న తేది నందు అధీకృత అధికారి **మొబైల్ నెం. 9569022909, Mail ID: ubin0810576@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 03-03-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.
టి-టెండర్ నోటీసు నం.: డిఆర్ఎమ్/వర్క్స్/ బిజెడ్ఎ/06/2023 తేది: 09.03.2023
PUB/0233

భారత రాష్ట్రపతి మరియు దిగువసంతకందారుల తరపున దిగువ పేర్కొన్న పనుల కోసం వివరించిన తేదీ వ్యతిరేకంగా ప్రతిదానికి 15.00గం. వరకు ఇ-టెండర్‌లు ఆహ్వానించడమైనది.

క్ర.సం.: 1 టెండర్ నం.: ఇ-09-ఈస్ట్-బిజెడ్ఎ-2023 పని పేరు: ఎల్‌సి వద్ద భీమవరం మరియు మోటూరు స్టేషన్ల మధ్య ఎత్తు గేజ్‌ల ప్రమాణీకరణ మరియు విజయవాడ వద్ద బల్బ్ మరియు బల్బ్ మరియు డి క్యాబిన్ మధ్య 2 సంఖ్యలు. టెండర్ విలువ (రూ.): 1,78,62,717/-, ఇఎమ్‌డి (రూ.): 2,39,300/- - పూర్తి కాలం: 6(ఆరు) నెలలు, ముగింపు తేది: 31.03.2023

క్ర.సం.:2 టెండర్ నం.: ఇ-10-ఈస్ట్-బిజెడ్ఎ-2023 పని పేరు: విజయవాడ: 60 పడకల ఆర్‌పిఎఫ్ బ్యారక్స్ ప్రతిపాదిత నిర్మాణం. (ఆర్‌విఎన్‌ఎల్ ఫండ్స్). టెండర్ విలువ (రూ.) : 77,92,146/-, ఇఎమ్‌డి (రూ.) : 1,55,900/-, పూర్తి కాలం : 9 (తొమ్మిది) నెలలు, ముగింపు తేది: 22.03.2023

క్ర.సం.: 3 టెండర్ నం.: ఇ-11-ఈస్ట్-బిజెడ్ఎ-2023, పని పేరు: విజయవాడ డివిజన్: విజయవాడ డివిజన్‌లో రెండేళ్లపాటు అల్ట్రా లోపాలను గుర్తించే పరికరాల ద్వారా రైలు/వెల్డ్/ఎస్ఇజె/స్విచ్ టెస్టింగ్ కు సంబంధించి అనుబంధ పనులు చేపట్టడం. టెండర్ విలువ (రూ.) : 4,77,22,297/-, ఇఎమ్‌డి (రూ.) : 3,88,600/- పూర్తి కాలం: 24 (ఇరవై నాలుగు) నెలలు, ముగింపు తేది: 22.03.2023

క్ర.సం.:.4 టెండర్ నం.: ఇ-12-బిజెడ్ఎ-2023, పని పేరు: విజయవాడ- ఎస్ఎస్ఇ/వర్క్స్/బిజెడ్ఎ సెక్షన్ లో ఇఎల్ఎస్/బిజెడ్ఎ వద్ద ఎమ్ఎల్ బై, హెచ్ఎల్ బై, ఎల్ఎల్ బై వద్ద గుట్టెర్లకు మరమ్మత్తులు. టెండర్ విలువ (రూ.) :35,54,663/-, ఇ.ఎమ్.డి (రూ.) : 71,100/-, పూర్తి కాలం: 6 (ఆరు) నెలలు, ముగింపు తేది: 22.03.2023

క్ర.సం.: 5 టెండర్ నం.: ఇ-04-సెంట్రల్-బిజెడ్ఎ-2023 పని పేరు: ఎస్‌డబ్ల్యు-1) బిజెడ్ఎ డివిజన్: డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ అధికార పరిధి యొక్క సబ్ డివిజన్ ఎడిఇఎన్/బిపిపి లో ఎస్ఎస్ఇ/పి.వే/బిపిపి సెక్షన్‌లో 341.28-342.95 కి.మీ. నుండి టిఆర్ఆర్ (పి)-1.67 కి.మీ. పై యుపి లైన్. ఎస్‌డబ్ల్యు-2) బిజెడ్ఎ డివిజన్: డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ అధికార పరిధి యొక్క ఎడిఇఎన్/బిపిపి సబ్ డివిజన్ లో ఎస్ఎస్ఇ/పి.వే/బిపిపి సెక్షన్‌లో 343-344.71 కి.మీ. నుండి టిఆర్ఆర్(పి)-1.71 కి.మీ.పై యుపి లైన్. ఎస్‌డబ్ల్యు-3) బిజెడ్ఎ డివిజన్: డిఇఎన్/సెంట్రల్/బిజెడ్ఎ అధికార పరిధి యొక్క ఎడిఇఎన్/ఇఇ సబ్ డివిజన్‌లో 8యుపి, 25 యుపి, 95 యుపి, 57 యుపి, 147 డిఎన్-టిఆర్ఆర్ (పి)-1.363 కిమి పై మేజర్ బ్రిడ్జిలు. టెండర్ విలువ (రూ.): 57,19,562/-, ఇ.ఎమ్.డి (రూ.) : 1,14,400/-, పూర్తి కాలం: 6 (ఆరు) నెలలు, ముగింపు తేది: 28.03.2023

క్ర.సం.: 6 టెండర్ నం.: ఇ-04-సౌత్-బిజెడ్ఎ-2023 పని పేరు: ఎస్ఆర్. డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ అధికార పరిధిలో ఎడిఇఎన్/ఓజిఎల్ సబ్ డివిజన్‌లో ఉన్న వివిధ లోకేషన్స్ వద్ద 6.622 కి.మీ.పొడవు ((ట్రిప్లింగ్/డబ్లింగ్ సెక్షన్‌లో ట్రాఫిక్‌ని మళ్లించడం ద్వారా నిరంతరంగా సాగేటటువంటి బ్లాంకెటింగ్ మెటీరియల్‌తో టిఎఫ్‌టిఆర్) బలహీనమైన నిర్మాణం యొక్క పునరావాసం (పూర్తి/పురోగతిలో ఉంది) జిడిఆర్-బిజెడ్ఎ (డిఎన్)=6.622 కి.మీ. టెండర్ విలువ (రూ.): 7,86,86,286/-, ఇ.ఎమ్.డి (రూ.) : 5,43,400/- పూర్తి కాలం : 12 (పన్నెండు) నెలలు, ముగింపు తేది: 31.03.2023

క్ర.సం.: 7 టెండర్ నం.: ఇ-05-సౌత్-బిజెడ్ఎ-2023 పని పేరు: ఎస్‌డబ్ల్యు-1 : ఎస్ఆర్. డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ అధికార పరిధిలో యార్డ్ లైన్లు మరియు వివిధ ప్రదేశాల వద్ద బ్రిడ్జిలు టిఆర్ఆర్ (పి)-1.600 కిమీ. ఎస్ డబ్ల్యు-2 : ఎస్ఆర్. డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ అధికార పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/ఓజిఎల్ సెక్షన్‌లో టిఆర్ఆర్ (పి)-1.921 కిమీ. ఎస్‌డబ్ల్యు-3 : ఎడిఇఎన్/ఎన్ఎల్ఆర్ సబ్ డివిజన్ లో ఎస్ఎస్ఇ/పి.వే/ఎన్ఎల్ఆర్ సెక్షన్‌లో డిఎన్ లైన్‌లో టిఎఫ్ఆర్ : 3.063 కిమీ. (అన్నీ ఫిట్టింగులు). ఎస్ డబ్ల్యు-4 : ఎడిఇఎన్/ఎన్ఎల్ఆర్ సబ్ డివిజన్ మరియు ఎడిఇఎన్/ఓజిఎల్ యొక్క ఎస్ఎస్ఇ/పి.వే/బిటిటిఆర్ మరియు ఎస్ఎస్ఇ/పి.వే/కెవిజెడ్ లో 75 సంఖ్యల గ్లూడ్ జాయింట్ పునరద్దరణ. ఎస్‌డబ్ల్యు-5 : ఎస్ఆర్. డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ అధికార పరిధిలో ఎస్ఎస్ఇ/పి.వే/ఎన్ఎల్ఆర్, బిటిటిఆర్ వద్ద వంతెన విధానాలను బలోపేతం చేయడం. టెండర్ విలువ (రూ.) : 1,15,27,958/-, ఇ.ఎమ్.డి (రూ.): 2,07,600/-, పూర్తి కాలం: 6 (ఆరు) నెలలు, ముగింపు తేది: 31.03.2023

క్ర.సం.: 8 టెండర్ నం.: ఇ-06-సౌత్-బిజెడ్ఎ-2023 పని పేరు : ఎస్ఆర్. డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ అధికార పరిధిలో ఎడిఇఎన్/ఓజిఎల్ సబ్ డివిజన్‌లో వివిధ ప్రదేశాల వద్ద 8.686 కిమీ. పొడవు (ట్రిప్లింగ్/డబ్లింగ్ సెక్షన్‌లో ట్రాఫిక్‌ని మళ్లించడం ద్వారా నిరంతరంగా సాగేటటువంటి బ్లాంకెటింగ్ మెటీరియల్‌తో టిఎఫ్‌టిఆర్) బలహీనమైన నిర్మాణం యొక్క పునరావాసం (పూర్తి/పురోగతిలో ఉంది) జిడిఆర్-బిజెడ్ఎ (డిఎన్)=8.686 కిమీ. టెండర్ విలువ (రూ.): 9,76,94,767/-, ఇ.ఎమ్.డి (రూ.) : 6,38,500/-, పూర్తి కాలం : 12 (పన్నెండు) నెలలు, ముగింపు తేది: 31.03.2023

క్ర.సం.: 9 టెండర్ నం.: ఇ-07-సౌత్-బిజెడ్ఎ-2023 పని పేరు: బిజెడ్ఎ-జిడిఆర్ సెక్షన్-ఓజిఎల్ సబ్ డివిజన్: ఎస్ఆర్. డిఇఎన్/సౌత్/బిజెడ్ఎ అధికార పరిధిలో 24 నెలల కాలం కొరకు ఎస్ఎస్ఇ/డబ్ల్యు/ఓజిఎల్ సెక్షన్‌లో ఓజిఎల్ వద్ద కాలనీలు మరియు స్టేషన్ కు పోర్టబుల్ (సాఫ్ట్) త్రాగునీటి సరఫరా. టెండర్ విలువ (రూ.) : 1,87,16,750/-, ఇ.ఎమ్.డి. (రూ.): 2,43,600/- పూర్తి కాలం : 24 (ఇరవై నాలుగు) నెలలు, ముగింపు తేది : 31.03.2023

ముగింపు తేదికి ముందు ఏవైనా టెండర్ మార్పులు/ఏవైనా సవరణ కొరకు భావి టెండర్లు వెబ్‌సైట్ www.ireps.gov.in ని సందర్శించాలని ఆహ్వానిస్తున్నారు.
డివిజనల్ రైల్వే మేనేజర్, (వర్క్స్), విజయవాడ

ఇ-టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)
PUB/0234
భారత రాష్ట్రపతి తరపున సిఏఓ (నిర్మాణము), ద.మ.రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పని కొరకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.నం.: 1. నిట్ నం.: 03-సిఏఓ-సి-ఎన్‌సి-2023 తేది: 03.03.2023. **పని పేరు:** ఎస్‌సిఆర్ కన్‌స్ట్రక్షన్ ఆర్గనైజేషన్- కంబైన్డ్ లెంత్ 942 కి.మీ. (స్పీడ్ పొటెన్షియల్ 220కి.మీ.గంటకు వరకు) కొరకు విశాఖపట్నం మరియు విజయవాడ-విజయవాడ-కర్నూలు టౌన్ రూటు పై కొత్త రైల్వే లైన్ కొరకు ప్రిలిమినరీ ఇంజినీరింగ్ కం ట్రాఫిక్ సర్వే (పిఇటిఎస్) నిర్వహించుట. **అంచనా ధర (రూ):** 2,70,73,080.00 **ధరావత్తు (రూ):** 2,85,400.00 **పూర్తిచేయు కాలవ్యవధి:** 06 (ఆరు) నెలలు **తెరుచు తేది:** 27.03.2023న 15:00గం.లు.

1) బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్ https://ireps.gov.in ను లాగిన్‌చేయండి.
2) టెండరుదారులు వారి ఆఫర్లను టెండరు దాఖలుచేయు కాలవ్యవధిలో ఏదైతే టెండరు ముగింపుకు ముందు పదిహేను రోజులులోగా ఆన్‌లైన్ ద్వారా దాఖలుచేయవలెను.
3) టెండరుదారులు ఏవేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతాయి)లను టెండరు దాఖలుచేయు కాలవ్యవధి ప్రారంభ తేదీ వరకు వీక్షించవచ్చును.
చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నిర్మాణము/సికింద్రాబాద్

ఇ-టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)
PUB/0235
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ విధానంలో ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. నిట్ నం.: సి/ఇ.29/టిఆర్‌డి/ఎస్‌సి/27/2022-2023. **పని పేరు:** టెండరు నం. సి/ఇ.29/టిఆర్‌డి/ఎస్‌సి/27/2022-2023 తేది: 09.03.2023. 1.ఇప్పగుడ వద్ద కొత్త ఎస్ఎస్‌పి ఏర్పాటుచేయుట ద్వారా సబ్-సెక్షనింగ్ సిస్టమ్ యొక్క ఆగ్మెంటేషన్. 2. ఎస్‌సి డివిజన్ పై టిఎస్ఎస్ వద్ద గ్యాంట్రీ అరేంజిమెంట్ యొక్క ఆగ్మెంటేషన్. **అంచనా ధర (రూ):** 2,61,25,317.24. **పూర్తిచేయు కాలవ్యవధి:** 180 రోజులు. **ముగింపు తేది:** 31.03.2023న 15:00గం.లు.

1) బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్: https://ireps.gov.in ను లాగిన్‌చేయండి.
2) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్ పరిగణించబడవు.
3) ఆసక్తిగల టెండరుదారులందరు టెండరు ఫారం ధర & ధరావత్తును ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించవలెను.
4) రైల్వే ఏ కారణం చూపకుండానే టెండరును రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు.
5) ఆసక్తిగల టెండరుదారులందరు జిఎస్‌టిన్ గుర్తింపు నం.లు పొంది మరియు వారి ఆఫర్లతోపాటు దాఖలుచేయవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
6) టెండరుదారు ఏవేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతుంది)ను టెండరు దాఖలుచేయు కాలవ్యవధి ప్రారంభ తేదీ వరకు వీక్షించవచ్చును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, టిఆర్‌డి, సికింద్రాబాద్

ఇ-టెండరు ఆహ్వానిత ప్రకటన (https://ireps.gov.in ద్వారా)
PUB/0236
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు టెండరింగ్ యొక్క సింగిల్ ప్యాకెట్ విధానంలో ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. నిట్ నం.: సి/ఇ.29/టిఆర్‌డి/ఎస్‌సి/28/2022-2023. **పని పేరు:** టెండరు నం. సి/ఇ.29/టిఆర్‌డి/ఎస్‌సి/28/2022-2023. తేది: 09.03.2023. 1. టిఎస్ఎస్ & ఎస్‌సి డివిజన్‌లో ఎస్ఎస్‌పి/ఎస్‌పి వద్ద స్విచ్ గేర్స్ యొక్క ఆగ్మెంటేషన్. 2. స్విచ్చింగ్ స్టేషన్స్ వద్ద ఎర్తింగ్ సిస్టమ్స్ యొక్క ఆగ్మెంటేషన్. **అంచనా ధర:** రూ. 3,39,81,392.58 **పూర్తిచేయు కాలవ్యవధి:** 180 రోజులు. **ముగింపు తేది:** 31.03.2023న 15:00గం.లు.

1) బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కొరకు, దయచేసి వెబ్‌సైట్: https://ireps.gov.in ను లాగిన్‌చేయండి.
2) టెండరుదారులు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్ పరిగణించబడవు.
3) ఆసక్తిగల టెండరుదారులందరు టెండరు ఫారం ధర & ధరావత్తును ఆన్‌లైన్ చెల్లింపుల ద్వారా మాత్రమే చెల్లించవలెను.
4) రైల్వే ఏ కారణం చూపకుండానే టెండరును రద్దుచేయు అధికారాలు కలిగియుంటారు.
5) ఆసక్తిగల టెండరుదారులందరు జిఎస్‌టిన్ గుర్తింపు నం.లు పొంది మరియు వారి ఆఫర్లతోపాటు దాఖలుచేయవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.
6) టెండరుదారు ఏవేని సవరణ (ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతుంది)ను టెండరు దాఖలుచేయు కాలవ్యవధి ప్రారంభ తేదీ వరకు వీక్షించవచ్చును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, టిఆర్‌డి, సికింద్రాబాద్

టెండరు ప్రకటన నం.23-సిడబ్ల్యుఎంఎల్‌జిడిఎస్-ఇటి-2022-23 తేది: 04.03.2023
PUB/0237
భారత రాష్ట్రపతి తరపున సిడబ్ల్యుఎం/ఎల్‌జిడిఎస్ వారు వ్యవహరిస్తు టెండరు నం.23-సిడబ్ల్యుఎంఎల్‌జిడిఎస్-ఇటి-2022-23 పై ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు. ముగింపు తేది: 03.04.2023. బిడ్డరుదారులు ముగింపు తేది& సమయం వరకు మాత్రమే వారి ఒరిజినల్/రివైజ్డ్ బిడ్స్‌ను దాఖలుచేయ ఆస్కారం కలిగియుంటారు. ఈ టెండరు కొరకు మాన్యువల్ ఆఫర్లు పరిగణించబడవు, మరియు ఏవేని అట్టి మాన్యువల్ ఆఫర్ స్వీకరించిన చెల్లనేరవు.
కాంట్రాక్టర్లు టెండరు పత్రం ధర మరియు ధరావత్తును నెట్ బ్యాంకింగ్, డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు మొ॥ వంటి ఐఆర్ఇపిఎస్ పోర్టల్ పై ఆన్‌లైన్ చెల్లింపుల విధానం ద్వారా మాత్రమే చెల్లించవలెను, డిమాండ్ డ్రాఫ్టు, బ్యాంకర్స్ చెక్కు, డిపాజిట్ సరీదులు, ఎఫ్‌డిఆర్‌లు ద్వారా మాన్యువల్ చెల్లింపులు అనుమతించబడవు.

క్ర.నం.: 1. టెండరు నం.: 23-సిడబ్ల్యుఎంఎల్‌జిడిఎస్-ఇటి-2022-23 తేది: 04.03.2023. **పని వివరణ:** క్యారేజి వర్క్‌షాపు, లాలాగూడ, సికింద్రాబాద్ వద్ద అందుబాటులోగల నాణ్యమైన ముగ్గురు వ్యక్తులలో వివిధ తయారీల ఎలక్ట్రో మాగ్నెటిక్ క్రాక్ డిటెక్టర్స్ కొరకు ఎఎంసి. **అంచనా ధర:** రూ.6,58,400/- (రూపాయలు ఆరు లక్షల యాభై ఎనిమిది వేల నాలుగు వందలు మాత్రమే) **(ధరావత్తు) (రూ):** 13,200/- (పదమూడు వేల రెండు వందలు మాత్రమే) **పూర్తిచేయు కాలవ్యవధి:** 24 నెలలు. **ముగింపు తేది:** 03.04.2023

వెబ్‌సైట్ వివరాలు: **www.ireps.gov.in**
టెండరు యొక్క పూర్తి వివరాలు ఎక్కడైతే నోటీసు బోర్డు వద్ద చూడవచ్చును: **చీఫ్ వర్క్‌షాపు మేనేజర్, క్యారేజి వర్క్‌షాపు, లాలాగూడ, సికింద్రాబాద్-500017 వారి కార్యాలయం.**
తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు (టెండరు పత్రంలో లభించును) మరియు టెండరు పత్రాల డౌన్‌లోడింగ్, సవరణ కొరకు, దయచేసి మా వెబ్‌సైట్ https://www.ireps.gov.in/ ను దర్శించవచ్చును.
చీఫ్ వర్క్‌షాపు మేనేజర్, సిడబ్ల్యుఎస్, లాలాగూడ, సికింద్రాబాద్

ఇ-టెండరు ప్రకటన నం.: ఎస్& టి/ 06/2023 తేది: 09.03.2023
PUB/0238
భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజనల్ సిగ్నల్& టెలికమ్యూనికేషన్ ఇంజినీర్ (మెయింటెనెన్స్), దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్ వారు దిగువ పని కొరకు 03.04.2023న 15:00గం.ల వరకు ఇ-టెండర్లు (ఓపెన్)ను ఆహ్వానిస్తున్నారు.

టెండరు నం.: 01-ఎస్ఎన్‌టి-06-2023. **పని వివరణ (సిగ్నల్& టెలికం పని):** డిఎల్ఎస్/జిటిఎల్ & జివై వద్ద ఎస్ఎల్ఎంఎం యొక్క ఇంప్లిమెంటేషన్ కొరకు మౌలికసదుపాయాల అసెస్మెంట్ కొరకు ఎస్& టి పనులు. **ప్రకటించిన పని యొక్క టెండరు విలువ (రూ):** 17,72,045.30, **ధరావత్తు (రూ):** 35,500/-, **పూర్తిచేయు కాలవ్యవధి:** 06 నెలలు.

ఆఫర్ యొక్క వ్యాలిడిటీ తెరుచు తేది నుండి 45 రోజులు ఉండాలి. ఒకవేళ అవసరమైనచో పై టెండరు ప్రకటన కొరకు సవరణ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతుంది. తదుపరి టెండరు షరతులు/వివరాల కొరకు మరియు టెండరు పత్రం యొక్క డౌన్‌లోడింగ్ కొరకు, దయచేసి వెబ్‌సైట్. www.ireps.gov.in ను దర్శించండి.
సీనియర్ డివిజనల్ సిగ్నల్& టెలికం ఇంజినీర్, (ఎం), గుంతకల్
A0339

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
OMKARA ASSETS RECONSTRUCTION Pvt. Ltd.
నమోదిత కార్యాలయం: 9, ఎమ్.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెంషన్, తిరుపూరు-641607. ఫోన్: 0421-2221144కార్పొరేట్ ఆఫీస్: సి/515, కనికియ జిల్లియోన్, ఎల్‌బిఎస్ రోడ్డు జంక్షన్ మరియు సిఎస్‌టి రోడ్డు బికెసి అనెక్స్, ఎక్యూనోక్స్ వద్ద, కుర్లా (వెస్ట్), ముంబై-400070. టెలి : 022-26544000

అనుబంధం-4-ఎ (రూల్ 8(6) నిబంధనను చూడండి)
స్థిరాస్తి మరియు చరాస్తి యొక్క విక్రయం కొరకు ఇ-వేలం కొరకు పబ్లిక్ నోటీసు

ఇ-వేలం తేది: 17-ఏప్రిల్ 2023

సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నిబంధనను చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయ నోటీసు.రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు మరియు ప్రత్యేకంగా సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అనగా.. **ఓంకార అసెట్స్ రికన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఎఆర్‌పిఎల్)** యొక్క అధీకృత అధికారిగా, కంపెనీ అనునది కంపెనీల చట్టం, 1956 యొక్క నియమాల క్రింద ఇన్‌కార్పొరేట్‌చేయబడినది మరియు ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ("ది సర్ఫేసీ యాక్ట్, 2002") యొక్క సెక్షన్ 3 క్రింద అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీగా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ)తో నమోదుచేసుకొని ఉన్నది, దాని సిఐఎన్ నం.: **U67100TZ2014PTC020363** కలిగియుండి మరియు దాని రిజిస్టర్డు ఆఫీసు: **9, ఎం.పి.నగర్, 1వ వీధి, కొంగు నగర్ ఎక్స్‌టెన్షన్, తిరుపూర్-641607** మరియు కార్పొరేట్ ఆఫీసు: **సి/515, కనాకియా జిల్లాయిన్, ఎల్‌బిఎస్ రోడ్ మరియు సిఎస్‌టి రోడ్ యొక్క జంక్షన్, బికెసి అనెక్స్, ఇక్వినోక్స్ దగ్గర, కుర్ల (వెస్ట్), ముంబయి-400070** వద్ద కలిగియుండి, ఓంకార పిఎస్ 26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంతో వ్యవహరిస్తూ, అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది 30.09.2021 ఆధారంగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 5 క్రింద ఐఆర్ఇపి క్రెడిట్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఆర్ఇపి) నుండి క్రింది సెక్యూరిటీస్‌తో దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/తాకట్టుదారులు/హామీదారుల పూర్తి బకాయి యొక్క అన్ని హక్కులు, టైటిల్స్& వడ్డీని ప్లస్ దానిపై వాస్తవ వడ్డీ/రియలైజ్డ్ వడ్డీతో ట్రస్ట్ సేకరిస్తుంది.
తదుపరి, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఆధీకృత అధికారి ద్వారా సెక్యూర్డ్ అసెట్(లు) స్వాధీనం చేసుకోబడ్డాయి. రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావల్సిన క్రింద వివరించిన బకాయిల రికవరీ కొరకు పేర్కొనబడిన ఆస్తు(లు) "ఎక్కడ ఉందో అలాగే" "ఉన్నట్లే" మరియు "ఏదైనా ఉంది" ప్రాతిపదికన క్రింద వివరించిన తేదీలో విక్రయించబడతాయి. రిజర్వు ధర, ధరావత్తు మొత్తం డిపాజిట్ (ఇఎమ్‌డి) మరియు ఇతర వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.:

రుణగ్రహీతలు/హామీదారుల పేరు	బకాయి మొత్తం రూ.లో		డిమాండ్ నోటీసు తేది
1. బ్రంహేశ్వరరావు యల్లమండ తిరివీది (రుణగ్రహీత) 2. హిమబిందు తిరివీది (సహ రుణగ్రహీత)	31.07.2021 నాటికి రూ.23,31,557/- తో తదుపరి ఒప్పంద వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు ఇతర ఖర్చులు.31.07.2021 నాటికి రూ.23,31,557/- తో తదుపరి ఒప్పంద వడ్డీ మరియు చెల్లింపు తేదీ వరకు ఇతర ఖర్చులు.		22-04-2022 / స్వాధీనత తేది: 23-08-2022
స్థిరాస్తి వివరణ	**రిజర్వు ధర**	**ఇఎమ్‌డి**	**ఇంక్రిమెంటల్ ధర**
డో.నం.4-8-306/2, డో.నం.226, కొరిటిపాడు, టౌన్ సర్వే నం.335-బ్లాక్ నం.6 పాత ఎమ్‌పిఎన్ నం.1 పాత మూల్యాంకనం నం.7297/డి, కొత్త మూల్యాంకనం నం.37073, గుంటూరు, మున్సిపల్ పరిధి, గుంటూరు-522005. మొత్తం కొలిచే : 94 చ.గజాలు.	Rs. 40,53,000/-	Rs. 4,05,300/-	Rs. 40,000/-
తనిఖీ తేది మరియు సమయం	Date : 11.04.2023, Time : 1 : 00 A.M 4:00 P.M.		
వేలం తేది మరియు సమయం	Date: 17.04.2023, Time: 03:00 P.M 05:00 P.M.		
బిడ్ ఫారం సమర్పణ మరియు ఇఎమ్‌డి చెల్లింపు కొరకు చివరి తేది	Date: 15.04.2023, up to 06:00 P.M		

1. ఇఎమ్‌డిని డిపాజిట్ చేసిన మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ని సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొదలైన వాటిలో సహాయం అవసరమయ్యే ఉద్దేశించిన బిడ్డర్లు, ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ మెసర్స్. సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టెలి హెల్ప్‌లైన్ : +91-7291981124/25/26, హెల్ప్‌లైన్ ఇ మెయిల్ ఐడి : **support@bankeauctions.com** లేదా శ్రీ. హరీష్ గౌడ, మొబైల్:95945 97555 ఇ మెయిల్- **hareesh.gowda@c1india.com/maharashtra@c1india.com.** ని సంప్రదించవచ్చు.
2. ఆస్తి షెడ్యూల్ యొక్క తనిఖీ ఆస్తికి సంబంధించిన ఏవైనా ప్రశ్నలకు ఆసక్తిగల వ్యక్తులు ఆధీకృత అధికారి: వందన రాయ్ (మొబైల్-9324 406 281) ఇ మెయిల్ : **vandana.rai@omkaraarc.com** వద్ద లేదా పైన వివరించిన చిరునామాలో పని రోజులలో ఆఫీసు వేళలో సంప్రదించగలరు.
విక్రయం యొక్క నియమాలు మరియు షరతుల వివరాల కొరకు దయచేసి అందించిన లింక్ **http://omkaraarc.com/auction.php** లో చూడండి.
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) కింద విక్రయం కొరకు చట్టబద్ధమైన నోటీసు
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) కింద మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం ఈ నోటీసు కూడా పై రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతల యొక్క రుణ ఖాతా కి ముప్పై (30) రోజుల తప్పనిసరి నోటీసు, పైన పేర్కొన్న తేదీ మరియు సమయాలలో పబ్లిక్ వేలం ద్వారా అమ్మకాలను నిర్వహించడం గురించి వారికి తెలియజేయడం ద్వారా, వారు కోరుకున్నట్లయితే, ఖర్చు మరియు ఖర్చులతో పాటు పైన పేర్కొన్న బకాయిలను చెల్లించడం ద్వారా ఆస్తులను రీడీమ్ చేసుకోవాలనే సలహా ఇవ్వడమైనది. చెల్లింపులో డిఫాల్ట్ అయినట్లయితే, అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అభీష్టానుసారం ఆస్తిని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (అమలు) రూల్, 2002లోని రూల్ 8 (5) ప్రకారం నిర్దేశించిన విధంగా ఏదైనా మోడ్‌లో విక్రయించబడవచ్చు

తేది: 11.03.2023
ప్రదేశం: ముంబై.
సం/-
ఆధీకృత అధికారి, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(దీని సామర్థ్యంతో ఓంకార పిఎస్ 26/2021-22 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా వ్యవహరిస్తుంది)

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ — **డిమాండ్ నోటీసు**
రిజిస్టర్డ్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సాయిదా పేట, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
రీజినల్ ఆఫీస్: హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 54-20-10/ఎ, ప్లాట్ నం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, మెయిన్ రోడ్డు, గురునానక్ కాలనీ, విజయవాడ-520 008 www.hindujahousingfinance.com

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారుల మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా హెచ్‌హెచ్ఎఫ్ఎల్ నుండి గృహ రుణాలు/ఆస్తి సదుపాయంపై రుణం పొందారు. వాటిని తిరిగి చెల్లించుటలో డిఫాల్టిచెందారు.మీ రుణాలు నాన్ పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 అమలులోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసును జారీచేసింది. చివరిగా తెలిసిన చిరునామాలకు బకాయిల రికవరీ కోసం నోటీసులు పంపబడినవి అయితే అవి తిరిగి ఇవ్వబడలేదు. అందులో ఉన్న సమాచారం ఏమంటే మీపై కంటెంట్ రూపేనా ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే సెక్షన్ 13 (2) ప్రకారం మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ఇక్కడ ప్రచురించబడుచున్నది. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లయిమ్ చేయబడిన మొత్తం వివరలు ఈ క్రింది విధంగా ఇవ్వబడ్డాయి.

క్ర. సం	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/హామీదారులు యొక్క పేర్లు/ఎల్ఎఎన్/లోన్ మొత్తం/శాఖ	ఎన్‌పిఎ తేది	డిమాండ్ నోటీసు తేది & బాకీపడిన మొత్తం
1	శ్రీ. అనిల్ తూమాటి, 2. శ్రీ. ఇస్మేల్ తూమాటి, ఎల్ఎఎన్ నెం.LAN NO. AP/VWD/BENZ/A000000421 and AP/VWD/VJDA/A000000222, రూ. 25,00,000/-+రూ. 3,20,041/-=రూ. 28,20,041/- (ఇరవై ఎనిమిది లక్షల ఇరవై వేల నలభై ఒక రూపాయలు మాత్రమే) ఇరువురి నివాసం: డో.నం.6-50/2, రత్నాలగూడెం, పల్లెర్లముడి, నూజివీడు, కృష్ణాజిల్లా, ఎ.పి.-521105	31-12-2022	28.01.2023 రూ॥ 29,21,631/- (ఇరవై తొమ్మిది లక్షల ఇరవై ఒక వేల ఆరు వందల ముప్పై ఒక రూపాయలు మాత్రమే) 28.01.2023 నాటికి దానిపై వడ్డీ తో సహా.
	వడ్డీ సృష్టించబడిన దానికి సంబంధించి సెక్యూర్డ్ అసెట్స్ వివరణ: పశ్చిమ గోదావరి జిల్లా, వట్లూరు రిజిస్ట్రార్, పెద్దపాడు మండలం, అప్పన్నవీడు గ్రామ పంచాయతీ, ఆంజనేయస్వామి గుడి వెనుక వైపు, తాళ్లముడి గ్రామం వద్ద ఉన్న మొత్తం ఆ ఆర్‌సిసి రూఫ్డ్ నిర్మాణ పరిధిలో 122 చ.గజాలు. లేదా 102.48 చ.మీటర్లు. ఆర్.ఎస్.నం.68/1 లో బేరింగ్ డో.నం.4-122 ఉన్న హద్దులు: తూర్పు: పెడిబోయిన సరోజిని యొక్క ఆస్తి, దక్షిణం: షేక్ అలీ సాహెబ్ యొక్క ఆస్తి, పడమర: పంచాయతీ బజార్, ఉత్తరం: షేక్ ఖాసీం సాహెబ్ యొక్క ఆస్తి.		

పైన పేర్కొన్న రుణగ్రహీతలు యు/ఎస్ 13(2) నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల లోపు బకాయిల చెల్లింపులు చేయాలని సూచించారు. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002, యు/ఎస్ 13(2) పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం విఫలమైతే నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.
తేది: 11.03.2023 ప్రదేశం: కృష్ణ — **సం/- ఆధీకృత అధికారి హిందుజా హైసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్.**

MANAPPURAM HOME FINANCE LTD.
మనప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో మనప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిస్టర్డు ఆఫీసు: 4/470ఎ (పాత)డబ్ల్యు/638ఎ(కొత్త) మనపురం హౌస్ వలపాడ్ త్రిస్సూర్, కేరళ-680567.
కార్పొరేట్ ఆఫీసు: మనపురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నం.301 నుండి 315, ఎ-వింగ్, 'కనకియ వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్ల రోడ్, అంధేరి ఈస్ట్, ముంబయి-400093, మహారాష్ట్ర. **ఫోన్ నం.**022-66211000, **వెబ్‌సైట్:www.manappuramhomefin.com**

డిమాండ్ నోటీసు
ఇందుమూలంగా దిగువ రుణగ్రహీతలకు ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీ నుండి వారు పొందిన రుణ సదుపాయాల అసలు & వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్టి చెందారు మరియు వారి రుణాలు నాన్-పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించబడినవి. ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ (చట్టం), 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద వారి గతంలో తెలసిన చిరునామాలకు, **నోటీసు** జారీచేసి, అదనంగా ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేయబడుచున్నది ఏమనగా, సదరు రుణగ్రహీతలుకు సమాచారం నిమిత్తం ఇవ్వబడుచున్నది.

క్ర. సం	రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీత పేరు మరియు రుణ ఖాతా నంబరు/ బ్రాంచి	ఏదైతే క్రెడిట్‌చేయాల్సినదాని కొరకు సెక్యూర్డ్ అసెట్ వివరణ	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేది& బకాయి మొత్తాలు
1	త్రివేది రవి, త్రివేది ఝాన్సీరాణి, త్రివేది సాల్మన్‌రాజు/ ఎం090ఎల్ఎల్ఓఎన్ఎస్000005010702/ విజయవాడ	డోర్ నం.15-52/1, ఆర్.ఎస్.నం.4814/1బి, అసెస్మెంట్ నం.4029, అంబేద్కర్ పార్కు దగ్గర, గన్నవరం గ్రామపంచాయతి, మండలం, విజయవాడ పోస్టు, జి.వరం సెంటర్, కృష్ణా, ఆం.ప్ర. పిన్-521101.	20-02-2023	22-02-2023 & Rs.934615/-

పై రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీచేసిన తేదీ నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది, విఫలంచెందిన ఏదైతే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం పై పేర్కొన్న తేదీన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీచేసిన తేదీ నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడుతాయి.
తేది: 11.03.2023
ప్రదేశం: ఆం.ప్ర.
సం/-
అధీకృత అధికారి
మనపురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా: 40-5-9/17, 1వ ఫ్లోర్, సిద్ధార్ధ కాలేజ్ బస్టాప్ దగ్గర, మొగల్రాజపురం, విజయవాడ-520010. ఫోన్: 0866-2474781, 76250 79119.
Email: vijaywada@canfinhomes.com. CIN: L85110KA1987PLC008699

డిమాండ్ నోటిసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (నెం.54 యొక్క 2002) లోని సెక్షన్ 13(2) క్రింద, సర్ఫాసి యాక్ట్ 2002 చట్టంలో రూల్ 3(1)తో చదవబడే సెక్యూరిటి ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 (రూల్స్)
నెం. 1 & 2 ల వారు అయిన మీరు మా శాఖ నుండి ఋణంను దిగువ ఆస్తుల తనఖా ఉంచి పొందినారు. కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి అయినారు మరియు భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది. పైన తెలిపిన సదరు యాక్ట్ ప్రకారం, ఋణగ్రహిత ఆఖరిసారిగా తెలిపిన చిరునామా వద్ద దిగువ సంతకందారు ద్వారా ఈ నోటిసులు అతికింపచేసినారు. మీలో నెం.1 & 2లకు SARFAESI యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) క్రింద రిజిస్టర్డ్ డిమాండ్ నోటిసు పంపడమైనది.
కాని రెండు నోటిసులు మీకు బట్వాడా కాకుండానే తిరిగి వచ్చినవి. కావున ఈ ప్రకటన ప్రచురించడమైనది. అయినప్పటికి సదరు సెక్షన్‌లోని నిబంధనలను ఉల్లంఘించినారు కావున ఇందుమూలముగా మీకు తెలుపడమేమనగా పైన తెలిపిన మొత్తమును, ఒప్పంద రేటు ప్రకారం వడ్డీతో ఈ నోటిసు తేది నుండి **60 రోజులలో**గా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనట్లయితే SARFAESI యాక్ట్ క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ పై ఈ క్రింది సంతకందారు తగిన చర్యలు తీసుకొనుటకు ఉపక్రమించెదరు.
దిగువ వివరించిన పార్టీలు లోన్ యొక్క బాకాయిలు చెల్లించుటకు తనఖా పెట్టిన ఆస్తుల వివరములు దిగువ వివరించబడ్డాయి.

క్రసం	ఋణగ్రహిత/హామీదారు పేర్లు మరియు చిరునామా	ఆస్థి వివరములు	యన్.పి.ఏ తేదీ	డిమాండ్ నోటిసు ప్రకారం బకాయి మొత్తం
1	1) శ్రీ కంచెర్ల నరేష్ కుమార్ (దరఖాస్తుదారుడు), డి.నెం.32-26-115, మారుతీ నగర్, ఏలూరు రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520004. 2) శ్రీ కంచెర్ల సత్య దివ్య కృష్ణ (సహ-దరఖాస్తుదారుడు), డి.నెం.32-26-115, మారుతీ నగర్, ఏలూరు రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520004.	కృష్ణాజిల్లా, గుణదల సబ్-రిజిస్టరి, ఎనికేపాడు, ఆర్.యస్.నెం.160/5, మొత్తం 520.8 చ.గ.లలో 31 చ.గ.ల. అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటాలో గల "హర్షిత ఎన్‌క్లేవ్"లో 880 చ.అ.ల ప్లింత్ ఏరియా, 140 చ.అ.ల కామన్ ఏరియా, 80 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు అన్ని సులభ హక్కులతో గల నివాస ఫ్లాట్ నెం. 203 ఈ దిగువ హద్దులలో స్థలం **హద్దులు: తూర్పు:** వల్లభనేని మాధవరావు గారి అస్థి, **దక్షిణం:** కోనేరు శివరామకృష్ణరావు గారి అస్థి, **పడమర:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** కోనేరు శివరామకృష్ణరావు గారి అస్థి, **ఫ్లాట్ హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నెం.201, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.	28-02-2023	ది.28-02-2023 నాటికి బకాయి రూ. 20,74,817/-
2	1) శ్రీ గంజి శ్రీనివాస రెడ్డి (దరఖాస్తుదారు), 41-28/2-10, నాధాల వెంకటేశ్వరరావు వీధి, రాణిగారి తోట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520013. 2) శ్రీమతి గంజి గోవిందమ్మ (సహ-దరఖాస్తుదారు), 41-28/2-10, నాధాల వెంకటేశ్వరరావు వీధి, రాణిగారి తోట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520013.	కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, కానూరు, ఆర్.యస్.నెం.2/11, మొత్తం 271.7 చ.గ.లలో 30 చ.గ.ల అవిభాజ్యపు వాటాలో గల పవన్ సాయి హైట్స్ మొదటి అంతస్తులో 580 చ.అ.ల ప్లింత్ ఏరియా, 120 చ.అ.ల కామన్ ఏరియా, 30 చ.అ.ల పార్కింగ్ ఏరియాతో గల నివాస ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్-2 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** కామన్ కారిడార్, **పడమర:** ఫ్లాట్ నెం.ఎఫ్.ఎఫ్-1 మరియు ఈ ఫ్లాట్ మధ్య గల ఉమ్మడి గోడ, **ఉత్తరం:** కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టూ స్కై.	28-02-2023	ది.28-02-2023 నాటికి బకాయి రూ. 19,47,603/-

బకాయి మొత్తం చెల్లించు వరకు పైన వివరించిన బకాయి మొత్తం పై కాన్‌ట్రాక్ట్యువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు చెల్లించవలెను.
మీరు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా దీని ద్వారా పిలువబడుతున్నారు. ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు కాంట్రాక్ట్ వడ్డీ రేటుతో పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా కోరుతున్నారు, లేని పక్షంలో పైన పేర్కొన్న వాటిని అమలు చేయడానికి SARFAESI చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకం చేయవలసి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి వారికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలపై ఋణగ్రహీతలు / హామీదారుల దృష్టిసారించవలసినదిగా కోరడమైనది.
తేది : 10-03-2023
స్థలము : విజయవాడ
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్.

డిగ్జాన్‌తో అర్జూ భాగస్వామ్యం

ముంబయి : డిగ్జాన్, ఇతర సంస్థలతో భాగస్వామ్యం ద్వారా వినియోగదారుల గృహోపకరణాల ఉత్పత్తులను విడుదల చేసినట్లు ఆర్జూ తెలిపింది. కన్స్యూమర్ డ్యూరెబుల్ వేదిక అయినా అర్జు ఇప్పుడు స్మార్ట్ శ్రేణి గృహోపకరణాల నిర్మాణంపై దృష్టి సారించినట్లు పేర్కొంది. ఈ భావితరపు ఉత్పత్తులు నూతన తరపు సాంకేతికతలు, అత్యున్నత నాణ్యత, డిజైన్లతో తీర్చిదిద్దబడ్డాయని ఆర్జూ సిఇఒ, కో ఫౌండర్ ఖుష్నుద్ ఖాన్ పేర్కొన్నారు. తాము ఇప్పుడు ఎలక్ట్రానిక్స్ తయారీలోని కీలక డిగ్జాన్, అంబర్ సహా పలు గ్రూప్‌లతో భాగస్వామ్యం చేసుకుందన్నారు.

హెచ్‌యుఎల్ కొత్త బాస్ సంజీవ్ మెహతా

ముంబయి : ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ (హెచ్‌యుఎల్) నూతన చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎండిగా సంజీవ్ మెహతా నియమితులయ్యారు. జూన్ 27న ఆయన బాధ్యతలు తీసుకోనున్నారు. 10 ఏళ్ల పాటు ఈ హోదాలో కొనసాగనున్నారు. అదే విధంగా సౌత్ ఏసియాకు ప్రెసిడెంగ్‌గా కొనసాగుతారని ఆ కంపెనీ తెలిపింది. హెచ్‌యుఎల్‌లో వివిధ హోదాల్లో పని చేశారు.

మరో అమెరికన్ బ్యాంక్ దివాళా..!

- తీవ్ర సంక్షోభంలో ఎస్‌విబి
- నిధుల కటకట
- పెరిగిన నష్టాలు
- కంపెనీ షేర్ 60% పతనం
- ఒక్క పూటలో రూ.6.5 లక్షల కోట్లు ఆవిరి

వాషింగ్టన్: అమెరికాలో ఆర్థిక సంక్షోభం ముదురుతోంది. అతిపెద్ద అమెరికా వాణిజ్య బ్యాంక్‌ల్లో ఒక్కటైన సిలికాన్ వ్యాలీ బ్యాంక్ (ఎస్‌విబి) తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకుంది. 2008 నాటి లెమన్ బ్రదర్స్ సంక్షోభాన్ని మర్చిపోకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం ప్రపంచ దేశాలను తీవ్ర ఆందోళన గురి చేస్తోంది. ఎస్‌విబి ఫైనాన్షియల్ గ్రూప్ నిధుల సమీకరణ పడిపోవడం, సెక్యూరిటీస్ పోర్టుపోలియోలో నష్టాలు పెరగడంతో ఆ బ్యాంక్ బాండ్లు, షేర్లు భారీ పతనాన్ని (క్రాష్) చవి చూశాయి. శాంటా క్లారాలో ప్రధాన కార్యాలయం కలిగి పని చేస్తున్న ఈ బ్యాంక్ డిపాజిట్లు, రుణాలు ఇవ్వడం, ట్రెజరీ నిర్వహణ, ఆన్‌లైన్ బ్యాంకింగ్, విదేశీ మారక వాణిజ్యం, అనేక ఇతర విత్త సేవలను నిర్వహిస్తుంది. ఇది అంతర్జాతీయ బ్యాంకింగ్‌ను కూడా అందిస్తూ అమెరికాలో ప్రధాన బ్యాంక్‌గా పరిగణించబడుతోంది. ఫోర్చ్యూన్.కమ్ రిపోర్ట్ ప్రకారం.. యుఎస్‌లోని 50 శాతం వెంచర్ బ్యాక్డ్ (టెక్, స్టార్టప్) కంపెనీలకు సేవలందిస్తుంది. దేశంలోని సంపన్నులందరూ ఈ బ్యాంక్ సేవలను పొందుతున్నారు.

ఏమి జరిగింది..!

సంక్షోభం నుంచి గట్టెక్కడానికి ఎస్‌విబి గ్రూపు 21 బిలియన్ల సెక్యూరిటీలను విక్రయిస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు 2.25 బిలియన్ డాలర్ల విలువ చేసే షేర్లను అమ్మకానికి పెట్టింది. నిధుల సమీకరణ కోసం వాటాలను విక్రయానికి పెట్టగా విఫలమైందని రిపోర్టులు వచ్చాయి. ప్రస్తుత వారం ప్రారంభంలోనే ఈ సంక్షోభం బయటికి వచ్చినట్లు రిపోర్టులు వస్తున్నాయి. అమెరికా ట్రెజరీ పోర్టుపోలియోలను నష్టాలకు విక్రయించిందని సమాచారం. బ్యాంక్ వద్ద డిపాజిట్లు కరిగిపోవడంతో ఈ పరిస్థితి చోటు చేసుకుంది. మరోవైపు ఇచ్చిన రుణాలపై వచ్చే నికర వడ్డీ ఆదాయంలో కూడా క్షీణతను చవి చూసింది. వీటికి తోడు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వరుసగా వడ్డీ రేట్లను పెంచుతోంది. దీంతో తనఖా సెక్యూరిటీలపై అధికంగా వడ్డీ చెల్లించాల్సి రావడం మరింత ఒత్తిడిని పెంచింది.

యూరప్ బ్యాంక్‌లపై ప్రభావం

అనిశ్చితి పరిణామాలతో గురువారం సెషన్‌లో ఎస్‌విబి షేర్ విలువ 60 శాతం పతనమయ్యింది. దీంతో ఒక్క పూటలోనే దాదాపు 80 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.6.5 లక్షల కోట్లు) మార్కెట్ విలువ కోల్పోయింది. ఆ బ్యాంక్ షేర్లు మాత్రమే కాకుండా బాండ్ల విలువ కూడా భారీ పతనాన్ని చవి చూసింది. ఆ బ్యాంక్ 35 ఏళ్ల ట్రేడింగ్‌లో అతిచెత్త సెషన్‌గా నమోదయ్యింది. ఇది యూరప్‌లోని బ్యాంకింగ్ స్టాక్స్‌ను గత తొమ్మిది మాసాల్లో ఎప్పుడూ లేని విధంగా పడేసింది. వరుసగా రెండో రోజూ అమెరికాన్ బ్యాంక్‌ల సూచీలు పతనాన్ని చవి చూశాయి. భారత్‌లోని దిగ్గజ బ్యాంక్ షేర్లపైన ఒత్తిడి చోటు చేసుకుంది. ఎస్‌విబి ప్రభావంతో వారాంతం సెషన్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 2.63 శాతం, హెచ్‌డిఎఫ్‌సి 2.27 శాతం, ఎస్‌బిఐ 2.12 శాతం, ఇండుస్‌ఇండ్ బ్యాంక్ 2.06 శాతం, యాక్సిస్ బ్యాంక్ 1.89 శాతం చొప్పున పడిపోయాయి. నిఫ్టీలో బ్యాంకింగ్ సూచీ 1 శాతం నష్టపోయింది.

డబ్బు సురక్షితమేనా..?

ఎస్‌విబి ట్రెజరీ పోర్టుపోలియోలో సగటున 1.79శాతం రాబడిని ఇస్తోంది. ఇది ప్రస్తుత 10-సంవత్సరాల ట్రెజరీ దిగుబడి 3.9 శాతం కంటే చాలా తక్కువగా ఉందని రాయిటర్స్ తెలిపింది. దీంతో పెట్టుబడిదారుల డబ్బు సురక్షితంగా ఉందా..? నష్టాలను భర్తీ చేయడానికి నిధుల సేకరణ సరిపోతుందా..? అనే ఆందోళనలను పెంచింది. ఈ పరిణామాలు పీటర్ థీల్ ఫౌండర్స్ ఫండ్, కోట్యు మేనేజ్‌మెంట్, యూనియన్ స్క్వేర్ వెంచర్స్‌తో సహా అనేక మంది ప్రముఖ వెంచర్ క్యాపిటలిస్టులను తీవ్ర భయాందోళనలకు గురి చేశాయి. ఆ బ్యాంక్ సుస్థిర వ్యాపారంపై అనేక అనుమానాలను రేకెత్తిస్తున్నాయని నిపుణులు భావిస్తున్నారు. అనిశ్చిత్తిని ఎదుర్కొంటున్న సిలికాన్ వ్యాలీ బ్యాంక్ పరపతిని సమీక్షించనున్నట్లు గ్లోబల్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ పేర్కొంది.

భవిష్యత్తు భయానకమే..!

చాలా మంది నిపుణులు ఈ సంక్షోభాన్ని లెమాన్ బ్రదర్స్ సంక్షోభం, ఎన్రాన్ కార్పొరేషన్‌తో పోల్చుతున్నారు. మరోవైపు అమెరికా మాంద్యం అంచున ఉంది. దీనికి తోడు వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్న సమయంలో సంక్షోభం ఏర్పడింది. టెక్ కంపెనీలు, స్టార్టప్‌లు తమ డబ్బును బ్యాంకు నుండి బయటకు తీయడాన్ని కొనసాగిస్తే, ఎస్‌విబి గ్రూప్ దివాళా తీయడం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అదే జరిగితే మాంద్యం మరింత పెరగడానికి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది మొత్తం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రమాదాన్ని సష్టించగలదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

55వ సారి రక్తదానం చేసిన ఆర్‌కె

పలువురి ప్రశంస

ప్రజాశక్తి-గుడివాడ (కృష్ణా జిల్లా)

అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి కావాల్సిన రక్తాన్ని అందజేస్తూ కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ (ఆర్.కె) పలువురికి ఆదర్శంగా నిలిచారు. 55 సార్లు రక్తదానం చేసి యువతలో స్ఫూర్తి నింపారు. శుక్రవారం గుడివాడ గవర్నమెంటు ఆస్పత్రిలో మహిళకు అపరేషన్ నిమత్తం కావలసిన రక్తాన్ని ఆర్‌కె అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు ఉండవని, మనం అందించే రక్తం మరొకరి ప్రాణాలు కాపాడడం గొప్ప అదృష్టమన్నారు. ఈ సందర్భంగా ఆర్‌కెను పలువురు దుశాల్వ, పూలమాలతో సత్కరించారు. ఈ కారక్రమంలో జనసేన నాయకులు మీరా షరీఫ్, నూనె అయ్యప్ప, గంటా అంజి, పందిళ్ల శీను, ఆర్య, జన సైనికులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ ఎఫ్‌డిలపై వడ్డీ పెంపు

న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని యాక్సిస్ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డి)పై వడ్డీ రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల కంటే తక్కువ మొత్తాలపై 40 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేటును పెంచినట్లు పేర్కొంది. సాధారణ డిపాజిటర్లు 7 రోజుల నుంచి 45 రోజుల వ్యవధి గల ఎఫ్‌డిలపై ఇక నుంచి 3.50 శాతం కనిష్ఠ వడ్డీని పొందవచ్చని పేర్కొంది. 13 నెలల నుంచి 2 సంవత్సరాల ఎఫ్‌డిలపై 7.15 శాతం, 2 ఏళ్ల నుంచి 30 నెలల ఎఫ్‌డిలపై 7.26 శాతం వడ్డీ ఇవ్వనున్నట్లు వెల్లడించింది. సీనియర్ సిటిజన్లు గరిష్ఠంగా 8.01 శాతం వడ్డీ పొందే వీలుందని తెలిపింది.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

ఇ-టెండరు ప్రకటన నం. ఇఎల్ఎస్/బిజడ్ఎ-ఇటిఎన్-13-2022-23 తేది: 10.03.2023 PUB/0242

భారత రాష్ట్రపతి తరపున, క్రింది సంతకందారు దిగువ పని కొరకు 03.04.2023న 15:00గం.ల వరకు ఇ-టెండరును ఆహ్వానిస్తున్నారు.

క్ర.సం.: 1. **టెండరు నం.:** బి/ఇ-221/టిఆర్ఎస్/ఆర్‌సి/480. ఇ-టెండరు నం. ఇఎల్ఎస్-బిజడ్ఎ-ఇటిఎన్-11-2022-23 తేది: 10.03.2023. **పని పేరు:** రెండు (02) సం॥ల కాలవ్యవధి కొరకు కన్వెన్షనల్ ఆక్సిలరీ మోటర్స్& 3-ఫేజ్ బిజి ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ యొక్క ఓవరాలింగ్. **టెండరు విలువ (రూ):** 1,11,66,399.28 పై.లు, **ధరావత్తు:** రూ.2,05,800.00, **టెండరు పత్రం ధర:** 0. **పూర్తిచేయు కాలవ్యవధి:** 24 నెలలు, **టెండరు ముగింపు తేది& సమయం:** 03.04.2023న 15:00గం.లు.

ఆసక్తిగల టెండరుదారులు ఏదేని టెండరు కొరకు ఏవేని మార్పులు/సవరణలను గమనించుటకు టెండరు ముగింపు తేదీకి ముందు వెబుసైటు www.ireps.gov.in ను దర్శించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీరు, (టిఆర్ఎస్), ఇఎల్ఎస్, విజయవాడ

టెండరు ప్రకటన నం. జి/ఇ.29/టిఆరు/టెండరు ప్రకటన/21/2022-23. PUB/0243

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీరు/ట్రాక్షను/గుంతకల్లు వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండరు నం. : జిటిఎల్-టిఆర్‌డి-29-ఇటిఎను-42-2022-23. **పని పేరు:** గుంతకల్లు డివిజను- ఎనుడిజడు-వికెఐ యొక్క 33కెవి ఓవరుహెడు వవరులైను క్రాసింగులను అండరుగ్రౌండ్ కేబుల్ క్రాసింగ్స్‌లోకి మార్చుట. **సుమారు విలువ (రూ):** 27,38,844/- **ధరావత్తు (రూ):** 54,800/-

ముగింపు తేది& సమయం: 03.04.2023న 11:00గం.లు.

గమనిక:
1. టెండరు పత్రంను ఉచితంగా టెండరుదారులచేత www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in లాగిన్ చేయండి.
ఏవేని సవరణలు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతాయి.

A0350 **సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్, గుంతకల్**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

ప్రతిపక్షాలపై బిజెపి తీవ్ర దాడులు

- విపక్షాల గొంతు నొక్కుతున్న టిఎంసి
- త్రిపురలో ఎన్నికల అనంతర అలర్లకు వ్యతిరేకంగా బెంగాల్‌లో లెఫ్ట్ సంఘీభావ ర్యాలీ
- హాజరైన పలువురు నాయకులు, వేలాది మంది కార్యకర్తలు

న్యూఢిల్లీ : త్రిపురలో లెఫ్ట్, ప్రతిపక్షాలపై బిజెపి తీవ్ర దాడులను చేస్తున్నదని వామపక్ష కూటమి ఆరోపించింది. అలాగే, పశ్చిమ బెంగాల్‌లో బిజెపి తరహా విధానాన్ని అనుసరిస్తూ ప్రతిపక్షాల గొంతును అధికార తృణమూల్ కాంగ్రెస్(టిఎంసి) ప్రభుత్వం నొక్కివేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేసింది. ఈశాన్య రాష్ట్రం త్రిపురలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం చెలరేగిన హింసాత్మక అల్లర్లను నిరసిస్తూ పశ్చిమ బెంగాల్‌లో వామపక్ష కూటమి సంఘీభావ ర్యాలీని నిర్వహించింది. ఈ ర్యాలీలో పాల్గొన్న నాయకులు బిజెపి, టిఎంసిల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "త్రిపురలో ఉక్కిరి బిక్కిరి చేసే వాతావరణం తయారైంది. ఎన్నికల ఫలితాల అనంతరం జరిగిన దాడుల్లో ముగ్గురు మృతి చెందారు. అనేక మంది గాయాలతో చికిత్స పొందుతున్నారు. 600కు పైగా దాడులు జరిగాయి. అనేక పార్టీల కార్యాలయాలకు నిప్పుపెట్టారు. ఒక భయానక వాతావరణం తయారైంది" అని కోల్‌కతాలో నిర్వహించిన సంఘీభావ ర్యాలీ ముగింపు సందర్భంగా బెంగాల్ వామపక్ష కూటమి చైర్మెన్ బిమన్ బోస్ అన్నారు.

ఈ నెల 2న త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఆ రాష్ట్రంలో ప్రతిపక్షాలపై దాడులు జరుగుతున్నాయి. ముఖ్యంగా, రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష కూటమి కార్యకర్తలు, మద్దతుదారులపై బిజెపి దాడులు కొనసాగుతున్నాయి. ఈ దాడులకు వ్యతిరేకంగా సిపిఎం పొలిట్‌బ్యూరో ఇప్పటికే దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కోల్‌కతాలో వామపక్ష కూటమి జరిపిన నిరసన ర్యాలీకి పలువురు వామపక్ష కూటమి నాయకులు పాల్గొన్నారు. బిజెపి తీరును ఖండించారు. అలాగే, వేలాది మంది కార్యకర్తలు వచ్చారు. ఇది త్రిపురకు అండగా నిలిచే ర్యాలీ అని మార్చ్ ప్రారంభానికి ముందు బిమన్ బోస్ అన్నారు. నేరస్థుల చేతుల్లో సాధారణ ప్రజలు దారుణంగా దాడులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత ఇప్పటి వరకు ఆ రాష్ట్రంలో 668 హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని వామపక్ష కూటమి తెలిపింది. కనీసం ముగ్గురు మృతి చెందగా వంద మందికి పైగా గాయాలపాలయ్యారు. ఈ హింసాత్మక ఘటనల్లో అనేక ఇండ్లు ధ్వంసమయ్యాయనీ, లూటీకి గురయ్యాయని వివరించింది.

డ్వాక్రా నిధుల గోల్‌మాల్‌పై కొనసాగిన విచారణ

ప్రజాశక్తి - పాలకోడేరు (పశ్చిమగోదావరి జిల్లా)

పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండలం గరగపర్రు గ్రామంలో డ్వాక్రా సంఘాల్లో నగదు అవకతవకలపై ఎపిఎం యు.రవికుమార్ శుక్రవారం రెండో రోజు విచారణ నిర్వహించారు. ఆదర్శ గ్రామ సంఘం పరిధిలో 33 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయి. గ్రామ సంఘంలో నిల్వ ఉండాల్సిన సుమారు రూ.31 లక్షల నగదును సంబంధిత సిఎ, ఒబిలు స్వాహా చేశారంటూ ఇసి సభ్యురాలు పి.నాగవెంకటలక్ష్మి ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎపిఎం రవికుమార్, డిజిఎం కాంతారావు విచారణ చేపట్టారు. అయితే గ్రామ సంఘంలో ఉన్న మొత్తం స్వయం సహాయక సంఘాల సభ్యులు విచారణకు హాజరు కాలేదు. గ్రామ సంఘంలో ఉండాల్సిన మొత్తం రూ.31 లక్షల నగదులో ఎంత మేర అవకతవకలకు పాల్పడ్డారనే విషయం సంఘాల సభ్యులంతా విచారణకు హాజరైతే వెల్లడవుతుందని ఎపిఎం తెలిపారు. దీంతో విచారణ మరో రెండు, మూడు రోజులపాటు కొనసాగనుందని చెప్పారు.

యువకుడు ఆత్మహత్య

ఇష్టం లేని పెళ్లే కారణమా..!

ప్రజాశక్తి-దెందులూరు (ఏలూరు జిల్లా)

మరో 15 గంటల్లో ఆ యువకుడు పెళ్లి పీటల మీద కాబోయో భార్యకు తాళి కట్టాల్సిన ఆనంద క్షణాలు...పెళ్లికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ పెళ్లిపీటలు ఎక్కాల్సిన యువకుడు పాడె ఎక్కాల్సి వస్తుందని ఎవరూ ఊహించలేదు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఈ విషాదకర ఘటన ఏలూరు జిల్లా దెందులూరు మండలం కొవ్వలి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... కొవ్వలి గ్రామానికి చెందిన మన్నె రాము(23)కు శనివారం ముందుగానే నిశ్చయించుకున్న ప్రకారం వివాహం జరగాల్సి ఉంది. పెళ్లి జరగడానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులందరూ పెళ్లి పనుల్లో లీనమయ్యారు. ఎవరి పనుల్లో వారు ఉండగా ఇంతలోనే పిడుగులాంటి వార్త కుటుంబ సభ్యులకు చేరింది. రాము(పెళ్లి కొడుకు) ఉరేసుకున్నాడని తెలియటంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. వెంటనే రామును ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే రాము మృతి చెందాడు. రాము ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడో ఆరా తీయగా తనకు ఈ పెళ్లి ఇష్టం లేదని, ఈ పెళ్లి చేసుకోనని ముందుగానే కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం. ఆత్మహత్యకు గల కారణాలను తెలుసుకునేందుకు దెందులూరు ఎస్ఐ ఇజ్జాపు వీర్రాజు దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

అల్లంచర్ల అటవీ భూముల్లో హై అలెర్ట్

ప్రజాశక్తి-టి.నరసాపురం (ఏలూరు జిల్లా)

ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలంలోని అల్లంచర్ల అటవీ భూముల్లో పోలీసులు హైఅలెర్ట్ ప్రకటించారు. ఆ మేరకు శుక్రవారం అల్లంచర్లరాజుపాలెం పంచాయతీలోని కొత్తగూడెం పురవీధుల్లో పోలీసులు, అటవీ సిబ్బందితో కవాతు నిర్వహించారు. 226 సర్వే నెంబర్‌లోని భూముల్లో కొందరు ఆక్రమణలకు పాల్పడుతున్నారనే కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ముందస్తుగా ఆయా గ్రామాల్లో పోలీసులు, ప్రత్యేక బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్‌వికె.కుమార్ మాట్లాడుతూ అటవీ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటవీ భూముల్లో ఫారెస్ట్ బ్లాక్ నోటిఫికేషన్ చేసిన తరువాత సెక్షన్ నాలుగు, ఆరు ప్రకారం ఎవరైనా అటవీ భూములు ఆక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం అటవీ భూములు ఆక్రమణకు గురికాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ కె.సతీష్ కుమార్, పోలీసు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

నన్నయలో చైల్డ్ సైకాలజీ కోర్సు

ప్రజాశక్తి-రాజానగరం (తూర్పుగోదావరి జిల్లా)

ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్టమెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడోలెసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ పీజీ డిప్లొమా కోర్సును ప్రారంభిస్తున్నామని విసి ఆచార్య జివిఆర్.ప్రసాద రాజు తెలిపారు. యూనివర్సిటీలో ఈ బ్రోచర్లను విసి ఆవిష్కరించి వివరాలను తెలిపారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిపార్టమెంట్ ఆఫ్ సైకాలజీ ఆధ్వర్యంలో చైల్డ్ అండ్ అడోలెసెంట్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ డిప్లొమా కోర్సును ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఏడాది కాలపరిమితితో 40 సీట్లతో అనుభవజ్ఞులైన అధ్యాపకుల నిర్వహణలో పీజీ డిప్లొమా కోర్సును నిర్వహిస్తున్నామన్నారు. ఏదైన డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు పీజీ డిప్లొమా కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 2వ తేదీ నుండి 17వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

यूनियन बैंक Union Bank of India — ఆంధ్రా, కార్పొరేషన్

సవరణ

ఈ వార్తాపత్రికలో 10-03-2023 తేదిన విజయవాడ ఎడిషన్‌లో యూనియన్ బ్యాంక్, ఎడ్లపాడు శాఖకు సంబంధించి స్వాధీనత నోటీసు ప్రచురితమైనది. దీనిలో క్ర.సం.1 రుణగ్రహీత పేరు ముద్దన సీతా రమ్యకు బదులుగా **ముద్దన సీతా రామయ్య గా** చదువుకోగలరు. మిగతా ప్రకటనలో ఎటువంటి మార్పు లేదు.

చీఫ్ మేనేజర్& అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.

హోప్ ఐలాండ్‌కు ముప్పు ?

- సముద్ర తీరానికి, ఐలాండ్‌కి మధ్య డ్రెడ్జింగ్ పనులు
- దిశ మార్చుకుంటున్న అలలు

కెరటాల కోతకు గురైన ఉప్పాడ బీచ్ రోడ్డు(ఫైల్)

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

తూర్పు తీరాన ఉన్న హోప్ ఐలాండ్‌కు భవిష్యత్తులో ముప్పు పొంచి ఉందా? అంటే అవుననే అంటున్నారు పర్యావరణ వేత్తలు. కాకినాడ సీ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సముద్రంలో తరచూ జరుగుతున్న డ్రెడ్జింగ్ పనులు వల్ల ప్రమాదం పొంచి ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలలు దిశమార్చుకుంటున్నాయని, తీరం కోతకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

కాకినాడలో 200 ఏళ్ల క్రితం సహజ సిద్ధంగా హోప్ ఐలాండ్ ఏర్పడింది. గోదావరి నదీపాయల్లో యానాం సమీపంలో ఒక పాయ కలుస్తుంది. మరో పాయ కాకినాడ సమీపంలో ఉన్న కోరంగి మడ అడవుల్లోంచి సముద్రంలోకి వెళ్తుంది. ఈ నదీపాయ నుంచి కొట్టుకొచ్చిన మట్టి దిబ్బగా ఏర్పడింది. అలా కాలక్రమంలో కొన్నేళ్లకు ఏర్పడిన దిబ్బే హోప్ ఐలాండ్. సుమారు 2,500 ఎకరాల్లో 16 కిలోమీటర్ల పొడవు, 500 మీటర్ల వెడల్పున ఇది విస్తరించి ఉంది. ఇది కాకినాడ నగరానికి రక్షణ కవచంలా ఉంది. తుపాను, ప్రకృతి విపత్తుల నుంచి కాపాడుతోంది. ఈ దీవిలో మడ అడవులు ఉండటంతో దీనిని వైల్డ్ లైఫ్ ఫారెస్టు అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

నౌకల రాకపోకల కోసం తరచూ డ్రెడ్జింగ్ పనులు

16 కిలోమీటర్ల పొడవు గల ఐలాండ్ దక్షిణ భాగాన సన్నగా మొదలయ్యి, ఉత్తరం వైపు క్రమంగా వెడల్పు పెరుగుతూ వస్తుంది. దీంతో కాకినాడ పోర్టుకు నౌకల రాకపోకలకు ఆటంకం ఏర్పడడంతో కాకినాడ సీ పోర్ట్స్ అధికారులు నిత్యం డ్రెడ్జింగ్ చేపడుతూ ఉంటారు. గోదావరి నుంచి వచ్చే ఇసుక కారణంగా ఐలాండ్ విస్తీర్ణం పెరుగుతూ ఉంటుంది. ఇది పోర్టు కార్యకలాపాలకు అడ్డంకిగా ఉంటుందనే కారణంతో సముద్ర తీరానికి, ఐలాండ్‌కి మధ్య అధికారులు ఏడాదిలో రెండు, మూడు పర్యాయాలు డ్రెడ్జింగ్ చేస్తుంటారు. ఈ డ్రెడ్జింగ్ పనులు జరిగే ప్రాంతానికి వెళ్లేందుకు ఎవ్వరికీ అనుమతులు లేవు. నిబంధనలకు విరుద్ధంగా గుట్టుచప్పుడు కాకుండా సీపోర్టు అధికారులు ఈ పనులను కానిచ్చేస్తున్నారు.

ఉప్పాడ, కొనపాపపేటలో కోత

నిబంధనలకు విరుద్ధంగా లోతుగా డ్రెడ్జింగ్ చేయడం వల్ల సముద్ర కెరటాల స్వరూపం మారుతోందని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు. హోప్ ఐలాండ్ పశ్చిమం వైపు పరిధి పెరగకుండా డ్రెడ్జింగ్ చేస్తున్నారు. దీని వల్ల ఉప్పాడ, కొనపాపపేట గ్రామాల్లో సముద్రం కోతకు గురవుతుంది. కెరటాలు దిశ మార్చుకుని కాకినాడ-ఉప్పాడ మధ్య తీరాన్ని తాకుతున్నాయి. ఇక్కడ కెరటాల ఉధృతి కూడా ఎక్కువగా ఉంటోంది. అల్పపీడనాలు, తుపానులు వచ్చినప్పుడు రాకాసి అలలు ఎగసిపడుతూ తీరంలో కోత తీవ్రమవుతోంది. ఏటా ఉప్పాడ తీరం వద్ద పదుల సంఖ్యలో మత్స్యకారుల ఇళ్లు సముద్రంలో కలుస్తున్నాయి. ఐదు దశాబ్దాల కాలంలో కిలోమీటరు మేర తీరం ముందుకు వచ్చింది. ఫలితంగా దాదాపు 1,500 ఇళ్లు, పలు దేవాలయాలు, ప్రభుత్వ భవనాలు సైతం సముద్రంలో కలిసిపోయాయని స్థానిక మత్స్యకారులు చెబుతున్నారు.

హోప్ ఐలాండ్, తీర ప్రాంతాన్ని రక్షించాలి

డ్రెడ్జింగ్ వల్ల హోప్ ఐలాండ్‌తో పాటు సమీపంలో ఉన్న తీర ప్రాంతానికి ప్రమాదం పొంచి ఉంది. దీనిపై గతంలో ఢిల్లీలోని అటవీ, పర్యావరణ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశాం. సహజ సిద్ధంగా ఏర్పడిన ఐలాండ్‌ను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైనా ఉంది. తీర ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. డ్రెడ్జింగ్ సమస్యకు అటవీ, పర్యావరణ శాఖ అధికారులు పరిష్కారం చూపాలి.

పతంజలి శాస్త్రి, ప్రముఖ పర్యావరణ వేత్త

పబ్లిక్ నోటీసు

ICICI Bank | **శాఖా కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హోసూర్, మెయిన్ రోడ్డు, బెంగళూరు-560068.

దిగువ రుణగ్రహీత/లు బ్యాంక్ నుండి వారి ద్వారా రుణాల సౌకర్యాలు అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలమైనారు మరియు రుణాలు నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినాయి. వారి చివరిగా తెలిసిన చిరునామాల మీద సెక్షన్ 13 (2) యొక్క సెక్యూరిటీజైషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద నోటీసు జారీచేయబడింది, అయినప్పటికీ ఇది తీసుకొనబడలేదు మరియు కావునా పబ్లిక్ నోటీసు ద్వారా వారు ఇక్కడ గమనించవలసిందిగా కోరుతున్నాము.

క్ర. సం	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుడు/(లోను ఖాతా నంబర్) మరియు చిరునామా	సెక్యూర్డ్ అస్సెట్ ఆస్థి చిరునామా/అమలుచేయబడిన ఆస్థి	పంపబడిన నోటీసు తేది/నోటీసు తేది నాటికి బకాయిలు	ఎన్‌పిఎ తేది
1.	నెల్లూరి గోపిచంద్/నెల్లూరి నరసింహారావు/డో.నం.5 పమిడి పాడు, నరసారావుపేట, గుంటూరు-522601/ - **LBGTR00005663236**	ఆస్తి యొక్క షెడ్యూల్ నరసరావుపేట రోడ్డు, నరసరాపేట సబ్ డివిజన్, పమిడిపాడు గ్రామం తాలూక, ఇలక పమిడిపాడు గ్రామం పంచాయతీ వద్ద ఉన్న మా తండ్రి ద్వారా దానం చేయబడిన స్థలం ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ మరియు చెరుకూరి రామయ్య ద్వారా రిజిస్ట్రార్ ఆఫీసులో 12-4-1982న లెటరోన్ జాయిన్డ్ ట్రైట్టినీ నరసరావుపేట మండల పరిషత్, నరసరావుపేట, బ్లాక్ 1, వాల్యూం 1273, పేజీలు 389 నుండి 391, పమిడిపాడు గ్రామం బ్లాక్ డో.నం.47/1-13ఆర్ఎస్, 5-80, కొత్త డో.నం.251/1, డో.నం.251/2ఎస్, మింజుమల్ వివరించిన సేల్ రిజిస్ట్రార్ డీడ్ నం.2267/1982, వీలునామా రాయకుండానే చనిపోయిన మా తండ్రి మరియు తల్లి తులసమ్మగారు వారికి నేను మాత్రమే వారసుడిని నేను వారసత్వంగా పొందాను మరియు వారసత్వంగా పొందే అన్నీ హక్కులు నాకు ఉన్నాయి క్రింది విధమైన సరిహద్దులు: మొత్తం భవనం సరిహద్దులు: ఉత్తరం: చెరుకూరి హనుమంతరావు మొదలైన., సరిహద్దుల లైన్ ప్రదేశం 150ఎస్., దక్షిణం: మీ తాలూక కొరకు ఈ నంబర్లు సరిహద్దుల ప్రదేశం, తూర్పు: లేట్ సత్యనారాయణ ప్లాట్ సరిహద్దు లైన్ 26 ఎస్., పడమర: ఈ ప్రదేశం పైన మరియు ట్రాఫిక్ కొరకు విడువబడిన సరిహద్దు రోడ్డు.188-77 చ.మీటర్లు. పరిధి మధ్య. 158-56 ఇక్కడ ఉన్నారు. నేను మీకు దానిని అన్నీ హక్కులతో విక్రయిస్తాను. 9/77 చట్టం ప్రకారం ఈ ఆస్తి ఏ ప్రభుత్వానికి చెందుతుందో భద్రత ఇవ్వలేదు. ఒత్తిడితో కూడిన ఆస్తి కాదు మరియు ఈ బదిలీ ఆస్తిలో చెట్లు లేదా యంత్రాలు లేవు.	11.01.2023 Rs. 25,64,008.00/-	05.11. 2022
2.	పల్లపు శివయ్య/పల్లపు దుర్గా/డో.నం.239 వీధి నం.ఎ50 భరంపేట నరసరావుపేట గుంటూరు-522601/ **LBGTR00005838750/ LBGTR00005838791/ LBGTR00005844871**	ఆస్తి షెడ్యూల్ నరసరావుపేట, ఆర్ఐ.డి. నరసరావుపేట ఉపజిల్లా, ఇలక, నరసరావుపేట మున్సిపల్ పరిధి, నరసరావుపేట రెవెన్యూ ఏరియా బయట వైపు బరంపేట ఏరియా లో షిషు మణిరాం తూర్పు వైపు ఉన్న రెసిడెన్షియల్ ఆస్తి యొక్క మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పొతుల రమాదేవి తరపున ఆస్తి 18.02.2019 నుండి దుగ్గిరెడ్డి నాగమల్లేశ్వరి, జనరల్ పవర్ ఆఫ్ అటోర్నీ యొక్క ఆఫీస్ ఏజెంట్, శ్రీ. నరసరాపేట రిజి. 1వ బ్లాక్ డీడ్ నం.2292/2019 రిజిస్టర్డ్ సేల్ డీడ్. నేను 145 చ.మీటర్ల ప్లాట్‌ని వారసత్వంగా పొందాను మరియు ఈ ప్లాట్ నా సంపూర్ణ స్వాధీన హక్కులలో ఉంది. నరసరావుపేట గ్రామం డో.నం.90 మరియు డో.నం.91/ఎ దాఖలా నం.1-2-1 సమీపంలోని ప్లాట్‌లో నా స్వంత డబ్బులతో కొత్తది నిర్మించాను. మరియు ఈ రోజున ఇల్లు అమ్మి నేను సంపాదించాను. ఆర్‌సిసి దాబా క్రింది విధమైన హద్దులు: మొత్తం ప్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, 20 అడుగులు. 3 ఇంచులు., దక్షిణం: పునాటి లక్ష్మి నరసమ్మ మొదలైన వారి యొక్క ఆస్తి బోర్డర్ : 20 అడుగలు. 3 ఇంచులు., తూర్పు: ముద్రగడ శ్రీనివాసరావు యొక్క ఆస్తి బోర్డర్: 65 అడుగులు., పడమర: మునగాల కొండారెడ్డి యొక్క ఆస్తి బోర్డర్: 65 అడుగులు. 145 చ.మీటర్లు. ఈ పరిమితుల మధ్య 121.8 చ.మీటర్లు. ప్లాట్, ఆ ప్రదేశంలో ఆర్‌సిసి దాబా ఇల్లు 1000 చ.గజాలు., నేను చెప్పిన ఇంటికి జోడించబడిన మీటర్ ఎలక్ట్రికల్ మీటర్, నీటి పంపు, తలుపులు, గేట్లతో పాటు లోపల ఉన్న ప్రత్యేకమైన చెక్క వస్తువులతో అమ్మి మరియు స్వాధీనం చేసుకున్నాను	11.01.2023 Rs. 35,89,647.00/-	27/11/ 2022

నోటీసు సర్వీసు ప్రత్యమ్నాయం కొరకు ముందడగు వేయడమైనది. పై రుణగ్రహీత/లు మరియు వారి హామీదారులు (వర్తించబడతారు) ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 60 రోజులలోపట బకాయిలు చెల్లించవలసిందిగా కోరుతున్నాము లేనియెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరిగా మందడగు వేయడం జరుగుతుంది.

తేది: 10 మార్చి, 2023,
ప్రదేశం: గుంటూరు.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

20, 21 తేదీల్లో జపాన్ ప్రధాని పర్యటన

టోక్యో : మార్చి 20, 21 తేదీల్లో జపాన్ ప్రధాని కిషిదా ఫ్యుమియో భారత్‌లో పర్యటించనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులతో సహా వివిధ రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించుకోవడానికి గల మార్గాలను అన్వేషించేందుకు ఈ పర్యటన ఉద్దేశించబడింది. భారత ప్రధాని నరేంద్ర మోడీతో ఆయన విస్తృతంగా చర్చలు జరుపుతారు. ద్వైపాక్షిక సంబంధాల విస్తరణపై చర్చిస్తారు. ఈమేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన జారీ చేసింది. పరస్పరం ప్రయోజనకరమైన ప్రాంతీయ అంశాలపై కూడా చర్చలు జరుగుతాయని ఆ ప్రకటన తెలిపింది. జి20, జి7 అధ్యక్ష బాధ్యతలు, వారి ప్రాధాన్యతలపై కూడా ఇరువురు నేతలు చర్చిస్తారని ఆ ప్రకటన పేర్కొంది.

తేజస్వీ యాదవ్ నివాసంలో ఇడి సోదాలు

- యుపి, బీహార్‌లోని 15 ప్రాంతాల్లో తనిఖీలు

న్యూఢిల్లీ : 'ల్యాండ్ ఫర్ జాబ్ కేసు'లో బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ నివాసంలో శుక్రవారం ఇడి సోదాలు నిర్వహించింది. న్యూఢిల్లీలోని న్యూఫ్రెండ్స్ కాలనీలో ఉన్న ఆర్జేడీ నాయకుడి నివాసంతోపాటు ముంబయి, యూపీ, బీహార్‌లోని 15 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈడీ సోదాలు చేపట్టింది. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లోని సమాజ్‌వాదీ పార్టీ నేత జితేంద్ర యాదవ్ నివాసానికి కూడా ఈడీ అధికారులు చేరుకున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రాగిణి భర్త జితేంద్ర యాదవ్. ఉద్యోగాలు ఇప్పించేందుకు కొంతమంది అభ్యర్థుల నుంచి ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబం భూములు తీసుకుందని 'ల్యాండ్ ఫర్ జాబ్' కేసులో అభియోగాలు నమోదయ్యాయి. లాలూ, ఆయన భార్య రబ్రీదేవిని కొద్ది రోజుల క్రితం సీబీఐ ప్రశ్నించింది.

తాజా తనిఖీల్లో ఆయన కుమారుడు, బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ ఢిల్లీ నివాసం కూడా ఉన్నట్టు తెలుస్తోంది. బీహార్, ఉత్తరప్రదేశ్, ముంబయిలోని ఆయన కుటుంబానికి చెందిన పదులకుపైగా ప్రాంతాల్లో ఈ సోదాలు జరిగాయి. లాలూ సన్నిహితుడు, ఎమ్మెల్యే అబూ దోజానా ఇంట్లో తనిఖీలు చేపట్టారు. మనీలాండరింగ్ కేసులో భాగంగా ఆధారాలను గుర్తించేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్టు ఈడీ సంబంధిత వర్గాలు వెల్లడించాయి. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలో యూపీఏ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలోనే 2008–09 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా..కొందరు అభ్యర్థులకు ఉద్యోగాలు ఇచ్చేందుకు వారి నుంచి లాలూ కుటుంబం భూములు, ఇతర ఆస్తులను లంచంగా తీసుకున్నట్టు వచ్చిన ఆరోపణలపై సీబీఐ విచారిస్తోంది. ఇప్పుడు మనీలాండరింగ్ విచారణలో భాగంగా ఈడీ సోదాలు నిర్వహించింది.

పాక్‌లో అమ్మకపు పన్ను భారీగా పెంపు

ఇస్లామాబాద్ : 33 రకాల వస్తువులపై అమ్మకపు పన్నును 17 శాతం నుండి 25 శాతానికి పాకిస్తాన్ ప్రభుత్వం పెంచింది. దిగుమతి చేసుకున్న ఆహారంతో పాటు అలంకార వస్తువులు, అత్యాధునిక మొబైల్ ఫోన్స్, ఇతర ఉత్పత్తులపై ఈ పన్ను విధిస్తున్నట్లు తెలిపింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) నుండి రుణం కోసం పాక్ యత్నిస్తోంది. అయితే 7 బిలియన్ డాలర్ల రుణం సదుపాయం కింద 1.1 బిలియన్ డాలర్లను విడుదల చేయాలంటే పాక్ ప్రభుత్వం ఐఎంఎఫ్ సూచనలను పాటించాల్సి వుంది. దీంతో పాక్ ప్రభుత్వం ఈ రుణాన్ని పొందేందుకు ప్రజలపై భారాలు మోపేందుకు సిద్ధమైంది. 33 రకాల వస్తువులతో పాటు స్థానికంగా తయారైన లేదా అసెంబుల్ చేసిన ఎస్‌యువిలు, సియువిలు, 1,400 సిసి మరియు అంతకంటే ఎక్కువ ఇంజిన్ సామర్థ్యం కలిగిన స్థానికంగా తయారైన వాహనాలు, డబుల్ కేబిన్ కలిగిన వాహనాలపై కూడా 25 శాతం పన్ను విధిస్తున్నట్లు ఎఫ్‌బిఆర్ తెలిపింది. దిగుమతి చేసుకున్న లగ్జరీ వస్తువులపై పన్నులు పెంచడం ద్వారా రూ. 7 బిలియన్లు, స్థానికంగా తయారైన వాహనాలపై పన్ను ద్వారా రూ. 4 బిలియన్లు పొందవచ్చని ఎఫ్‌బిఆర్ అంచనా వేస్తోంది.

15రోజుల్లోగా సమాధానం ఇవ్వాలి

- ప్రధాని ప్రచండకు నేపాల్ సుప్రీం నోటీసులు

ఖాట్మండు : దశాబ్దాల తరబడి దేశంలో కొనసాగిన మావోయిస్టుల హింసాకాండలో 5వేల మంది ప్రజలను పొట్టనబెట్టుకున్నందుకు గానూ ప్రధాని ప్రచండపై క్రిమినల్ దర్యాప్తు చేపట్టాలని కోరుతున్న పిటిషన్‌పై సుప్రీంకోర్టు శుక్రవారం ప్రధానికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. న్యాయవాది జ్ఞానేంద్ర ఆరన్, హింసాకాండ బాధితులు కొందరు మంగళవారం ఈ పిటిషన్ దాఖలు చేశారు. కచ్చితంగా అసలు జరిగిందేమిటి, పిటిషనర్లు డిమాండ్ చేసినట్లుగా ఎందుకు ఆదేశాలు జారీ చేయరాదో 15రోజుల్లోగా రాతపూర్వకంగా తెలియచేయాలంటూ ప్రచండను అత్యున్నత న్యాయస్థానం కోరింది. తాత్కాలిక ఆదేశాలు జారీ చేయడం అనవసరమని, ప్రస్తుత సందర్భంలో ఇలా ఉత్తర్వులు జారీ చేయడానికి తగినన్ని కారణాలు లేవని పేర్కొంది. ప్రధానిని అరెస్టు చేయడానికి తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలని పిటిషనర్లు కోరిన నేపథ్యంలో న్యాయస్థానం పైరీతిన స్పందించింది.

బెంగాల్‌లో ఉద్యోగుల సమ్మె విజయవంతం

- ప్రభుత్వ బెదిరింపులను లెక్కచేయకుండా ఉద్యోగుల ఆందోళన

కొల్‌కతా : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా డిఎ పెంచాలని కోరుతూ పశ్చిమ బెంగాల్‌లోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు శుక్రవారం నిర్వహించిన ఒక రోజు సమ్మె విజయవంతమయింది. వివిధ ఉద్యోగ సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు జరిగిన ఈ సమ్మెలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, స్థానిక సంస్థల ఉద్యోగులు పాల్గొన్నారు.

శుక్రవారం విధులకు హాజరు కాకపోతే తీవ్ర చర్యలు ఉంటాయని మమతా బెనర్జీ ప్రభుత్వం బెదిరించినా ఉద్యోగులు ఏ మాత్రం భయపడకుండా ఈ సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా రాష్ట్ర రాజధాని రైటర్స్ బిల్డింగ్, బికాశ్ భవన్, ఖద్యా భవన్, స్వస్త భవన్, కొల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ భవనాల ముందు ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. జిల్లా కేంద్ర పట్టణాలు, బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, పంచాయితీ కార్యాలయాల వద్ద కూడా ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. మేదనీపూర్ కళాశాల, పశ్చిమ్ మేదినీపూర్, ఉత్తర బెంగాల్ విశ్వ విద్యాలయం, సిలిగురి శిక్షా భవన్ వద్ద ప్రధాన ద్వారాల ఉద్యోగులు ఆందోళన నిర్వహించి టిఎంసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఉద్యోగులకు సిఐటియు అభినందనలు

శుక్రవారం జరిగిన ఒక రోజు సమ్మె విజయవంతమైన సందర్భంగా ఉద్యోగులకు సిఐటియు అభినందనలు తెలిపింది. పశ్చిమ బెంగాల్‌లోని టిఎంసి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూడా తన స్వంత ఉద్యోగులకు శత్రువుగా మారిందని సిఐటియు విమర్శించింది. రాష్ట్ర ప్రభుత్వ అణచివేత, నిషేధాజ్ఞలు, శిక్షార్హత చర్యలన్నింటినీ ధిక్కరించి ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్లకు సిఐటియు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. అలాగే పశ్చిమ బెంగాల్‌లో ఆందోళనలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతూ పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యను సిఐటియు ఖండించింది.

సెమీ కండక్టర పంపిణీపై భారత్, అమెరికా ఒప్పందం

న్యూఢిల్లీ : సెమీ కండక్టర్లకు సంబంధించి భారత్ – అమెరికాలు ఓ అవగాహన ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకున్నాయి. ఢిల్లీలో శుక్రవారం నిర్వహించిన వాణిజ్య సదస్సు -2023 కార్యక్రమంలో అమెరికా వాణిజ్య మంత్రి గినా రైమాండో, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్‌లు ఈ ఒప్పందంపై సంతకం చేశారు. ఇరు దేశాల మధ్య సహకారానికి ఈ ఒప్పందం తోడ్పడుతుందన్నారు. ఇరు దేశాల మధ్య సెమీ కండక్టర్లు, వాటికి సంబంధించి వాణిజ్య అవకాశాలతో పాటు ఎకోసిస్టమ్‌లో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కావాల్సిన విధి విధానాలపై చర్చించామని అన్నారు. ఇరు దేశాల మధ్య కొత్త వాణిజ్యం మరియు పెట్టుబడి అవకాశాలపై పెంపొందించేందుకు కావాల్సిన సహకారంపై చర్చలను తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లకు సంబంధించి అమెరికా కంపెనీలు తమ సరఫరా వ్యవస్థను వివిధ దేశాల మధ్య విస్తరించుకోవాలనే బలమైన ఆకాంక్షతో ఉన్నట్లు రైమాండో తెలిపారు. చివరిసారిగా 2017లో అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య సదస్సు జరిగింది. కరోనా , అనంతర పరిస్థితుల కారణంగా ఈ సదస్సు కొనసాగలేదు. మూడేళ్ల అనంతరం తిరిగి 2023లో ఈ సదస్సును తిరిగి ప్రారంభమైంది.

పిళ్లై వాంగ్మూలం ఉపసంహరణ

- దీని ఆధారంగానే కవితకు నోటీసులు
- ఇరువురిని ఒకేసారి విచారించనున్న ఇడి

ప్రజాశక్తి–న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టు అయిన అరుణ్ రామచంద్ర పిళ్లై గతంలో తాను ఇచ్చిన వాంగ్మూలాన్ని ఉపసంహరించుకున్నారు. ఈ వాంగ్మూలం ఆధారంగానే బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) నోటీసులు జారీ చేసింది. శనివారం ఆమె విచారణకు హాజరు కావాల్సివున్న నేపథ్యంలో పిళ్లై తన వాంగ్మూలం వెనక్కి తీసుకోవడం గమనార్హం. ఈ మేరకు ఆయన శుక్రవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)కి ఇచ్చిన వాంగ్మూలాన్ని ఉపసంహరించుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరారు. పిళ్లై దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు.. ఇడికి నోటీసులు పంపింది. శనివారం రామచంద్ర పిళ్లై వాంగ్మూలం ఆధారంగానే కవితను విచారించేందుకు ఇడి సిద్ధమవుతోంది. నిజానికి 9న ఆమెను విచారించాల్సి ఉంది. అయితే ఆమె ముందుగానే ఖరారైన షెడ్యూల్ కారణంగా విచారణకు హాజరు కాలేకపోతున్నానని.. 11న విచారణకు హాజరవుతానని ఇడికి తెలిపారు. ఈ నేపథ్యంలో నేడు అరుణ్ రామచంద్ర పిళ్లై ట్విస్ట్ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. కవితకు తాను బినామీనని పిళ్లై వాంగ్మూలం ఇచ్చినట్లు ఇడి పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆమె చెప్పినందునే పిళ్లై ఖాతాలోకి రూ.32 కోట్లు వచ్చాయని, మరో రూ.కోటి సొంత ఖాతాలో పడ్డాయని, సౌత్ గ్రూప్‌నకు 32.5 శాతం వాటాలున్నాయని వాగ్మూలంలో పేర్కొన్నట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. ఈ వాగ్మూలం ఉపసంహరించుకునేందుకు అనుమతివ్వాలని పిళ్లై కోరిన నేపథ్యంలో శనివారం నాడు కవిత, పిళ్లైని ఇరువురిని ఒకేసారి విచారించేందుకు ఇడి సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది. ఉదయం 11 గంటల ప్రాంతంలో ఢిల్లీలోని ఇడి కార్యాలయంలో ఈ విచారణ చేపట్టనున్నారు. మరోవైపు, కవిత సోదరుడు, రాష్ట్ర మున్సిపల్ వ్యవహారాల శాఖా మంత్రి కెటిఆర్ సైతం ఢిల్లీకి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. ఆయన రెండ్రోజుల పాటు ఢిల్లీలోనే ఉండేవీలుంది.

ఇడి కస్టడీకి సిసోడియా

కాగా ఇదే కేసులో అరెస్టు అయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు మరో వారం రోజుల ఇడి కస్టడి పొడిగించింది. అంతకు ముందు సిసోడియాను 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పిటిషన్‌లో ఇడి కోరింది. ఇప్పటివరకూ ఆయన సిబిఐ రిమాండ్‌లో ఉన్నారు. సిబిఐ రిమాండ్‌పై విచారణ ఇప్పటికే ఈ నెల 21కి వాయిదా పడగా తాజాగా న్యాయస్థానం ఆయనను వారం రోజుల ఇడి కస్టడీకి అప్పగించింది. మనీశ్ సిసోడియాతో పాటు కలిపి విచారించేందుకు ఇప్పటికే ఏడుగురికి నోటీసులు జారీ చేశామని ఇడి అధికారులు తెలిపారు. కవితకు, సిసోడియాకు ఉన్న వ్యాపార సంబంధాలపై ప్రశ్నిస్తామని సిబిఐ ప్రత్యేక కోర్టుకు తెలిపారు. కవిత, సిసోడియా, విజయ్ నాయర్ కుట్రకు పాల్పడ్డారని, సౌత్ గ్రూప్ ద్వారా రూ.100 కోట్లు ఆప్‌కి చెల్లించారని పేర్కొన్నారు. ఈ అభియోగాలపైనా కవితను ఇడి శనివారం నాటి విచారణలో ప్రశ్నించే వీలుంది.

బడ్జెట్ ప్రణాళికను ప్రకటించిన బైడెన్

వాషింగ్టన్ : అమెరికా కొత్త బడ్జెట్‌లో మిలిటరీ వ్యయాన్ని భారీగా పెంచేసింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ గురువారం వెల్లడించారు. 182 పేజీల ఈ బడ్జెట్ ప్రతిపాదనల్లో 2024 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం మొత్తం 6.9 లక్షల కోట్ల డాలర్లు ఖర్చు చేయాలని అంచనా వేశారు. వచ్చే పదేళ్లలో ద్రవ్యలోటను మూడు లక్షల కోట్ల డాలర్లకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు బడ్జెట్‌లో పేర్కొన్నారు. అమెరికా ఆర్థిక సంవత్సరం మన మాదిరి కాకుండా 2023 అక్టోబరు1 నుంచి మొదలై 2024 సెప్టెంబరు30 నాటికి ముగుస్తుంది. ఈసారి బడ్జెట్‌లో అమెరికా రక్షణ వ్యయాన్ని 84,200 కోట్ల డాలర్లకు పెంచారు. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 3.2 శాతం అంటే 2,600 కోట్ల డాలర్లు ఎక్కువ. మిలిటరీ

కార్యకలాపాల కోసం భారీగా ఖర్చు చేస్తుందని అమెరికాపై ఇప్పటికే విమర్శలు ఉన్నాయి. మిలిటరీ మీద పెద్దయెత్తున డబ్బు ఖర్చు చేస్తున్నారని కారాబకిస్ అనే వెల్మాంట్ వాసి షుల్జ్ పేర్కొన్నారు. పెంటగాన్ కోసం భారీగా కేటాయింపులు చేయడంపై టాక్స్ పేయర్స్ యూనియన్, నేషనల్ టాక్స్ పేయర్స్ యూనియన్ ఫౌండేషన్ (ఎన్‌టియుఎఫ్) గురువారం తీవ్ర ఆక్షేపణ తెలిపాయి. బైడెన్ రక్షణ బడ్జెట్ గురించే కాదు, పన్ను చెల్లింపుదారుల గురించి కూడా పట్టించుకోవాలని అన్నారు. ఉక్రెయిన్ యుద్ధం కోసం పెద్దయెత్తున డబ్బు మళ్లించడాన్ని, రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా పాత్రను నిరసిస్తూ గత నెలలో వాషింగ్టన్‌లో అమెరికన్లు భారీ ర్యాలీ నిర్వహించారు.

అమెరికా తన విస్తరణవాదాన్ని ఇతర దేశాల సరిహద్దుల వరకు తీసుకెళ్తోందని నిరసనకారులు పేర్కొన్నారు. బైడెన్ బడ్జెట్ ప్రతిపాదనలు చాలా నాన్ సీరియస్‌గా ఉన్నాయని అన్నారు. ఈ బడ్జెట్‌లో ఆయన కొత్త పన్నుల ప్రతిపాదనలు చేశారు. శత కోటీశ్వరుల ఆదాయం, ఆస్తులపై మినిమమ్ టాక్స్ కింద 25 శాతం పన్ను విధించారు. దీనిపై రిపబ్లికన్లు ఆధిపత్యం గల ప్రతినిధుల సభ స్పీకర్ మెక్ కార్థీ స్పందిస్తూ, 'మిస్టర్ ప్రెసిడెంట్! అమెరికా ఇప్పుడు ఆదాయ సమస్యతో బాధపడడం లేదు, వ్యయానికి సంబంధించిన సమస్యను ఎదుర్కొంటున్నది' అని అన్నారు.

ఇమ్రాన్ ఖాన్‌పై అరెస్టు వారంటు రద్దు

ఇస్లామాబాద్ : పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌పై జారీఅయిన నాన్ బెయిలబుల్ అరెస్టు వారంటును బెలూచిస్తాన్ హైకోర్టు సస్పెండ్ చేసింది. ప్రభుత్వ సంస్థలపై విద్వేష ప్రసంగం చేసినందుకు గానూ దాఖలైన కేసులో ఈ అరెస్టు వారంటు జారీ అయింది. కాగా ఈ చర్యను నిరసిస్తూ పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. క్వెట్టాలోని జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ జారీచేసిన నాన్ బెయిలబుల్ అరెస్టు ఉత్తర్వులను నిరసిస్తూ ఖాన్ పార్టీ బెలూచిస్తాన్ హైకోర్టులో పిటిషన్ వేసింది. అలాగే ఖాన్‌పై దాఖలైన ఎఫ్‌ఐఆర్‌ను కూడా రద్దు చేయాల్సిందిగా కోరింది. అరెస్టు వారంటును నిలుపుచేసిన బెలూచిస్తాన్ న్యాయమూర్తి జహీర్ ఉద్ దిన్ కాకర్ దీనిపై రెండు వారాల పాటు విచారణను వాయిదా వేశారు. దర్యాప్తు డైరెక్టర్ బెలూచిస్తాన్ ఇనస్పెక్టర్ జనరల్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీనియర్ ఎస్‌పి (లీగల్), ఫిర్యాదీదారునికి నోటీసులు జారీ చేశారు.

మే 14న టర్కీ అధ్యక్ష ఎన్నికలు

అంకారా : గత నెల్లో తీవ్ర భూకంపం సంభవించినప్పటికీ టర్కీలో షెడ్యూల్ కన్నా ఒక నెల ముందుగానే పార్లమెంటరీ, అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయి. మే 14న ఈ ఎన్నికలు నిర్వహించడానికి శుక్రవారం అధ్యక్షుడు రెసెప్ తైయిప్ ఎర్డోగన్ ప్రకటించారు. రెండు దశాబ్దాల పాటు అధికారంలో వున్న ఎర్డోగన్ ఈసారి కూడా ఎన్నికవాలని భావిస్తున్నారు. దశాబ్దాల కాలంలో దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ఎన్నికలుగా వీటిని పరిగణిస్తున్నారు. మరింత ప్రజాస్వామ్య పంథాలో పయనించడమా లేక బలమైన నేత ఎర్డోగన్ నిర్దేశించిన నిరంకుశ పంథాలో ముందుకు సాగడమా అనేది ఈ ఎన్నికలు నిర్ణయించనున్నాయి. 2003 నుండి ఎర్డోగన్ టర్కీని పాలిస్తున్నారు. మొదటగా ప్రధానిగా వున్నారు. ఆ తర్వాత 2014 నుండి అధ్యక్షుడిగా వున్నారు. కానీ ఈసారి ఎన్నికలు ఆయనకు పెను సవాలుగా నిలిచే అవకాశాలు వున్నాయి. ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం వంటి సమస్యలతో టర్కీ పోరాడుతోంది. కాగా గత నెల్లో సంభవించిన పెను భూకంపంలో ప్రభుత్వ ప్రతిస్పందన, సహాయక చర్యలను పలువురు నిశితంగా విమర్శిస్తున్నారు.

చైనా మధ్యవర్తిత్వంతో ఇరాన్, సౌదీ సంబంధాలు పునరుద్ధరణ

టెహరాన్ : సంబంధాలు తెగతెంపులు చేసుకున్న ఏడేళ్ళ తర్వాత మళ్ళీ సంబంధాలను పునరుద్ధరించుకోవడానికి ఇరాన్, సౌదీ అరేబియాలు అంగీకరించాయి. చైనాలో చర్చల తర్వాత ఆయా దేశాల్లో దౌత్య కార్యాలయాలను తిరిగి ప్రారంభించడానికి కూడా అంగీకరించాయని ఇరు దేశాల్లో ప్రభుత్వ మీడియా తెలిపింది. షియా పండితుడు నిమిర్ అల్ నిమిర్‌ను సౌదీ ఉరి తీసిన తర్వాత 2016లో సౌదీ దౌత్య కార్యాలయాలపై ఇరాన్ ఆందోళనకారులు దాడి చేశారు. దాంతో ఇరాన్‌తో సౌదీ సంబంధాలు తెంచుకుంది. తాజాగా ఇరు దేశాల మధ్య చర్చలు జరిగిన తర్వాత, రెండు మాసాల్లోగా దౌత్య సంబంధాలు పునరుద్ధరించుకోవడానికి, ఎంబసీలను, దౌత్య కార్యాలయాలను తిరిగి ప్రారంభించడానికి ఇరాన్, సౌదీలు అంగీకరించాయని సంయుక్త ప్రకటనను ఉదహరిస్తూ ఇరాన్ అధికార వార్తా సంస్థ ఇర్నా తెలిపింది. సౌదీ అధికార వార్తా సంస్థ కూడా ఈ ప్రకటనను ప్రచురించింది. రెండు

చైనా విదేశాంగ మంత్రి సమక్షంలో చర్చల్లో పాల్గొన్న సౌది, ఇరాన్ ప్రతినిధులు

దేశాల మధ్య సమస్యలను పూర్తిగా పరిష్కరించుకోవడానికి గానూ మార్చి 6వ తేదీన ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ షామ్‌ఖాని బీజింగ్ వెళ్ళారు. అక్కడ ఆయన సౌదీ ప్రతినిధితో ముమ్మరంగా చర్చలు జరిపారు. ఈ రెండు దేశాలు ఒప్పందం కుదుర్చుకోవడం చైనాకు ప్రధానంగా దౌత్యపరంగా దక్కిన విజయం.

జిన్‌పింగ్ తిరిగి ఎన్నిక

(మొదటిపేజి తరువాయి)

అధిగమించి నిలకడైన అభివృద్ధితో ముందుకు సాగుతున్నది. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయ రంగం పునాదిగా అధునాతన సోషలిస్టు చైనా నిర్మాణమే తన లక్ష్యమని అక్టోబరులో జరిగిన చైనా కమ్యూనిస్టు పార్టీ మహాసభ ఉద్ఘాటించింది.

రెండవ అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనా ఈ దశాబ్దాంతానికి నెంబర్ వన్‌గా ఎదగనుందని ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ ద్రవ్య సంస్థలు అంచనా వేశాయి.. ప్రపంచంపై తన ఆధిపత్యాన్ని యథేచ్ఛగా కొనసాగించడం కోసం, సోషలిస్టు చైనాను ఎదగనీయకుండా చేయాలని అగ్రరాజ్యం వేస్తున్న ఎత్తులకు చెక్ పెడుతూ బహుళ ధ్రువ ప్రపంచం కోసం రష్యా తదితర దేశాలతో కలసి కృషి చేస్తున్నది.

జిన్‌పింగ్‌కు అభినందనల వెల్లువ

మూడోసారి చైనా అధ్యక్షుడిగా ఎన్నికైన జీ జిన్‌పింగ్‌కు ప్రపంచం నలుమూలల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ జిన్‌పింగ్‌కు అభినందన సందేశం పంపారు. అధ్యక్షుడుగా జిన్‌పింగ్‌ను మూడోసారి కొనసాగించాలని చైనా పార్లమెంట్ తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రతిష్టాత్మకమైనదిగా భావిస్తున్నారు. చైనా ఆర్థికాభివృద్ధి, సామాజికాభివృద్ధిని పెంపొందిస్తూ, అంతర్జాతీయ వేదికపై చైనా ప్రయోజనాలను పరిరక్షిస్తూ జిన్‌పింగ్ రూపొందించిన వ్యూహాలు, విధి విధానాలు చైనా ప్రజల మద్దతును పొందాయని పుతిన్ తన అభినందన సందేశంలో పేర్కొన్నారు. ఉభయ పక్షాల సంయుక్త కృషితో వివిధ రంగాల్లో రష్యా, చైనా సహకారం కొనసాగుతుందని, ఫలవంతమైన ఫలితాలను అందిస్తుందని ఆశిస్తున్నట్లు పుతిన్ తెలిపారు.

కొరియా వర్కర్స్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కొరియా డెమోక్రటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ప్రభుత్వ వ్యవహారాల కమిషన్ చైర్మన్ కిమ్ జోంగ్ ఉన్ కూడా జీకి అభినందనలు తెలుపుతూ సందేశం పంపారు. ఉత్తర కొరియా, చైనాల మధ్య సాంప్రదాయసిద్ధంగా కొనసాగే స్నేహపూర్వక సంబంధాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తున్నట్లు కిమ్ తెలిపారు. ఇరు పార్టీల, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్త శకం అవసరాలకు అనువైన రీతిలో సంబంధాలు మరింత అభివృద్ధి చెందుతాయని భావిస్తున్నట్లు కిమ్ తెలిపారు.

ఇడికి మరిన్ని అధికారాలు

- కొత్త నిబంధనలతో రెండు నోటిఫికేషన్లు జారీ
- రాజకీయ ప్రముఖులు, ఎన్జీవో సంస్థల 'నిర్వచనం'లో మార్పులు
- ఎప్పుడు కావాలంటే అప్పుడు..ఇడికి సమాచారం
- సార్వత్రిక ఎన్నికలకు ముందు తాజా ఉత్తర్వులపై సర్వత్రా అనుమానాలు

న్యూఢిల్లీ : 2024 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మోడీ సర్కార్ 'కేంద్ర దర్యాప్తు సంస్థ'లకు మరిన్ని అధికారాల్ని కట్టబెట్టింది. 'మనీ లాండరింగ్ చట్ట' (పీఎంఎల్‌ఏ) పరిధిని మరింత విస్తరిస్తూ, 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్'ను రాజకీయ ఆయుధంగా మార్చుతోంది. ప్రతి రాష్ట్రంలో రాజకీయ నాయకుల్ని, ఎన్జీవో సంస్థల్ని 'ఈడీ' టార్గెట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్షాల ప్రభుత్వాల్ని కూల్చడానికి ఇడి సోదాలు, సీబీఐ కేసులు, ఐటీ దాడుల్ని...మోడీ సర్కార్ ప్రయోగిస్తూ వస్తోంది. తద్వారా ప్రతిపక్షాల్ని బలహీనపరుస్తూ ఆయా రాష్ట్రాల్లో రాజకీయ లక్ష్యాల్ని సాధించుకుంటోందన్న విమర్శలున్నాయి. మరికొద్ది నెలల్లో దేశమంతటా సార్వత్రిక ఎన్నికల వేడి ఏర్పడనున్నది. ఈ నేపథ్యంలో 'ఇడి' అధికారాల్ని విస్తరిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ తాజాగా రెండు నోటిఫికేషన్లు జారీచేయటం పలు అనుమానాలకు తావిస్తోంది.

ఏమిటా మార్పులు?

రాజకీయ నాయకులు, ప్రముఖులు, రాష్ట్రాల సిఎంలు, రాష్ట్ర ప్రభుత్వ అధిపతులు, సీనియర్ నాయకులు, సైనిక అధికారులు, న్యాయ వ్యవస్థ, మిలటరీ ఉన్నతాధికారులు, రాష్ట్రాల కార్పొరేషన్ అధిపతులు, ప్రముఖ రాజకీయ పార్టీల ప్రతినిధులు..వీరందర్నీ 'పొలిటికల్లీ ఎక్స్‌పోజ్డ్ పర్సన్స్'గా (పీఈపీ) నోటిఫికేషన్ పేర్కొన్నది. ఈ నోటిఫికేషన్ ప్రకారం, వీరి ఆర్థిక లావాదేవీల్ని ప్రత్యేకంగా వర్గీకరిస్తూ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఇకపై ఆ సమాచారాన్ని నిల్వ చేయాల్సి ఉంటుంది. ఇడి ఎప్పుడు కావాలంటే, అప్పుడు ఆ సమాచారం పొందే అధికారముంది. ఎన్జీవో సంస్థల నగదు లావాదేవీల్ని బ్యాంకులు ప్రత్యేకంగా వర్గీకరిస్తాయి. తమ క్లయింట్స్ వివరాల్ని 'నిటి ఆయోగ్'కు తెలపాల్సి ఉంటుంది. ఆర్థిక లావాదేవీల చరిత్ర అంతా ఇడికి అందుబాటులో ఉంచుతాయి. ఆర్థిక సమాచారాన్ని బ్యాంకులు ఎలా అందజేయాలి, ఎంతకాలం పాటు ఆ సమాచారాన్ని నిల్వ ఉంచాలి? అన్నది వివరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే..దేశంలోని ప్రతిఒక్క రాజకీయ ప్రముఖుడి ఆర్థిక సమాచారం ఇకపై ఇడికి అందుబాటులో రానున్నది.

121 మందిపై ఇడి దాడులు

ఈ ఏడాది రాజస్థాన్, తెలంగాణ, కర్నాటక సహా కీలక రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2024 మే తర్వాత సార్వత్రిక ఎన్నికలు రాబోతున్నాయి. పలు రాష్ట్రాల్లో రాజకీయ ప్రత్యర్థులపైకి కేంద్ర దర్యాప్తు సంస్థల్ని మోడీ సర్కార్ ఉసిగొల్పుతోంది. కేసుల పేరుతో వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతోంది. 2014 తర్వాత ప్రతిపక్షాలకు చెందిన 121మంది రాజకీయ నాయకులపై ఇడి దాడులు జరిగాయి. బీహార్‌లో ఆర్జేడీ నేతలపై గతకొన్ని రోజులుగా ఇడి దాడులు చేస్తోంది. దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్జీవోలను కేంద్రం టార్గెట్ చేస్తోంది. ఎఫ్‌సీఆర్‌ఏ నిబంధనల్ని కఠినతరం చేసి విదేశాల నుంచి ఎన్జీవో సంస్థలు విరాళాలు స్వీకరించకుండా చేసింది.

విపత్తుల నష్టనివారణకు సాంకేతికత

- ఎన్‌పిడిపిఆర్ సమావేశంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టం, విధ్వంసాలను తగ్గించేందుకు భవిష్యత్ సాంకేతికలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, స్పందించడం కన్నా సానుకూలంగా ఆలోచించి, వ్యవహరించాలని ప్రధాని మోడీ పేర్కొన్నారు. నేషనల్ ప్లాట్‌ఫారం ఫర్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ (ఎన్‌పిడిఆర్‌ఆర్) మూడో సమావేశాన్ని ప్రధాని ఢిల్లీలో ప్రారంభించారు. "ప్రకృతి వైపరీత్యాలను మనం ఆపలేం. కానీ, వాటివల్ల కలిగే నష్టాలను మనం తగ్గించగలం. స్పందించడం కన్నా సానుకూలంగా వ్యవహరించాల్సి వుంది. సానుకూలంగా వ్యవహరించడానికి దేశంలో గతంలో నెలకొన్న పరిస్థితి ఏమిటి? ప్రస్తుతం నెలకొన్న పరిస్థితి ఏమిటి? ఐదు దశాబ్దాల స్వాతంత్ర్యం అనంతరం కూడా ప్రకృతి విపత్తులను ఎదుర్కొనడానికి దేశంలో ఎలాంటి చట్టం లేదు." అని మోడీ పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లోని కచ్‌లో భూకంపం సంభవించిన తర్వాత విపత్తు నిర్వహణా చట్టం తీసుకువచ్చిన మొదటి రాష్ట్రం గుజరాత్ అని చెప్పారు. ఈ చట్టం ప్రాతిపదికనే, కేంద్రం కూడా 2005లో జాతీయ విపత్తు నిర్వహణా చట్టాన్ని తీసుకువచ్చిందని చెప్పారు. ఆ తర్వాత జాతీయ విపత్తు నిర్వహణా అథారిటీని ఏర్పాటు చేశామన్నారు. విపత్తులను మరింత సమర్థవంతంగా, మెరుగైన రీతిలో ఎదుర్కొనాలంటే భవిష్యత్ సాంకేతికతలతో సాంప్రదాయ ఇళ్ళ నిర్మాణాన్ని, పట్టణ ప్రణాళికా క్రమాన్ని మరింత సుసంపన్నం చేయాల్సి వుందని అన్నారు. అలాగే వాస్తవ కాల అంచనాలతో కూడిన మౌలిక సదుపాయాలు కూడా తక్షణావసరమని అన్నారు. టర్కీ, సిరియాల్లో పెద్ద ఎత్తున భూకంపం సంభవించిన తర్వాత దేశ విపత్తు సహాయక చర్యలను యావత్ ప్రపంచం అభినందించిందని ఇది ప్రతి ఒక్క భారతీయుడికి గర్వకారణంగా వుండాలన్నారు. అమిత్ షా మాట్లాడుతూ, టర్కీ, సిరియాల్లో భారత్ చేపట్టిన సహాయక చర్యలను ప్రశంసించారు.

ఆస్తి పన్నును వ్యతిరేకిస్తూ నేడు జమ్ముకాశ్మీర్‌లో బంద్

శ్రీనగర్ : కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్ముకాశ్మీర్‌లో మోడీ ప్రభుత్వం విధించిన ఆస్తిపన్నుతో కాశ్మీర్‌లోయలో కలకలం మొదలైంది. ఈ పన్నును వ్యతిరేకిస్తూ శనివారం ప్రతిపక్షాలు, వ్యాపారులు, వాణిజ్య సంస్థలతో పాటు స్థానిక బిజెపి విభాగం జెసిసిఐ కూడా ఈ బంద్‌కు పిలుపునివ్వడం గమనార్హం. మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఏప్రిల్ 1 నుండి అమల్లోకి రానున్న ఈ పన్నును ఉపసంహరించుకోవాలని ధ్వజమెత్తాయి. ఆస్తిపన్ను విధించే అధికారం ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఉందని, పన్ను విధించేందుకు ఓ విధానముందని జమ్ము చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (జెసిసిఐ) అధ్యక్షుడు అరుణ్ గుప్తా పేర్కొన్నారు. ప్రస్తుతం జమ్ముకాశ్మీర్‌లో ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికైన ప్రభుత్వం లేదని అన్నారు. ఈ సమస్యపై నిర్ణయం తీసుకోవడానికి ఎన్నికైన మున్సిపాలిటీలను పరిపాలనా యంత్రాంగం అనుమతించాలని అన్నారు. ఎస్ఆర్ఒ జారీ చేయడం ద్వారా పరిపాలనా యంత్రాంగం స్థానిక సంస్థలను దాటవేసిందని అన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్‌జి) ఆస్తిపన్ను విధించడం దురదృష్టకరమని.. ఇది ఎన్నికైన ప్రభుత్వానికి వచ్చే ప్రత్యేకాధికారమని చెప్పారు. సంప్రదింపులు, చర్చలు, సలహాలులేకుండా ఏకపక్షంగా పన్ను విధింపు నిర్ణయాన్ని తీసుకున్నారని మండిపడ్డారు. జెసిసిఐ జమ్ము ప్రాంతంలోని ప్రముఖ వ్యాపారుల కూటమి. బిజెపికి కంచుకోటగా ఉన్న జెసిసిఐ సమ్మెకు పిలుపునివ్వడంతో.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావచ్చని రాజకీయ విమర్శకులు పేర్కొంటున్నారు. ఆస్తిపన్ను విధించని ఏకైక రాష్ట్రం జమ్ముకాశ్మీర్. అయితే ఆర్టికల్ 370 రద్దు ముందు వరకు ప్రజల ఆందోళనలతో పాలక ప్రభుత్వాలు ఆ పన్ను నిర్ణయాన్ని వెనక్కుతీసుకున్నాయి. 2019లో మోడీ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో అక్కడి ప్రజల జీవన పరిస్థితులు చిన్నాభిన్నమవడం గమనార్హం.

ఇండోనేషియాలో కొండచరియలు ప్రమాదం

- 30కి చేరిన మృతులు

జకార్తా : ఇండోనేషియాలో భారీ వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడి మరణించిన వారి సంఖ్య 30కి చేరుకుంది. ఎడతెరిపి లేని కుండపోత వర్షాల కారణంగా ఇండోనేషియాలోని సెరాసన్ ద్వీపంలో సోమవారం కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో మృతి చెందిన వారి సంఖ్య 30కి చేరుకుందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని శుక్రవారం అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరో 24 మంది ఆచూకీ ఇంకా దొరకలేదని తెలిపారు. కొండచరియలు విరిగిపడడం వల్ల గెంటింగ్ పట్టణంలో 4 మీటర్ల లోతులో 30 ఇళ్లు సమాధి అయ్యాయి. ఇక పంగల్కన్ గ్రామంలో సమాధి అయిన ఇళ్లలో 9 మృతదేహాలను గురువారం కనుగొన్నట్లు ప్రభుత్వ ప్రతినిధి మొహమ్మద్ మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనలో మరో 24 మంది గల్లంతయ్యారని మొహమ్మద్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ విద్యుత్ తీగలన్నీ తెగిపోయాయి. వాతావరణ పరిస్థితులు మెరుగుపడిన తర్వాత కమ్యూనికేషన్ లైన్లను పునరుద్ధరించనున్నట్లు మొహమ్మద్ పేర్కొన్నారు. కొండచరియలు విరిగి పడిన ప్రదేశంలో సమాధైన మృతదేహాల కోసం పోలీసులు, సైనిక సిబ్బందితోపాటు రెస్క్యూ సిబ్బంది దాదాపు 700 మంది తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రమాదంతో నిరాశ్రయులైన 1300 మందిని సహాయక శిబిరాలకు తరిలించినట్లు నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ చీఫ్ సుహర్యాంటో తెలిపారు. ఇండోనేషియాలో లక్షలాది మంది ప్రజలు పర్వత ప్రాంతాల్లో లేదా.. నదులకు దగ్గరగా నివశిస్తుంటారు.

మీకోసం

బెండకాయలు కోసే ముందు చాకుకు నిమ్మ చెక్క రుద్దితే ముక్కలు జిగురు రాకుండా ఉంటాయి.

జీవన సౌరభం

ఏదీ శాశ్వతం కాదని గ్రహించి స్వేచ్ఛగా జీవించడమే ఆనందం.

చదువుల కూతురు

సారంపల్లి గ్రామంలో రాజయ్య అనే రైతు ఉన్నాడు. అతనికి భార్య రమ్య, కూతురు కావ్య ఉన్నారు. ఉన్న కొద్దిపాటి భూమిలోనే వ్యవసాయంచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కావ్య ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది.

ఓ ఏడాది వేసవి కాలంలో ఎండలు బాగా కాశాయి. దాంతో పంటలకు సరిపడా నీరు అందలేదు. రాజయ్య పంట ఎండిపోయింది. పొలాన్ని చూసి రాజయ్య ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్ళాడు. ఇప్పుడు కుటుంబం ఎలా గడుస్తుందని బాధపడ్డాడు. కావ్య బడి నుంచి ఇంటికి వచ్చేసరికి తల్లిదండ్రులు ఇద్దరూ విచారిస్తూ కూర్చున్నారు.

'ఏమైంది అమ్మ? ఏం జరిగింది?' అని కావ్య అడిగింది.

రమ్య జరిగిన విషయం చెప్పింది. కావ్య కూడా దిగులుగా కూర్చొండిపోయింది. అప్పుడే నిర్ణయించుకుంది. ఎన్ని కష్టాలు వచ్చినా చదువు ఆపకూడదనుకుంది. బాగా చదివి ఉద్యోగం చేసి, అమ్మా నాన్నలకు సహాయపడాలని అనుకుంది. అప్పటి నుంచీ ఒక్కరోజూ కూడా సెలవు పెట్టకుండా బడికెళ్లసాగింది. టీచర్లు చెప్పిన పాఠాలు శ్రద్ధగా చదువుకుంది. దాంతో మంచి మార్కులు వచ్చేవి. కావ్య ప్రతిభ చూసి, చాలామంది దాతలు సహాయం కూడా చేశారు. దాంతో తాను అనుకున్న డాక్టర్ చదువు పూర్తి చేసింది. కొన్నాళ్లకు డాక్టర్ వృత్తిలో చేరింది. చదువుల తల్లి కావ్యను చూసి తల్లిదండ్రులు గర్వించారు. తమ కష్టాలు తీరాయని సంతోషపడ్డారు.

– మల్లు గారి అక్షయ
5వ తరగతి,
జక్కాపూర్, సిద్ధిపేట జిల్లా,
96033 28820.



దారి చూపండి

చిన్నారులూ, ఇక్కడ ఉన్న ఓ జంతువు, పిల్ల కోసం వెతుకుతుంది. మరి దారి చూపి సాయం చేయరూ!

నేను గీసిన బొమ్మ

– కె.భవాని,
9వ తరగతి,
రాయలాపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఉచితంగా అంబులెన్స్ సేవలు

ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగికి వైద్యం చేసి, ప్రాణాలు నిలబెట్టిన డాక్టర్ల పట్ల ఎంత కృతజ్ఞతా భావంతో ఉంటామో... అంబులెన్స్ డ్రైవర్లనూ అదే దృష్టితో చూస్తాం. గౌరవిస్తాం. వారు కూడా రోగిని సరైన సమయంలో ఆసుపత్రికి తీసుకెళ్లాలని, రోగి ప్రాణాలను నిల బెట్టాలన్న తపనతో డ్రైవింగ్ చేస్తారు. ఇంత డిమాండ్ ఉన్న ఈ అంబులెన్స్ సేవలను ఉచితంగా అందిస్తున్నారు మణికందన్. కుటుంబ ఆదాయం లేకపోయినా ప్రజలకు సరైన సమయంలో వైద్యం అందాలన్న ఆకాంక్షతో 24/7 అందుబాటులో ఉంటున్నారు.

పుదుచ్చేరిలోని రామనాథపురం గ్రామానికి చెందిన మణికందన్ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ డిప్లొమా చేశారు. చిన్న వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అయితే విలియనూర్ ప్రాంతం అంతా కొండలు, గుట్టలతో నిండి ఉంటుంది. పట్టణానికి దూరంగా విసిరేసినట్లు ఊళ్లు ఉంటాయి. ఒక ఊరి నుంచి మరొక ఊరుకు వెళ్లాలంటే పొలాలు, కొండగట్లు దాటుకొని పోవాలి. రోడ్డు మార్గం కూడా అంతంత మాత్రంగా ఉంటుంది. ఆసుపత్రికి వెళ్లాలంటే రెండు, మూడు గంటలు ప్రయాణించాలి. ఎమర్జెన్సీ అయితే ఇక ఆ మనిషిపై ఆశలు వదులుకోవడమే. సరైన సమయంలో వైద్యం అందక, ఆసుపత్రికి తీసుకెళ్లే వాహనాలు లేక ప్రాణాలు కోల్పోయినవారు ఎంతోమంది. ఇటువంటి విషాద ఘటనలు విలియనూర్ చుట్టుపక్కల పల్లె గ్రామాల్లో సర్వసాధారణం.

తొమ్మిదేళ్ల క్రితం రామనాథపురంలో ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో మణికందన్ తమ్ముడు కలాం తీవ్రంగా గాయపడ్డాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న తమ్ముడిని పట్టుకుని ద్విచక్రవాహనం మీద ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అప్పటికే తీవ్ర రక్తస్రావం అయ్యి కోమాలోకి వెళ్లాడు. రెండు రోజులు తర్వాత ప్రాణాలు వదిలాడు. ఈ ఘటన తర్వాత మణికందన్ కుటుంబసభ్యులు చాలా రోజులు తిరిగి మనుషులు కాలేకపోయారు. తండ్రి కుంగిపోయాడు. ఇటువంటి పరిస్థితి ఏ ఇంట్లోనూ చోటు చేసుకోకూడదని మణికందన్ నిర్ణయించుకున్నాడు.

అప్పు చేసి మరీ

లక్షలు ఖర్చుపెట్టి అంబులెన్స్ కొన్నాడు. అందుకు బ్యాంకులో అప్పు చేశాడు. కలాం ట్రస్టు పేరుతో అంబులెన్స్‌తో గ్రామాల్లో తిరుగుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న రోగులను గుర్తించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళుతున్నాడు. అత్యవసర వేళలోనూ తనను సంప్రదించాలని కోరుతూ గ్రామస్తులకు ఫోన్ నెంబర్ ఇచ్చాడు. మొదట తండ్రి నడరాజన్ అంబులెన్స్ డ్రైవర్‌గా 2016 నుంచి సేవలు అందించాడు. కొడుకును

పోగొట్టుకున్నానన్న దిగులుతో రెండేళ్ల తర్వాత చనిపోయాడు. అప్పటి నుంచీ మణికందనే డ్రైవర్‌గా సేవలు అందిస్తున్నాడు. కుటుంబ పోషణ కష్టమవుతున్నా సర్దుకుపోతున్నారు. అంబులెన్స్ నిర్వహణకు ప్రతినెలా చాలా ఖర్చు అవుతోంది. అయినా అంబులెన్స్ ఉచిత సేవలు నిలిపివేయకుండా కుటుంబ సభ్యులు సహకరిస్తున్నారు.

లాక్‌డౌన్‌లో

కోవిడ్ సమయంలో చాలా మంది వైరస్ బారిన పడ్డారు. రామనాథపురం గ్రామ చుట్టు పక్కల ఊళ్లు అయిన సెల్లిపేట, తొండమనాథం, కూడపాక్కం, అరసూర్, విలియనూర్, సుల్తాన్‌పేట ప్రాంతాల్లో రోగులను ఆసుపత్రికి తీసుకెళ్లాడు. గర్భిణీలను, ప్రమాదంలో గాయపడిన వారిని సరైన సమయంలో వైద్యశాలకు తీసుకెళ్లి ప్రాణాలను కాపాడాడు. సామాన్య ప్రజలే కాదు... ప్రభుత్వ ఉద్యోగస్తులు, అధికారులు కూడా మణికందన్ అంబులెన్స్‌ను సంప్రదిస్తున్నారు. ఇప్పటివరకూ 2600 మంది రోగులకు ఉచిత అంబులెన్స్ సేవలు అందించారు. ఇన్ని ఊళ్లకు ఒక్క అంబులెన్స్ సరిపోవడం లేదు. దాంతో రెండేళ్ల క్రితం మరో చిన్న వ్యాన్ కొనుగోలు చేసి, డ్రైవర్‌ను నియమించాడు. పట్టుకన్ను జంక్షన్ దగ్గర ఒకటి, విల్లియ నూర్ పాస్ రోడ్‌లో మరొకటి ఉంచి సమీప ప్రాంతాలన్నింటికి నిమిషాల్లో చేరుకుంటున్నారు. ఆ డ్రైవర్‌కు జీతం ఇస్తున్నాడు. కాని ప్రయాణికులు, రోగుల దగ్గర మాత్రం డబ్బు తీసుకోవడం లేదు. వారు ఇస్తున్నా 'వద్దు'ని చెబుతున్నాడు. మానవతా దృక్పథంతో మణికందన్ చేస్తున్న సేవలను గుర్తించిన అధికారులు అవార్డులు అందించి, అభినందించారు. ఇటీవలే వరల్డ్ హ్యుమానిటేరియన్ ఫౌండేషన్ మణికందన్‌కు అవార్డు అందించి, సత్కరించింది. 'ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని నిమిషాల వ్యవధిలో, సంఘటనా స్థలానికి ఆసుపత్రికి చేర్చినప్పుడు కలిగిన ఆనందం ముందు ఈ అవార్డులు, అభినందనలు చాలా చిన్నవి' అంటారు మణికందన్.

పొడి దగ్గు వేధిస్తుందా?

పొడి దగ్గుతో బాధపడేవారు రాత్రిళ్లు నిద్రపట్టక ఇబ్బంది పడుతుంటారు. దాని నుంచి విముక్తి పొందాలనుకుంటే చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే సరి..

లికోరైస్ (అతి మధురం) : పొడి దగ్గు నుంచి ఉపశమనం పొందాలనుకుంటే లికోరైస్ తినవచ్చు. ఇది పొడి దగ్గుతో బాధపడే వారికి గొప్ప ఉపశమనాన్ని ఇస్తుంది. నోటిలో ఒక చిన్న లికోరైస్ ముక్కను నమిలితే పొడిదగ్గు మాయమవుతుంది. ఇది కాకుండా, టీలో లికోరైస్ స్టిక్ వేసి తినవచ్చు. శీఘ్ర ఫలితాల కోసం దీన్ని రోజుకు 2–3 సార్లు ఉపయోగించండి. అయితే, గర్భిణీలు, అధిక రక్తపోటు ఉన్న రోగులు లికోరైస్ తినకూడదు. తేనెలో లికోరైస్ పౌడర్ కలిపి తీసుకోవచ్చు.

తులసి : కొన్ని తులసి ఆకులను నీటిలో వేసి మరిగించి టీలా తాగవచ్చు. తులసి టీని రోజుకు రెండు మూడు సార్లు తాగితే పొడి దగ్గు నుంచి ఉపశమనం లభిస్తుంది.

వెల్లుల్లి : ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలను పాలల్లో బాగా మరిగించాలి. ఈ పాలలో చిటికెడు పసుపు కలుపుకుని తాగాలి. ఇలా చేస్తే.. పొడి దగ్గు నుండి త్వరగా ఉపశమనం ఉంటుంది.

అల్లం, తేనె : కొన్ని అల్లం ముక్కలను నీటిలో ఉడకబెట్టి అందులో ఒక చెంచా తేనె మిక్స్ చేసి తినాలి. రోజుకు రెండుసార్లు ఈ నీటిని తాగడం వల్ల పొడి దగ్గు త్వరగా తగ్గుతుంది.

విడివిడి రెండు ప్రాణాలిలా...

నటుడు నాగ శౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'. ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ ఫీల్ గుడ్ రొమాంటిక్ ఫిల్మ్‌లో మాళవిక నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. టీజీ విశ్వ ప్రసాద్, పద్మజ దాసరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం మార్చి 17న విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్లు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా చిత్రం నుంచి మోడీ సాంగ్‌ను విడుదల చేశారు. 'నీతో ఈ గడిచిన కాలం'అంటూ సాగిన ఈ గీతం ఆద్యంతం ఆకట్టుకొంటుంది. కళ్యాణి మాలిక్ స్వరపరిచారు. భాస్కర భట్ల రవికుమార్ అద్భుతమైన సాహిత్యం అందించారు. గీతామాధురి, కళ్యాణి మాలిక్‌లు ఈ పాటను ఎంతో అందంగా ఆలపించారు. హీరోహీరోయిన్లు ఒకరిపై ఒకరికున్న ఇష్టాన్ని, ప్రేమని తెలిపేలా సాగిన ఈ సాంగ్‌లో హీరో–హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ, విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి.

'మూడో కన్ను' ఆంథాలజీ సినిమా

అమెరికాలో జరిగిన యథార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కుతున్న 'మూడో కన్ను' సినిమాకు నలుగురు దర్శకత్వం వహిస్తున్నారు. సూరత్ రాంబాబు, కె. బ్రహ్మయ్య ఆచార్య, కృష్ణమోహన్, మావిటి సాయి సురేంద్రబాబు దర్శకత్వంలో రాబోతోన్న ఈ సినిమాని సునీత రాజేందర్, డైరెక్టర్ కె. వి. రాజమహి నిర్మిస్తున్నారు. నాలుగు కథలను, నలుగురు దర్శకులు తెరకెక్కిస్తున్న ఈ మూవీలో కీలకపాత్ర పోషిస్తున్న సీనియర్ నటుడు సాయికుమార్ మాట్లాడుతూ, 'కొత్త కథతో వస్తున్న కొత్తవాళ్లను ఎంకరేజ్ చేయడానికి ఈ సినిమా చేస్తున్నాను' అని అన్నారు. సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ అంశాలతో ఈ ఆంథాలజీ చిత్రాన్ని నిర్మించారు. ఇటీవలే సినిమా షూటింగ్ ముగించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఏప్రిల్‌లో సినిమా విడుదలవుతోంది. నిరోష, సూర్య, నాగ మహేష్, కౌశిక్ రెడ్డి తదితరులు నటిస్తున్నారు.

ఎన్‌బికె -108 కూతురు వచ్చేసింది!

బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబోలో రాబోతోన్న ఎన్‌బికె-108 చిత్ర షూటింగ్‌లో శ్రీలీల షూట్ మొదలైంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై హరీష్ గారపాటి, హరీష్ పెద్ది నిర్మిస్తున్న ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ చిత్రంలో బాలకృష్ణ తండ్రి పాత్రలో కనిపించనున్నారు. ఆయన కూతురుగా నటిస్తున్న శ్రీలీల తాజాగా షూటింగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను సెట్‌లోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకొంటోంది.

వరుణ్ సందేశ్ కొత్త చిత్రం 'చిత్రం చూడరా'

వరుణ్ సందేశ్ హీరోగా, ధన్‌రాజ్, కాశీ విశ్వనాథ్ ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న కొత్త సినిమా నుంచి తాజాగా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'చిత్రం చూడరా' టైటిల్‌తో రాబోతోన్న ఈ చిత్రానికి ఆర్ఎన్ హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు. బీఎం సినిమాస్ బ్యానర్‌పై రూపొందిస్తున్నారు. శేషు మారంరెడ్డి, బోయపాటి భాగ్యలక్ష్మి నిర్మిస్తున్నారు. రధన్ సంగీతం అందిస్తున్నారు. 'అల్లరి' రవిబాబు, తనికెళ్ల భరణి, రాజా రవీంద్ర, శివాజీ రాజా, శీతల్ భట్, మీనా కుమారి, అన్నపూర్ణమ్మ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఓటీటీలోకి 'రానానాయుడు'

రానా, వెంకటేశ్ కీలక పాత్రల్లో నటించిన యాక్షన్ క్రైమ్ డ్రామా సిరీస్ 'రానా నాయుడు. అమెరికన్ టీవీ సిరీస్ 'రే డొనొవాన్'ను స్ఫూర్తిగా తీసుకుని భారతీయ ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా తీర్చిదిద్దారు. శుక్రవారం నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ మొదలైంది. అయితే, చాలా ఆలస్యంగా మొదలవడం గమనార్హం. మొత్తం పది ఎపిసోడ్‌లు ఉండగా, ఒక్కో ఎపిసోడ్ 45–50 నిమిషాల నిడివిని కలిగి ఉన్నాయి. హిందీ, తెలుగుతో పాటు, ఇంగ్లీష్, తమిళ్, మలయాళం, స్పానిష్ ఆడియోతో అందుబాటులో ఉంది. ఇంగ్లీష్, హిందీ సబ్‌టైటిల్స్‌తో కూడా ఇది స్ట్రీమింగ్ అవుతోంది. అగ్రహీరోలు కలిసి నటిస్తున్న తొలి వెబ్‌సిరీస్ కావడంతో దీనిపై ప్రేక్షకులకు మంచి అంచనాలు ఉన్నాయి.

సినిమా మీద ఆసక్తితోనే...

కమెడియన్ వేణు గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. బలగం చిత్రంతో దర్శకుడిగా మారిన వేణు ప్రముఖ కామెడీ షో జబర్దస్త్‌తో పాపులర్ అయ్యాడు. అంతకు ముందే సినిమాల్లో కమెడియన్‌గా నటించిన వేణుకు జబర్దస్త్ మంచి గుర్తింపు తెచ్చి పెట్టింది. కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల వేణు ఈ షో నుంచి బయటకు వచ్చాడు అని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో అడిగిన ఈ ప్రశ్నకు ఆయన స్పందించారు. 'విభేదాల కారణంగా నేను జబర్దస్త్ నుంచి బయటకు వచ్చాను అనడంలో వాస్తవం లేదు. కేవలం సినిమాపై ఇష్టంతోనే ఆ షో వదిలేశాను. మొదటి నుండి నా లక్ష్యం సినిమానే. ఫుల్ టైం సినిమాల్లో రాణించాలనే కోరికతోనే జబర్దస్త్ వీడాను.' అన్నారు.

అశ్విన్‌కు ఆరు

ఖవాజా డబుల్ సెంచరీ మిస్
గ్రీన్ సెంచరీ
ఆస్ట్రేలియా 480ఆలౌట్

అహ్మదాబాద్: బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరుగుతున్న నాల్గో టెస్ట్‌లో టీమిండియా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆరు వికెట్లతో రాణించాడు. అశ్విన్‌కు తోడు ఓవర్‌నైట్ స్కోర్ 4 వికెట్ల నష్టానికి 255పరుగులతో శుక్రవారం రెండోరోజు ఆటను కొనసాగించిన ఆస్ట్రేలియా జట్టు 480 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా(180; 422బంతుల్లో 21ఫోర్లు) టాప్ స్కోరర్. రెండోరోజు ఆటలో భాగంగా ఆల్‌రౌండర్ గ్రీన్(114; 170బంతుల్లో 18ఫోర్లు) సెంచరీలతో కదం తొక్కారు. వీరిద్దరూ కలిసి 5వ వికెట్‌కు 208పరుగుల భాగస్వామ్యాని నెలకొల్పారు. ఈ జోడీని రవిచంద్రన్ అశ్విన్ విడదీశాడు. ఆ తర్వాత లోయర్ ఆర్డర్‌లో లియాన్(34), మర్ఫీ(41) బ్యాటింగ్‌లో రాణించడంతో ఆస్ట్రేలియా జట్టు భారీస్కోర్‌ను నమోదు చేసింది. అశ్విన్‌కు ఆరు, షమీకి రెండు, జడేజా, అక్షర్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన భారతజట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్లేమీ నష్టపోకుండా 36పరుగులు చేసింది. రోహిత్(17), శుభ్‌మన్(18) క్రీజ్‌లో ఉన్నారు.

కుంబ్లే రికార్డును బ్రేక్ చేసిన అశ్విన్

చెన్నైకు చెందిన రవిచంద్రన్ అశ్విన్ ఆస్ట్రేలియాతో జరుగుతున్న నాల్గో టెస్ట్‌లో ఓ రికార్డును నెలకొల్పాడు. స్వదేశంలో అత్యధికంగా ఐదుకు పైగా వికెట్లు తీసిన కుంబ్లే రికార్డును అశ్విన్ తాజాగా బ్రేక్ చేశాడు. రెండో రోజు ఆటలో భాగంగా అశ్విన్(6/91) ఐదుకు పైగా వికెట్లను సాధిచాడు.

దీంతో స్వదేశంలో ఐదు, ఐదుకుపైగా వికెట్లు తీసిన కుంబ్లే(25సార్లు) రికార్డును బ్రేక్ చేశాడు. అశ్విన్ ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 26వసారి స్వదేశంలో ఐదుకు పైగా వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు నెలకొల్పాడు.

ఖవాజా క్రీజ్‌లో 10గంటలు...

ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా తొలి రోజంతా క్రీజ్‌లో ఉండగా.. రెండోరోజు కూడా భారత బౌలర్లను ధీటుగా ఎదుర్కొన్నాడు. దాదాపు 10 గంటలకు పైగా క్రీజ్‌లో ఉన్న ఖవాజా.. 422 బంతులను ఆడి 21 ఫోర్ల సాయంతో 180పరుగులు చేసాడు. ఈ క్రమంలో డబుల్ సెంచరీ దిశగా వెళ్తున్న ఖవాజాను అక్షర్ ఎల్‌బిడబ్ల్యూగా ఔట్ చేశాడు. ఇక గ్రీన్‌తో కలిసి ఖవాజా ఐదో వికెట్‌కు 208 పరుగులు జోడించాడు.

స్కోర్‌బోర్డు..

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: హెడ్ (సి)జడేజా (బి)అశ్విన్ 32, ఖవాజా (ఎల్‌బి)అక్షర్ 180, లబూషేన్ (బి)షమీ 3, స్మిత్ (బి)జడేజా 38, హ్యాండ్‌కోంబ్ (బి)షమీ 17, గ్రీన్ (సి)శ్రీకర్ భరత్ (బి)అశ్విన్ 114, అలెక్స్ క్యారీ (సి)అక్షర్ (బి)అశ్విన్ 0, స్టార్క్ (సి)శ్రేయస్ (బి)అశ్విన్ 6, లియాన్ (సి)కోహ్లి (బి)అశ్విన్ 34, మర్ఫీ (ఎల్‌బి) అశ్విన్ 41, కుహ్నెమన్ (నాటౌట్) 0, అదనం 15. (167.2 ఓవర్లలో ఆలౌట్) 480పరుగులు.

వికెట్ల పతనం: 1/61, 2/72, 3/151, 4/170, 5/378, 6/378, 7/387, 8/409, 9/479, 10/480 **బౌలింగ్:** షమీ 31–3–134–2, ఉమేశ్ 25–2–105–0, అశ్విన్ 47.2–15–91–6, జడేజా 35–5–89–1, అక్షర్ 28–8–47–1, శ్రేయస్ 1–0–2–0

ఇండియా తొలి ఇన్నింగ్స్: రోహిత్ (బ్యాటింగ్) 17, శుభ్‌మన్ (బ్యాటింగ్) 18, అదనం 1. (10 ఓవర్లలో) 36పరుగులు.

బౌలింగ్: స్టార్క్ 3–1–7–0, గ్రీన్ 2–0–11–0, లియాన్ 3–0–14–0, కుహ్నెమన్ 2–0–3–0.

ప్రపంచ ఛాంపియన్‌కు భారత్ ఝలక్

ఎఫ్ఐహెచ్ హాకీ ప్రొ లీగ్

భువనేశ్వర్: ఒడిషాలోని బిర్సాముండా అంతర్జాతీయ స్టేడియంలో ప్రపంచ ఛాంపియన్ జర్మనీకి భారత్ ఝలక్ ఇచ్చింది. ఎఫ్ఐహెచ్ హాకీ ప్రొ లీగ్‌లో భాగంగా సోమవారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారతజట్టు 3–2గోల్స్ తేడాతో జర్మనీని ఓడించింది. తొలి రెండు క్వార్టర్స్ ముగిసే సమయానికి ఇరుజట్లు గోల్స్ చేయలేకపోయాయి. మూడో క్వార్టర్‌లో భారత్ మూడు గోల్స్ కొట్టి 3–0గోల్స్ ఆధిక్యతలో నిలిచినా.. చివర్లో కూప్మన్(జర్మనీ) ఒక గోల్ కొట్టడంతో 3–1 ఆధిక్యతలో భారత్ నిలిచింది. నాల్గో క్వార్టర్ చివర్లో జర్మనీ మరో గోల్ చేసింది.

యుపి చేతిలో బెంగళూరు చిత్తు

ముంబయి: బ్రాబౌర్న్ వేదికగా జరిగిన మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)పై యుపి వారియర్స్ జట్టు 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరుకు ఓపెనర్, కెప్టెన్ స్మృతి మంధాన(4)మరోసారి నిరాశపరిచింది. ఆ తర్వాత సోఫీ డివైన్(36), ఎలీసా పెర్రీ(52) రాణించడంతో బెంగళూరు భారీస్కోర్ చేసేలా కనిపించింది. ఆ తర్వాత బెంగళూరు వరుసగా వికెట్లను కోల్పోవడంతో నిర్ణీత 19.3ఓవర్లలో 138పరుగులకు ఆలౌటైంది. ఎక్లేస్టోన్‌కు నాలుగు, దీప్తి శర్మకు మూడు వికెట్లు దక్కాయి. అనంతరం యుపి ఓపెనర్లు దేవిక వైద్య(36), అలెసా హీలీ(96) వికెట్ కోల్పోకుండా 13 ఓవర్లలోనే 139పరుగులు చేసి గెలిచింది. ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ హీలీకి లభించింది.

డబ్ల్యుపిఎల్‌లో నేడు...
గుజరాత్ జెయింట్స్ × ఢిల్లీ క్యాపిటల్స్
(వేదిక: డివై పాటిల్ స్టేడియం, రాత్రి. 7.30గం॥ల నుంచి)

న్యూజిలాండ్ 162/5

శ్రీలంకతో టెస్ట్ సిరీస్

క్రైస్ట్‌చర్చ్: డబ్ల్యుటిసి ఫైనల్స్ లక్ష్యంగా క్రైస్ట్‌చర్చ్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో శ్రీలంక జట్టు పట్టు బిగిస్తోంది. ఓవర్‌నైట్ స్కోర్ 6వికెట్ల నష్టానికి 305పరుగులతో రెండోరోజు ఆటను కొనసాగించిన శ్రీలంక జట్టు 365పరుగులకు ఆలౌటైంది. ధనుంజయ(46), రజిత(22) రాణించారు. సౌథీకి ఐదు, హెన్రీకి నాలుగు వికెట్లు దక్కాయి. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన న్యూజిలాండ్ జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి 5వికెట్లు కోల్పోయి 162పరుగులు చేసింది. ఓపెనర్ లాథమ్(67), కాన్వే(30) రాణించినా.. విలియమ్సన్(1), నికోల్స్(2) నిరాశపరిచారు. ఆ తర్వాత మిచెల్(40నాటౌట్) రాణించడంతో న్యూజిలాండ్ జట్టు 5వికెట్లు కోల్పోయి 162పరుగులు చేసింది. ఫెర్నాండో, లాహిరుకు రెండేసి వికెట్లు దక్కాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68